RNI No. APTEL/2006/17880 www.bharathasakthi.com

# భారత్ శక్తి®

తెలుగు దినపత్రిక

VOICE OF INDIAN

Published from Hyderabad, Kadapa, Guntur, Kurnool, Khammam, Vijayawada & Warangal

సంపుటి: 19 సంచిక:244 హైదరాబాద్, మంగళవారం, 29 ఏప్రిల్ 2025 పేజీలు: 12 వెల: 1.00





# కెసిఆర్ ప్రసంగంలో పస లేదు: సీఎం రేవంత్ రెడ్డి



హైదరాబాద్

బీఆర్ఎస్ రజతోత్సవ సభలో భాగంగా కేసీఆర్ ఇచ్చిన ప్రసంగంపై సీఎం రేవంత్ రెడ్డి ఘాటుగా స్పందించారు. కేసీఆర్ స్పీచ్‌లో అసలు పసలేదని, తమ ప్రభుత్వం చేస్తున్న మంచి పనుల వల్ల ఉన్న కడుపుమంటే కనిపిస్తోందంటూ మండి పడ్డారు.

అంతేకాకుండా కర్రెగుట్ట ఆపరేషన్ ఆపాలని, శాంతి చర్చలకు తాము సిద్ధ మంటూ మావోలు పంపిన లేఖపై కూడా స్పందించారు. ఈ శాంతి చర్చల విషయం పై పార్టీ హైకమాండ్‌కు సమాచారం ఇస్తామని, ఆ తర్వాత ఈ విషయంలో ఎలాంటి స్టాండ్ తీసుకోవాలో డిసైడ్ అవుతామని చెప్పారు.శాంతి చర్చల అంశం పై పార్టీ హైకమాండ్ కి కూడా సమాచారం ఇస్తాం. పార్టీ ఏం నిర్ణయం తీసుకుంటే దానికి కట్టుబడి ఉండాలి. అధిష్టానం కి పీస్ కమిటీ రిక్వెస్ట్ నీ పంపిస్తాం. ఆ వ్యవహారం అంతా జానారెడ్డి.. కేకే చూస్తారు. కేసీఆర్ కి నేను సీఎం అయిన రెండో రోజే గుండె పగిలింది. ఇప్పుడు రాష్ట్రం లో జరుగుతున్న అనర్థాల కు కేసీఆర్ కారణం. ఖజానా అంతా లూటీ చేసింది ఆయన కాదా, కేసీఆర్ స్పీచ్ అంత అక్కసు తో మాట్లాడినట్టు ఉందన్నారు.

కేసీఆర్ సభకు ఎన్ని అంటే అన్ని బస్సులు ఇచ్చాం. ఆర్టీసీకి ఆదాయం కూడా వచ్చింది. బస్సులు ఆపితే సభ ఆగిపోతుంది అని అనుకునేంత ఆలోచన వాళ్ళది అని అన్నారు.

ఖమ్మంలో రాహుల్ గాంధీ సభ కు వాళ్ళు కనీసం బస్సులు కూడా ఇవ్వలేదు. ఆదివారం కేసీఆర్ తన అక్కసు మొత్తం కక్కాడు. కేటీఆర్, హరీష్ లను పిల్లగాల్లు అని కేసీఆర్ అన్నాడు.

మరి ఆ పిల్లగాళ్ళను అసెంబ్లీ కి ఎందుకు పంపిస్తున్నాడు. కేసీఆర్ స్పీచ్ లో పస లేదు సంవత్సరన్నరగా పథకాలు తీసుకొచ్చాం. ఇప్పుడు వాటన్నిటిని స్ట్రీమ్ లైన్ చేస్తున్నాం. ప్రపంచంలో ఇంధిరా గాంధీ కి మించిన యోధురాలు లేదు. ఒక దేశాన్ని ఓడించిన చరిత్ర ఇందిరా గాంధీదే.

కేసీఆర్, మోడీ, వాళ్ళ అవసరాలకు అనుగుణంగా మాట్లాడుతారు. నాకు రాహుల్ గాంధీ మధ్య మంచి రిలేషన్ ఉంది. ఇది ఎవరూ నమ్మాల్సిన అవసరం లేదు అని తెలిపారు.

కాంగ్రెస్ ప్రభుత్వం తెచ్చిన స్కీం లు ఏ రాష్ట్రంలో అమలు లో లేవు, చివరి 6 నెలలు వీటి పై చర్చ జరుగుతుంది. కగార్ అంశం పై జాతీయ స్థాయిలో చర్చ జరగాలి. కగార్ పై మా పార్టీ నిర్ణయం తీసుకున్నాక ప్రభుత్వ విధానం ప్రకటిస్తాం.

పదేళ్లు మాకు కూడా అవకాశం ఇస్తారు ప్రజలు. పదేళ్లలో ఆయన చేసిన విధ్వంసం సెట్ చేయడానికే ఏడాది సరిపోయింది. కేటీఆర్, హరీష్ లు చిన్న పిల్లలు అసెంబ్లీకి వస్తున్నారు అని నేను ముందే చెప్పాను కేసీఆర్ కూడా ఆదివారం రజతోత్సవ సభలో అదే చెప్పారు.



# తెలంగాణకు తీరని అన్యాయం చేసింది కేసీఆరే: ఉత్తమ్

నల్గొండ: కాంగ్రెస్ పార్టీకి ఉమ్మడి నల్గొండ జిల్లా కంచుకోట అని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. భవిష్యత్‌లోనూ కాంగ్రెస్‌ను సమర్థంగా నడిపించే నేతలు ఈ జిల్లాలో ఉన్నారని చెప్పారు. నల్గొండ కలెక్టరేట్‌లో అదనపు బ్లాక్ శంకుస్థాపన కార్యక్రమంలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డితో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. నల్గొండ పట్టణాన్ని మంత్రి కోమటిరెడ్డి అద్భుతంగా తీర్చిదిద్దుతున్నారని కితాబిచ్చారు.

“గత భారాస ప్రభుత్వం నల్గొండ జిల్లాను పూర్తిగా నిర్లక్ష్యం చేసింది. డిండి, ఏదుల ప్రాజెక్టులను కేసీఆర్ పదేళ్లపాటు పట్టించుకోలేదు. ఎస్ఎల్‌బీసీ సొరంగం పనులను పదేళ్లపాటు కేసీఆర్ పట్టించుకోలేదు. ఈ ప్రభుత్వం మళ్లీ పని ప్రారంభించిన కొన్ని రోజులకే దురదృష్టవశాత్తు ప్రమాదం జరిగింది. ఇప్పటికైనా ఎస్ఎల్‌బీసీని పూర్తి చేసి తీరుతాం. మూసీ పునరుజ్జీవన ప్రాజెక్టుకు నల్గొండ జిల్లా నాయకులం ముక్తకంఠంతో మద్దతు తెలుపుతున్నాం.

ప్రాజెక్టులకు భూసేకరణ విషయంలో ప్రజలు సహకరించాలి. రైతులను ఒప్పించిన తర్వాతే ప్రాజెక్టులకు భూసేకరణ చేస్తాం. డిండి ఎత్తిపోతల పథకాన్ని సంస్థాన్‌నారాయణపురం, చౌటుప్పల్ వరకు పొడిగిస్తాం. పూడిక వల్ల ఎస్ఆర్ఎస్పీ ప్రాజెక్టు నీటినిల్వ సామర్థ్యం తగ్గింది. ఎస్ఆర్ఎస్పీ ఫేజ్-2 పనులను పూర్తి చేస్తే.. ఉమ్మడి నల్గొండ జిల్లాకు నీటి సమస్య తీరుతుంది. సాగునీటి రంగంలో రూ.1.81 లక్షల ఖర్చు చేసి, భారాస నేతలు జేబులు నింపుకొన్నారు. భారాస నేతల కమీషన్ల కక్కుర్తి వల్లే, రూ.లక్ష కోట్లకుపైగా ఖర్చు చేసిన కాళేశ్వరం నాణ్యత లోపించి మూడేళ్లలోనే కూలిపోయింది. రాష్ట్రాన్ని తాకట్టుపెట్టి.. అప్పులు చేసి కాళేశ్వరం పేరిట రూ. లక్ష కోట్లు ఖర్చు చేశారు. మేడిగడ్డ, సుందిళ్ల బ్యారేజీలు పనికిరావని ఎన్‌డీఎస్ఏ చెప్పింది. కృష్ణా జలాల్లో తెలంగాణకు 299 టీఎంసీలు సరిపోతాయని ఒప్పుకొని రాష్ట్రానికి కేసీఆర్ తీవ్ర అన్యాయం చేశారు. కానీ, తెలంగాణకే 500 టీఎంసీలు కేటాయించాలని ఈ ప్రభుత్వం పోరాడుతోంది” అని ఉత్తమ్ అన్నారు.

కేసీఆర్.. సోనియా ఆశీస్సులు తీసుకోలేదా?: కోమటిరెడ్డి

‘తెలంగాణ ఇచ్చిన దేవత సోనియాగాంధీ అని కేసీఆర్ అనలేదా?’ అని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ప్రశ్నించారు. ఇప్పుడు ఆయనే.. తెలంగాణ విలన్ కాంగ్రెస్ పార్టీ అని దారుణంగా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. “తెలంగాణ ఇచ్చినప్పుడు కుటుంబ సమేతంగా వెళ్లి సోనియాగాంధీ ఆశీస్సులు తీసుకోలేదా? హైదరాబాద్‌తో కూడిన తెలంగాణను సోనియాగాంధీ ఇచ్చారని అసెంబ్లీలో కేసీఆర్ అనలేదా? ఇచ్చిన ప్రతి హామీని ఈ ప్రభుత్వం క్రమక్రమంగా నెరవేరుస్తోంది.

# ప్రభుత్వ అరాచకాలను మరింతగా ఎండగడతాం: కేటీఆర్



హైదరాబాద్: తెలంగాణలో తిరిగి అధికారంలోకి వచ్చేది భారాసనేనని, రజతోత్సవ సభకు లక్షలాదిగా వచ్చిన ప్రజలు చెప్పిన సందేశం ఇదేనని ఆ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు. ఎల్కతుర్తితో ఆదివారం జరిగిన భారాస రజతోత్సవ సభపై భారాస నాయకులు, కార్యకర్తలతో ఆయన టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు.

“భారాస రజతోత్సవ సభ విజయవంతం చేసిన తెలంగాణకు ధన్యవాదాలు. దేశ రాజకీయ చరిత్రలో అతిపెద్ద సభల్లో ఒకటిగా నిలిచిపోతుంది. నిన్నటి సమావేశం రజతోత్సవ కార్యక్రమాలకు ప్రారంభం మాత్రమే. ఇకపై తానే ముందుండి పోరాడతానని కేసీఆర్ ప్రకటించారు. భవిష్యత్తులో మరిన్ని ప్రజా పోరాటాలకు సిద్ధం కావాలి. రాష్ట్ర ప్రభుత్వానికి తగిన సమయం ఇచ్చాం. ఇకపై ప్రతి అంశంపై ప్రభుత్వాన్ని వెంటాడుతాం. ప్రభుత్వ అరాచకాలను మరింతగా ఎండగడతాం”అని కేటీఆర్ అన్నారు.

# రైతులకు భూమి అంటే ఆత్మగౌరవం విశ్వాసం హక్కు మంత్రి పొన్నం ప్రభాకర్

హుస్నాబాద్

భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ లోని శ్రీ ఫంక్షన్ హాలులో భూభారతి చట్టంపై నిర్వహించిన అవగాహన సదస్సులో పాల్గొన్న మంత్రి పొన్నం ప్రభాకర్, హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, ఇతర అధికారులు.



హనుమకొండ రైతులకు భూమి అంటే ఆత్మగౌరవం, విశ్వాసం, హక్కు అని, రైతుల హక్కులను కాపాడేందుకే భూభారతి చట్టాన్ని రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిందని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు.

సోమవారం హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూరులోని శ్రీ ఫంక్షన్ హాలులో రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా తీసుకువచ్చిన భూభారతి చట్టం పై అవగాహన సదస్సును నిర్వహించారు.

ఈ సందర్భంగా భూభారతి చట్టంలోని మార్గదర్శకాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ప్రదర్శించగా మార్గదర్శకాలను హనుమకొండ ఆర్డీవో రాథోడ్ రమేష్ చదివి వినిపించారు.

భీమదేవరపల్లి మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన రైతులు, ప్రజలు అడిగిన పలు భూ సమస్యలపై మంత్రి పొన్నం ప్రభాకర్, ఆర్టీవో రాథోడ్ రమేష్, స్థానిక తహసిల్దార్ ప్రవీణ్ కుమార్ సమాధానమి చ్చారు.

భూభారతి చట్టం అవగాహన సదస్సులో రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ. రైతులకు భూమి అంటే ఆత్మగౌరవం, విశ్వాసం, హక్కుగా భావిస్తారని పేర్కొన్నారు. రాష్ట్రంలో రైతులు ఎదుర్కొంటున్న భూ సమస్యలన్నీ నివారించేందుకే భూభారతి చట్టాన్ని తీసుకురావడం జరిగిందన్నారు. మన వంగర వాసి, పూర్వ ప్రధాని పీవీ నరసింహారావు హయాంలో భూ సంస్కరణాలు తీసుకొచ్చారని అన్నారు. ముఖ్యమంత్రిగా ఎన్టీఆర్ హయాంలో పట్వారి వ్యవస్థను రద్దు చేసి మండల వ్యవస్థను తీసుకువచ్చారని పేర్కొన్నారు. ప్రస్తుతం భూముల విలువలు పెరిగిన తర్వాత భూ సమస్యలు ఎక్కువయ్యాయని అన్నారు. ధరణి వచ్చిన తర్వాత అనేక కారణాల వల్ల రైతులు, ప్రజలు ఇబ్బందులు పడ్డారని అన్నారు. భూభారతి చట్టం ద్వారా పారదర్శకంగా భూ సమస్యలను పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలన సాగిస్తుందన్నారు. భూ సమస్యలను పరిష్కరించాలనే లక్ష్యంతో భూభారతి చట్టాన్ని తీసుకువచ్చిందన్నారు. ఆధార్ కార్డు మాదిరిగానే భూదార్ కార్డును తీసుకు వస్తున్నట్లు తెలిపారు. భూమికి సంబంధించి స్పష్టమైన, ఎలాంటి విభేదాలు లేకుండా భూ భారతి చట్టం ద్వారా పరిష్కారమవుతాయన్నారు.

రాష్ట్రంలో భూ సమస్యలు పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. రాష్ట్రంలో ఉన్న 500 పైచిలుకు మండలాల్లో భూభారతి చట్టం ద్వారా భూ సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. భూభారతి చట్టం రైతుల చుట్టం అని పేర్కొన్నారు. రైతులు ప్రజలు ఈ చట్టాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. హక్కులు, గౌరవాన్ని బాధ్యతగా పొందడానికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు.

ఈ సందర్భంగా హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ. రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన భూ భారతి చట్టంలోని మార్గదర్శకాలను తెలియజేసేందుకే అవగాహన సదస్సును నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సర్వే ద్వారా చుట్టుపక్కల రైతులకు నోటీసులు ఇచ్చి మోకాపై ఎంత విస్తీర్ణం ఉందో దాన్ని సర్వే చేస్తారని పేర్కొన్నారు.

తప్పుగా ఇచ్చిన పట్టాదారు పాస్ పుస్తకాలను క్యాన్సిల్ చేస్తామన్నారు. మ్యుటేషన్, విరాసత్ భూములకు సంబంధించి ఏర్పడిన ఇబ్బందులు కూడా ఈ చట్టం ద్వారా త్వరగా పరిష్కారం అవుతాయన్నారు. సాదా బైనామాకు వచ్చిన దరఖాస్తులను ఆర్డీవో స్థాయిలో విచారణ జరిపించి పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటామన్నారు. భూభారత్ చట్టంలోని మార్గదర్శకాలపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు.

ఈ వేదిక ప్రాంగణంలో ఏర్పాటు చేసిన హెల్ప్ డిస్క్ ద్వారా రైతులు ప్రజలకు సంబంధించిన భూ సమస్యలపై అర్జీలను అధికారులు స్వీకరించారు. అదేవిధంగా ఎస్సీ కార్పొరేషన్ ద్వారా మంజూరైన చెక్కులను మంత్రి పొన్నం ప్రభాకర్, జిల్లా కలెక్టర్ ప్రావీణ్య చేతుల మీదుగా లబ్ధిదారులకు పంపిణీ చేశారు.

ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ కార్పొరేషన్ ఈడీ బాలరాజు, ఎంపీడీవో వీరేశం, వ్యవసాయ అధికారిణి పద్మ, ఇతర అధికారులతో పాటు మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన రైతులు, ప్రజలు పాల్గొన్నారు.

# కొత్త సీఎస్‌గా రామకృష్ణారావు



హైదరాబాద్, ఏప్రిల్ 28,

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా సీనియర్ ఐఏఎస్ అధికారి కె. రామకృష్ణారావును నియమించింది. ఈ మేరకు ఉత్తర్వులు జారీ అయ్యాయి. తెలంగాణ ప్రస్తుత సీఎస్ శాంతికుమారి ఏప్రిల్ 30వ తేదీన పదవీ విరమణ చేయనున్నారు. దాంతో గత కొన్ని రోజుల నుంచి కసరత్తు చేసిన తెలంగాణ ప్రభుత్వం సీనియర్ ఐఏఎస్, ఆర్థిక శాఖ ప్రత్యేక ముఖ్య కార్యదర్శిగా ఉన్న రామకృష్ణారావుకు కీలక బాధ్యతలు అప్పగించింది. రామకృష్ణారావు సహా ఆరుగురు సీనియర్ అధికారుల పేర్లను సీనియారిటీ జాబితా ప్రకారం తెలంగాణ ప్రభుత్వం పరిశీలించింది. చివరగా 1991 ఐఏఎస్ బ్యాచ్‌కు చెందిన కె. రామకృష్ణారావును తదుపరి సీఎస్‌గా నియమించాలని ప్రభుత్వం నిర్ణయించింది. పనిలో ఆయన సమర్థత, అనుభవం లాంటి విషయాలను దృష్టిలో ఉంచుకుని 2014 నుంచి ఆర్థికశాఖ బాధ్యతలను నిర్వర్తిస్తున్న రామకృష్ణారావుకు సీఎస్ గా బాధ్యతలు అప్పగించారు. కీలకమైన ఆర్థికశాఖ బాధ్యతలు చేపట్టిన ఆయనకు కేంద్ర ప్రభుత్వం నుంచి నిధులు తీసుకురావడంలో అపారమైన అనుభవం ఉంది. శాంతికుమారి పదవీ విరమణ చేయనున్న క్రమంలో తెలంగాణ సీఎస్‌గా రామకృష్ణారావును నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.సోమేష్ కుమార్ తరువాత శాంతికుమారి సీఎస్ అయ్యారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో.. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటయ్యాక సైతం శాంతికుమారి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు కొనసాగించారు.

రాష్ట్రంలో భారీగా ఐఏఎస్ అధికారుల బదిలీలు

- ఇండస్ట్రీ, ఇన్వెస్ట్‌మెంట్ సెల్ సీఈవోగా జయేశ్ రంజన్
- పరిశ్రమలు, వాణిజ్యం ప్రత్యేక ముఖ్యకార్యదర్శిగా సంజయ్ కుమార్
- పట్టణాభివృద్ధిశాఖ ముఖ్య కార్యదర్శి(హెచ్ఎండీఏ వెలుపల)- టీకే శ్రీదేవి
- పట్టణాభివృద్ధిశాఖ కార్యదర్శి( హెచ్ఎండీఏ పరిధి)- ఇలంబర్తి
- రాష్ట్ర మానవహక్కుల కమిషన్ సెక్రటరీ, సీఈవోగా నిఖిల
- ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ డైరెక్టర్ సంగీత సత్యనారాయణ
- గుడ్ గవర్నెన్స్ వైఎస్ ఛైర్మన్‌గా శశాంక్ గోయల్
- ఫైనాన్స్ కమిషన్ మెంబర్ సెక్రటరీగా స్మితాసభర్వాల్
- కార్మికశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీగా దానకిశోర్
- జెన్‌కో సీఎండీగా ఎస్.హరీశ్
- జీహెచ్ఎంసీ కమిషనర్‌గా ఆర్వీ కర్ణన్
- ఫ్యూచర్‌సిటీ డెవలప్‌మెంట్ అథారిటీ కమిషనర్‌గా కె. శశాంక
- దేవాదాయశాఖ డైరెక్టర్, యాదగిరిగుట్ట ఈవోగా ఎస్. వెంకటరావు

భారత శక్తి
VOICE OF INDIAN

## కాళ్ల బేరానికి పాకిస్తాన్

భారత్ వైఖరితో తర్జనభర్జన అవుతున్న పాకిస్థాన్.. ఉగ్రవాదిని కప్పిపుచ్చుకునేందుకు ప్రయత్నిస్తూ సంచలన కామెంట్స్ చేస్తోంది. తమ పాత్రేమీ లేదంటూ ఒకవైపు.. యుద్ధానికి సిద్ధమంటూ మరోసారి వ్యాఖ్యలు చేస్తూ మేకపోతు గాంభీర్యం ప్రదర్శిస్తోంది. ముఖ్యంగా.. పాక్ రక్షణమంత్రి ఖవాజా ఆసిఫ్ వ్యవహరిస్తున్న తీరు విమర్శలకు తావిస్తోంది. తాజాగా.. పహల్గామ్ ఉగ్రదాడి వ్యవహారంలో రష్యా, చైనా జోక్యం చేసుకోవాలని కోరారు. భారత్ అబద్ధం చెబుతోందా?.. తాము వాస్తవాలు మాట్లాడుతున్నామా?.. అనే అంశాలను వెలికితీసేందుకు దర్యాప్తు బృందాన్ని ఏర్పాటు చేయొచ్చని ఖవాజా ఆసిఫ్ విజ్ఞప్తి చేయడం ఆశ్చర్యానికి గురి చేస్తోంది. ప్రస్తుత పరిస్థితుల్లో భారత్- పాకిస్థాన్ సంయమనం పాటించాలని.. ఉద్రిక్తతలను తగ్గించేందుకు చైనా కృషి చేస్తుందని వెల్లడించింది. అదేసమయంలో.. ఉగ్రవాదంపై పోరాటం అన్ని దేశాల ఉమ్మడి బాధ్యత అని స్పష్టం చేసింది. ఇప్పటికే.. పహల్గామ్ ఉగ్రదాడిని అమానవీయ చర్యగా పేర్కొంది డ్రాగన్.పహల్గాం ఉగ్రదాడి భారత్?పాకిస్థాన్ సంబంధాలలో మరో చీలికను సృష్టించింది. ఈ దాడి వెనుక పాకిస్థాన్ మద్దతున్న ఉగ్రవాద సంస్థలు ఉన్నాయనే ఆరోపణలు భారత్‌లో ఆగ్రహాన్ని రేకెత్తించాయిపహల్గాం ఉగ్రదాడి భారత్, పాకిస్థాన్ మధ్య ఉద్రిక్తతలను మరింత తీవ్రతరం చేసింది. దీని పర్యవసానంగా అటారీ?వాఘా సరిహద్దు మూసివేతతో సామాన్యుల జీవితాలు అస్తవ్యస్తమయ్యాయి. మూడు రోజుల్లో 450 మందికి పైగా భారతీయులు పాకిస్థాన్ నుంచి స్వదేశానికి తిరిగి వచ్చారు, అలాగే 200 మంది పాకిస్థానీయులు భారత్ నుంచి తమ దేశానికి చేరుకున్నారు. ఈ ఉద్రిక్తతలు వివాహాలు, కుటుంబ సంబంధాలు, మరియు సాంస్కృతిక బంధాలపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయి.పహల్గాం ఉగ్రదాడి భారత్?పాకిస్థాన్ సంబంధాలలో మరో చీలికను సృష్టించింది. ఈ దాడి వెనుక పాకిస్థాన్ మద్దతున్న ఉగ్రవాద సంస్థలు ఉన్నాయనే ఆరోపణలు భారత్‌లో ఆగ్రహాన్ని రేకెత్తించాయి. ఫలితంగా, రెండు దేశాల మధ్య దౌత్య చర్యలు స్తంభించాయి, మరియు అటారీ?వాఘా సరిహద్దు మూసివేయబడింది, ఇది రెండు దేశాల పౌరుల ప్రయాణాలను తీవ్రంగా ప్రభావితం చేసింది.ఉద్రిక్తతల నేపథ్యంలో, మూడు రోజుల్లో 450 మందికి పైగా భారతీయులు వాఘా సరిహద్దు ద్వారా పాకిస్థాన్ నుంచి స్వదేశానికి తిరిగి వచ్చారు. వీరిలో గురువారం 100 మంది, శుక్రవారం 300 మంది, శనివారం పాకిస్థాన్ సూపర్ లీగ్ (పీఎస్‌ఎల్) 2025 ప్రసార బృందంలోని 23 మంది భారతీయులు ఉన్నారు. అదే విధంగా, 200 మంది పాకిస్థానీయులు భారత్ నుంచి తమ దేశానికి చేరుకున్నారు. అయితే, దీర్ఘకాలిక వీసాలు, ఓవర్సీస్ సిటిజన్స్ ఆఫ్ ఇండియా కార్డులు, లేదా 'రిటర్న్ టు ఇండియా' స్టాంపులు కలిగిన వారిని సరిహద్దు దాటనివ్వకుండా అధికారులు నిరాకరించారు.సరిహద్దు మూసివేత భారత సంతతి కలిగిన విదేశీ పౌరులను కూడా ప్రభావితం చేసింది. పాకిస్థాన్‌లోని నాన్కానా సాహిబ్‌లో నివసిస్తున్న ఒక కెనడియన్ సిక్కు కుటుంబం వాఘా సరిహద్దు ద్వారా భారత్‌లోకి ప్రవేశించడానికి ప్రయత్నించగా, భారత ఇమ్మిగ్రేషన్, భద్రతా అధికారులు అడ్డుకున్నారు. వారిని దుబాయ్ ద్వారా విమాన మార్గంలో ప్రయాణించమని సూచించారు. ఈ ఆంక్షలు సిక్కు యాత్రికులు, కుటుంబ సందర్శనల కోసం పాకిస్థాన్‌కు వెళ్లే వారిపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయి. సరిహద్దు మూసివేత భారత్?పాకిస్థాన్ సరిహద్దు ప్రాంతాల్లో దశాబ్దాలుగా కొనసాగుతున్న వివాహ సంబంధాలను దెబ్బతీసింది. రాజస్థాన్‌లోని బర్మేర్‌కు చెందిన షైతాన్ సింగ్ మరియు పాకిస్థాన్‌లోని సింధ్ ప్రావిన్స్‌కు చెందిన కేసర్ కన్వర్ మధ్య నాలుగేళ్ల క్రితం నిశ్చయమైన వివాహం, వీసా సమస్యల కారణంగా ఇప్పటివరకు జరగలేదు. ఫిబ్రవరి 28, 2025న వీసాలు మంజూరై, ఏప్రిల్ 30న సింధ్‌లోని అమర్‌కోట్‌లో వివాహం జరగాల్సి ఉండగా, సరిహద్దు మూసివేతతో ఈ వేడుక రద్దయింది. షైతాన్ సింగ్ కుటుంబం అటారీ?వాఘా సరిహద్దుకు చేరుకున్నప్పటికీ, ఆర్మీ అధికారులు వారిని అనుమతించలేదు, దీనితో కుటుంబం తీవ్ర నిరాశకు గురైంది.భారత్?పాకిస్థాన్ సరిహద్దు ప్రాంతాల్లో నివసించే సోధా రాజ్‌పుత్ సమాజం దశాబ్దాలుగా రెండు దేశాల మధ్య వివాహ సంబంధాలను కొనసాగిస్తోంది. ఈ సంబంధాలు సామాజిక మరియు సాంస్కృతిక సమైక్యతకు చిహ్నంగా నిలుస్తాయి. అయితే, పహల్గాం ఉగ్రదాడి మరియు దాని ఫలితంగా సరిహద్దు మూసివేత ఈ బంధాలను దెబ్బతీశాయి. షైతాన్ సింగ్ కుటుంబం వంటి అనేక కుటుంబాలు తమ బంధుత్వాలను కొనసాగించలేని పరిస్థితిని ఎదుర్కొంటున్నాయి.సరిహద్దు మూసివేత షైతాన్ సింగ్ కుటుంబాన్ని నిరాశపరిచినప్పటికీ, వారి వీసాల గడువు మే 12, 2025 వరకు ఉండటం ఒక చిన్న ఆశాకిరణాన్ని అందిస్తోంది. ఈ తేదీలోపు సరిహద్దు తిరిగి తెరుచుకుంటే, వివాహ వేడుక జరిగే అవకాశం ఉంది. అయితే, ఈ ఆశ రెండు దేశాల మధ్య రాజకీయ ఒడిదొడుకులపై ఆధారపడి ఉంది.సరిహద్దు మూసివేత, కఠినమైన ఇమ్మిగ్రేషన్ ఆంక్షలు సామాన్య పౌరులకు, ముఖ్యంగా సరిహద్దు ప్రాంతాల్లోని కుటుంబాలకు గణనీయమైన ఇబ్బందులను కలిగిస్తున్నాయి. వీసా గడువులు, ఓసీఐ కార్డులు, మరియు ఇతర పత్రాలపై స్పష్టమైన మార్గదర్శకాలు లేకపోవడం ఈ సమస్యను మరింత తీవ్రతరం చేస్తోంది.సరిహద్దు ప్రాంతాల్లో శాంతి, సామాజిక సమైక్యతను కాపాడటానికి రెండు దేశాలు దౌత్య చర్చలను పునరుద్ధరించాలి. ఉగ్రవాదాన్ని నిరోధించడంతో పాటు, సామాన్య పౌరుల జీవితాలను రక్షించే చర్యలకు ప్రాధాన్యం ఇవ్వడం అవసరం.

# ఏపీ బీజేపీకి కొత్త ఛీఫ్

విజయవాడ, ఏప్రిల్ 28,

ఆంధ్రప్రదేశ్ బీజేపీలో నాయకత్వ సమస్య ఇబ్బందికరంగా మారినట్లు కనిపిస్తుంది. కేవలం టీడీపీ, జనసేనతో కలసి పోటీ చేయడం వల్లనే ఆ మాత్రం నియోజకవర్గాల్లో బీజేపీ గెలిచింది. లేకుంటే ఆంధ్రప్రదేశ్ లో బీజేపీ బలం ఒక్క శాతం ఓట్లు మాత్రమే. అంటే దీనికి ప్రధాన కారణం నాయకత్వ లేమి అని కేంద్ర నాయకత్వం కూడా నిర్ధారణకు వచ్చింది. ఆంధ్రప్రదేశ్ లో ఇప్పటి నుంచే కాదు.. తొలి నుంచి ఈ సమస్య ఉంది. టీడీపీతో జట్టుకడితేనే నాలుగు స్థానాలు సాధించి ఇటు శాసనసభలోనూ, అటు పార్లమెంటులోనూ కమలం పార్టీ అడుగు పెడుతుంది. పేరున్న నేతలున్నప్పటికీ వారు రాష్ట్ర స్థాయిలో ఓటర్లను ప్రభావితం చేయగలవారు ఎవరూ లేకపోవడమే ఈ దుస్థితికి కారణమని చెప్పకతప్పదు.ఎవరి ప్రభావం... గత ఎన్నికల్లో పురంధ్రీశ్వరి పార్టీ అధ్యక్షురాలిగా ఉన్నప్పటికీ ఆమె ప్రభావం పనిచేసింది తక్కువేనని చెప్పాలి. 2019 ఎన్నికల్లో బీజేపీ ఒంటరిగా పోటీ చేసినప్పుడు పురంధ్రీశ్వరి ఎన్టీఆర్ కుమార్తె అయినప్పటికీ విశాఖలో ఓటమి పాలయ్యారు. సో.. పురంధ్రీశ్వరి అయినా... అంతకు ముందు సోము వీర్రాజు అయినా.. ఆ ముందు కన్నా లక్ష్మీనారాయణ అయినా పార్టీ ఓటు బ్యాంకును పెంచే ప్రయత్నం చేయలేదు. అంటే వారికి అంతా సత్తా లేదు. మోదీ చరిష్మా కూడా ఏపీలో పెద్దగా పనిచేయకపోవడంతో ఇతర పార్టీల పైన ఆధారపడి గెలవాల్సిన పరిస్థితులు రాష్ట్రంలో నెలకొన్నాయి. సామాజికవర్గాల వారీగా, ఆస్తుల పరంగా చూసినా అంతే. ఏ మాత్రం పనిచేయదన్నది గత కొన్ని ఎన్నికల ఫలితాలు స్పష్టం చేశాయి. అయితే ఇప్పుడు పురంధ్రీశ్వరిని మార్చాలని కేంద్ర నాయకత్వం నిర్ణయానికి వచ్చినట్లు తెలిసింది. ఈ పదవిని ఎవరికి ఇవ్వాలన్న దానిపై ఇంకా క్లారిటీ రాలేదు. అయితే ఎవరికి ఇచ్చినా ఒరిగేదేమీ లేదన్న సంగతి తెలిసినా పార్టీని కొంతైనా



ఊపు కలిగించేలా తీసుకెళ్లే నేత కోసం కేంద్ర నాయకత్వం అన్వేషిస్తుందని తెలిసింది. పురంధ్రీశ్వరికి పదోన్నతి ఇచ్చి ఇక్కడ బీజేపీ అధ్యక్షుడిగా సుజనా చౌదరిని నియమిస్తారన్న ప్రచారం కూడా జరుగుతుంది. సుజనా చౌదరి అయితే ఆర్థికంగా బలవంతుడు కావడంతో ఆయనకు పదవి ఇస్తే పార్టీ కార్యక్రమాలను విరివిగా నిర్వహించే అవకాశముందని ఆయనను ఎంపిక చేస్తారన్నది కూడా గత కొంతకాలంగా వినపడుతుంది. . కానీ పురంధ్రీశ్వరి, సుజనా చౌదరి ఒకే సామాజికవర్గం కావడంతో ఈసారి బీసీలకు పదవి ఇవ్వాలని డిమాండ్ వినపడుతుంది. జనసేనలో కాపు సామాజికవర్గానికి చెందిన పవన్ కల్యాణ్ అధినేతగా ఉండగా, టీడీపీకి చంద్రబాబు ఉన్నారు. ఈ రెండు సామాజికవర్గాలు కాకుండా బీసీలకు అప్పగిస్తే ఆ ఓటు బ్యాంకును తెచ్చుకునేందుకు అవకాశముంటుందని భావిస్తున్నారు. మరొకవైపు రెడ్డి సామాజికవర్గం నుంచి కూడా కొన్ని పేర్లు పరిశీలనలో ఉన్నాయని చెబుతున్నారు. అయితే ఎప్పటికప్పుడు కేంద్ర నాయకత్వం ఆలోచనలు మారుతుండటంతో చివరకు ఆంధ్రప్రదేశ్ బీజేపీ అధ్యక్షుడిగా ఎవరిని నియమిస్తారన్నది తేల్చరు. పొరుగు రాష్ట్రమైన తెలంగాణలో పార్టీ పదవి ఎవరికిస్తే ఆ సామాజికవర్గం కాకుండా వేరే సామాజికవర్గానికి పార్టీ అధ్యక్ష పదవి ఇవ్వనున్నారన్న టాక్ బలంగా వినపడుతుంది.

# గంటా వర్సెస్ విష్ణుకుమార్ రాజు

విశాఖపట్టణం, ఏప్రిల్ 28,

విశాఖ సిటీలో కూటమి ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు, గంటా శ్రీనివాసరావు మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. ఇటీవల ఫిలింనగర్ క్లబ్ లీజ్ విషయంలో విష్ణుకుమార్ రాజు కలెక్టర్ కు లేఖ రాశారు. అయితే ఆ వ్యవహారం ది భీమిలి నియోజకవర్గం పరిధిలోకి వస్తుంది.. తనకు తెలియకుండా లీజు వ్యవహారాన్ని కలెక్టర్ దృష్టికి ఎలా తీసుకెళ్లారని అంటూ విష్ణు కుమార్ పై మాజీ మంత్రి గంటా శ్రీనివాస్ ఫైర్ అయ్యారు. ఈ లీజు వ్యవహారాన్ని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లే సమయంలో మీరు అందుబాటులో లేరని.. గంటా శ్రీనివాస్ కు క్లారిటీ ఇచ్చే ప్రయత్నం చేశారు విష్ణు కుమార్. ఓ కార్యక్రమంలో గంటా శ్రీనివాసరావు, విష్ణుకుమార్ రాజు పాల్గొన్నారు. ఆ సమయంలో గంటా కారులో కూర్చొని సీరియస్ గా మాట్లాడుతుంటే.. విష్ణుకుమార్ రాజు కారు పక్కనే నిలబడి సమాధానం చెబుతూ ఉన్నారు. ఈ తతంగాన్ని మీడియా వీడియోలు తీసింది. గంటా శ్రీనివాసరావు మాత్రం వినకుండా కేకలు వేస్తూ వాహనంలో కూర్చొని మరింత ఆగ్రహంతో స్పందించారు. ఈ క్రమంలో తోటి నేతలు సర్ది చెప్పే ప్రయత్నం చేయగా.. గంటా అదేం పట్టించుకోకుండా అక్కడి నుంచి వెళ్లిపోయారు. 2014లో విశాఖ ఫిల్మ్ క్లబ్ ను ఏర్పాటు చేశారు. సినిమా , సాంస్కృతిక కార్యకలాపాల ప్రభుత్వం నుండి భూమిని లీజుకు తీసుకుంది. ఈ భూమి విలువైన బీచ్ రోడ్డు ప్రాంతంలో ఉండటం వల్ల, దీనిపై రాజకీయ నాయకులు , వివిధ గ్రూపుల దృష్టి పడింది. వైఎస్ఆర్‌సీపీ హయాంలో క్లబ్ పాలకవర్గం మారిపోయింది. విజయసాయిరెడ్డి కనుసన్నల్లో ఈ వ్యవహారాలు నడిచాయని చెబుతారు. 2024 జూన్‌లో, క్లబ్‌లోని "వైఎస్ఆర్ లాన్స్" అనే పేరును క్లబ్ సభ్యులు తొలగించారు. గత వైసీపీ ప్రభుత్వం క్లబ్‌పై ఒత్తిడి చేసి, మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్. రాజశేఖర రెడ్డి పేరుతో బోర్డు ఏర్పాటు చేసినట్లు ఆరోపణలు వచ్చాయి. ఈ చర్యను క్లబ్ సభ్యులు వ్యతిరేకించారు, వైసీపీ అధికారం కోల్పోయిన తర్వాత, ఈ పేరును తొలగించారు.ఈ క్లబ్ లీజు వ్యవహారంలో ఏం జరిగిందో కానీ గంటా శ్రీనివాసరావు మాత్రం.. విష్ణుకుమార్ రాజు జోక్యాన్ని సహించలేదు. ఆయన తీవ్ర ఆగ్రహంతో ఉన్నారు. ఆ క్లబ్ భీమిలి నియోజవర్గంలోకి రావడమే కాదు ఆ క్లబ్ ఏర్పాటులో గంటా శ్రీనివాసరావు కూడా కీలక పాత్ర పోషించారు. విష్ణుకుమార్ రాజు క్షమాపణలు చెప్పినందున .. ఈ వ్యవహారంలో ఇంతటితో సద్దుమణిగిపోయి ఉంటుందని భావిస్తున్నారు.

# ఏపీలో 9 రకాల స్కూల్స్

విజయవాడ, ఏప్రిల్ 28,

ఏపీలో కూటమి ప్రభుత్వం విద్యారంగ సంస్కరణలు చేపట్టింది. గత వైసీపీ ప్రభుత్వంలో తీసుకొచ్చిన 117 జీవో రద్దు చేసి మొత్తం 9 రకాల బడుల విధానం అమలు చేయాలని నిర్ణయించింది. ఈ మేరకు అధికారులు ప్రాథమిక జాబితాను రూపొందించారు.కూటమి ప్రభుత్వం విద్యారంగ సంస్కరణలపై దృష్టి పెట్టింది. గత వైసీపీ ప్రభుత్వం తీసుకొచ్చిన జీఓ-117ను రద్దు చేసి, దానికి ప్రత్యామ్నాయంగా 9 రకాల పాఠశాలలను తీసుకురాబోతుంది. ఇందుకు సంబంధించి అధికారులు ప్రాథమిక జాబితాను రూపొందించారు. ఇప్పటి వరకు ఉన్న 6 రకాల బడులు స్థానంలో మరో మూడు జోడించి 9 రకాల బడుల విధానం అమలు చేయనున్నారు.ఉన్నత పాఠశాలల్లో 4 రకాలు, ప్రాథమిక పాఠశాలల్లో 45 మంది లోపు ఉంటే బేసిక్ ప్రాథమిక, ఉన్నత పాఠశాలలుగా పిలుస్తారు. 45 మంది కంటే ఎక్కువ విద్యార్థులు ఉంటే తరగతికొక టీచర్‌ను కేటాయిస్తారు. వీటిని ఆదర్శ ప్రాథమిక, ఉన్నత పాఠశాలలుగా పిలుస్తారు. 1-10 తరగతులుంటే బేసిక్, ఆదర్శ ప్రాథమిక ఉన్నత పాఠశాలలు 900 వరకు ఏర్పాటు చేయనున్నారు.కొన్ని ప్రాథమికోన్నత స్కూల్స్, ఇంటర్మీడియట్‌తో కలిపి హైస్కూల్ ప్లస్‌లుగా కొనసాగిస్తారు. క్షేత్రస్థాయి పరిస్థితుల కారణంగా 240కి పైగా ప్రాథమికోన్నత బడులను కొనసాగించాలని విద్యాశాఖ నిర్ణయించింది.మొదటగా 5 రకాల బడులను తీసుకురావాలని భావించినప్పటికీ క్షేత్రస్థాయి పరిస్థితుల నేపథ్యంలో మొత్తం 9 రకాల పాఠశాలలను ఏర్పాటు చేయనున్నారు. 2025-26 విద్యా సంవత్సరం నుంచి నూతన బడుల విధానం అమల్లోకి రానుంది.

9 రకాల బడులు

అంగన్‌వాడీలను మార్పు చేసి ప్రీ ప్రైమరీ ఎడ్యుకేషన్-1, 2 (ఎల్‌కేజీ, యూకేజీ) బడులను శాటిలైట్ ఫౌండేషన్ స్కూల్స్ గా ఏర్పాటు చేస్తారు. వీటిని మహిళా శిశు సంక్షేమ శాఖ నిర్వహించనుంది.

ప్రీ ప్రైమరీ-1, 2తో పాటు ఒకటి, రెండో తరగతులు కలిపి ఫౌండేషన్ పాఠశాలలుగా పిలుస్తారు.

పీపీ-1, 2తోపాటు 1-5 తరగతులు ఉండే పాఠశాలలను బేసిక్ ప్రైమరీ స్కూల్స్ గా ఏర్పాటు చేస్తారు. 1-5 తరగతుల్లో 45 మందిలోపు పిల్లలుంటే వాటిని బేసిక్ ప్రైమరీ స్కూల్స్ గా పరిగణిస్తారు.

పీపీ-1, 2, ఒకటి నుంచి ఐదో తరగతి వరకూ ఉండి, 45 మంది కంటే ఎక్కువ మంది విద్యార్థులుంటే ఆదర్శ ప్రాథమిక పాఠశాలలుగా పరిగణిస్తారు.

ప్రాథమికోన్నత పాఠశాలలు కొనసాగనున్నాయి. 6, 7, 8 తరగతుల్లోని విద్యార్థుల సంఖ్య ఆధారంగా కొన్నింటిని ఉన్నత పాఠశాలలుగా, మరికొన్నింటిని ప్రాథమిక పాఠశాలలుగా పరిగణిస్తారు.

6 నుంచి 10 తరగతులు వరకు ఉన్నత పాఠశాలలు ఉంటాయి.

1-10 తరగతులు ఉంటే బేసిక్ ప్రాథమిక, ఉన్నత పాఠశాలలుగా పరిగణిస్తారు. జీఓ-117 రద్దుతో 3, 4, 5 తరగతులను వెనక్కి తీసుకొచ్చి వీటికి 1, 2 తరగతులను జోడించారు.

1-10 తరగతులు ఉంటే ఆదర్శ ప్రాథమిక, ఉన్నత పాఠశాలలను ఏర్పాటు చేసి, ప్రాథమిక బడుల్లో 45 మంది కంటే ఎక్కువ మంది విద్యార్థులు ఉంటే తరగతికి ఒక్క ఉపాధ్యాయుడిని కేటాయిస్తారు.

రాష్ట్రంలో మొత్తం 294 హైస్కూల్ ప్లస్‌లను కొనసాగిస్తారు. వీటిల్లో 1-12 లేదా 6-12 తరగతులు ఉంటాయి.

## మహిళా శిశు సంక్షేమం నూ సమీక్ష హజరయిన మంత్రి సీతక్క

హైదరాబాద్

ఎర్రమంజిల్ లోని మిషన్ భగీరథ కార్యాలయంలో మహిళా శిశు సంక్షేమ శాఖపై మంత్రి సీతక్క సమీక్ష సమావేశం నిర్వహించారు. 2025-26 యాక్షన్ ప్లాన్ పై చర్చ జరిగింది. ఈ కార్యక్రమానికి న మహిళ అభివృద్ధి సహకార కార్పొరేషన్ చైర్పర్సన్ బండ్రు శోభారాణి, వికలాంగుల సహకార కార్పొరేషన్ చైర్మన్ ముత్తినేని వీరయ్య, టీజీ ఫుడ్స్ చైర్మన్ ఎంఏ ఫహీం, మహిళా శిశు సంక్షేమ శాఖ కార్యదర్శి అనితా రామచంద్రన్, డైరెక్టర్ కాంతి వెస్లీ, అన్ని విభాగాల అధిపతులు, అధికారులు హజరయ్యారు. బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్పర్సన్ సీతా దయాకర్ రెడ్డి, కమిషన్ సభ్యులు పాల్గొన్నారు.

## న్యూ యార్క్ లో భారతీయుల శాంతి ప్రదర్శన

న్యూ యార్క్

పహల్గాం ఉగ్రదాడిని నిరసిస్తూ అమెరికాలో ప్రవాస భారతీయులు శాంతి ప్రదర్శన చేపట్టారు. ఇండో అమెరికన్ కమ్యూనిటీ ఆధ్వర్యంలో న్యూయార్క్ బిజాక్ హోవర్ పార్క్ లో శాంతిని కాంక్షిస్తూ కొవ్వొత్తుల ప్రదర్శన చేశారు. అందమైన కాశ్మీర్ లోయ మరోసారి రక్తసిక్తం కావటం, ఉగ్రవాదులు అమాయకులైన టూరిస్టులను పొట్టన పెట్టుకోవటంపై ప్రవాస భారతీయులు ఆవేదన వ్యక్తం చేశారు. హింసామార్గంలో ఎవరూ కూడా లక్ష్యాలను సాధించలేరన్న విషయాన్నిపాకిస్తాన్ ప్రేరేపిత సంస్థలు గుర్తుపెట్టుకోవాలని సూచించారు. ఉగ్రవాదుల అణిచివేతకు భారత ప్రభుత్వం చేపట్టే చర్యలకు అండగా ఉంటామని ఇండో అమెరికన్ కమ్యూనిటీ ప్రతినిధులు ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రవాస భారతీయులకు చెందిన వివిధ సంఘాల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. న్యూయార్క్ తెలంగాణ తెలుగు సంఘం(నైటా), వివిధ స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు భారతీయ జెండాలను ప్రదర్శిస్తూ, కొవ్వొత్తులతో శాంతి ర్యాలీలో పాల్గొన్నారు.

## మే 1 నుంచి జూన్ 10 వరకు సమ్మర్ క్యాంప్ నిర్వహణ పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

పెద్దపల్లి

జిల్లాలోని ప్రభుత్వ పాఠశాల లో చదివే విద్యార్థుల కోసం మే 1 నుంచి జూన్ 10 వరకు ఉచితంగా సమ్మర్ క్యాంప్ నిర్వహిస్తున్నామని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సోమవారం తెలిపారు. వేసవి సెలవుల్లో జిల్లాలోని అన్ని గ్రామాలలో 1 నుంచి 7వ తరగతి చదివే విద్యార్థుల కోసం 400 మంది వాలంటీర్లతో 305 ప్రభుత్వ పాఠశాలల్లో ప్రత్యేక సమ్మర్ క్యాంపులు ఏర్పాటు చేస్తున్నామని, ప్రతిరోజు ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 12 గం.వరకు సమ్మర్ క్యాంప్ ఉంటుందని అన్నారు. ఈ సమ్మర్ క్యాంపుకు ఎలాంటి ఎంట్రీ ఫీజు ఉండదని, పూర్తిగా ఉచితంగా నిర్వహిస్తున్నామని, జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలో ఈ సమ్మర్ క్యాంపు నిర్వహించ దం జరుగుతుందని, వాలంటీర్లు విద్యార్థులకు చదువు పట్ల ఆసక్తి కలిగే విధంగా గైడెన్స్ ఇస్తారని, సమ్మర్ క్యాంపులో అందు బాటులో ఉన్న సమయాన్ని సద్వినియోగం చేసుకుంటూ పిల్లలపై మంచి ప్రభావం పడే విధంగా చర్యలు తీసుకుంటూ మని కలెక్టర్ అన్నారు. విద్యా ర్థులకు గొప్ప లక్ష్యాలను ఏర్పరచు కోవడం నేర్పాలని, సమ్మర్ క్యాంపు ఉల్లాస వంతంగా నిర్వహిస్తూ జీవితానికి అవసరమైన ముఖ్య పాఠాలను బోధించ డం, క్రీడలు, నీతి కథలు చెప్పడం, చదువు ప్రాముఖ్యత వివరించడం, విలువలు, మోరల్స్ బోధిస్తామని కలెక్టర్ తెలిపారు. సమ్మర్ లో గోగ్గే సమ్మర్ క్యాంపును 1 నుంచి 7వ తరగతి చదివే విద్యార్థులు పూర్తి స్థాయిలో వినియోగించు కోవాలని, తల్లిదండ్రులు తమ పిల్లలను తప్పనిసరిగా సమ్మర్ క్యాంప్ కు పంపాలని, వాలంటీర్లకు గౌరవ వేతనం కూడా ఇవ్వడం జరుగుతుందని ఈ సమ్మర్ క్యాంప్ ను అందరూ వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు.

## అధికార దాహం కోసమే నిన్నటి సభ.... ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

రంగారెడ్డి

రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ క్యాంపు కార్యాలయం లో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ విలేకర్ల సమావేశం ఏర్పాటు చేశారు. ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ... నిన్నటి సభ కేవలం అధికార దాహం కోసమే అన్నారు. కెసిఆర్ మాటల్లో అబద్దాలు తప్ప ఏమి లేవన్నారు. తెలంగాణ ఉద్యమం సమయం లో చెప్పిన మాటలన్నీ గాలికొదిలేసిన ఘనత కెసిఆర్ ది అన్నారు. మిగులు బడ్జెట్ లో ఉన్న రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చారన్నారు. బి ఆర్ ఎస్ పదేళ్ల పాలనలో చెప్పిన హామీలేవి నెరవేరలేదన్నారు. పదేళ్లలో వంద అబద్దాలు ఆడారన్నారు. దళిత సీఎం, 3 ఎకరాలు, నిరుద్యోగ భృతి ఇలా ఎన్నో హామీలు గాలికొదిలారు కాబట్టి ప్రజలు అధికారం దూరం చేశారన్నారు. తెలంగాణ లో ప్రతి నియోజకవర్గానికి లక్ష ఎకరాలు నీళ్లిస్తామన్నారు. దక్షిణ తెలంగాణ ను గాలికొదిలేసారన్నారు. లక్ష్మీ దేవి పల్లి రిజర్వాయర్ ను రెండేళ్లలో పూర్తి చేస్తామని పదేళ్లు పాలించినా, 30% కూడా పూర్తి చేయలేదన్నారు. కాళేశ్వరం కేవలం కలక్షన్ల కోసమే అన్నారు.

## పాతబస్తీలో ఈడీ సోదాలు

హైదరాబాద్

నగరంలో మరోసారి ఈడీ సోదాలు జరిగాయి. సోమవారం ఉదయం భూదాన్ ల్యాండ్ వ్యవహారం లో ఈడి సోదాలు జరిగాయి. మహేశ్వరం ల్యాండ్ విషయం లో సోదాలు జరిపారు. భూధాన్ ల్యాండ్ ను అక్రమం గా లే అవుట్ చేసి మునవర్ ఖాన్, ఖదీర్ ఉన్నిసా అమ్మకాలు చేసినట్లు గుర్తించారు. పాత బస్తీ లో మున్వర్ ఖాన్ , ఖదీర్ ఉన్నిసా, షర్ఫాన్, షూకూర్ ఇంట్లో ఈ డీ సోదాలు చేసింది. గతంలో ఇదే కేసులో ఐఏఎస్అధికారి అమయ్ కుమార్ నీ ఈడీ విచారణ చేసింది.

## క్రిస్టియన్ల శాంతి ర్యాలీ

కూకట్ పల్లికూకట్ పల్లిలో క్రిస్టియన్ మతస్తులు శాంతి ర్యాలీ జరిపారు. కూకట్ పల్లి, శేర్లింగంపల్లి, కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని క్రిస్టియన్లు ర్యాలీలో పాల్గొన్నారు. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా పాస్టర్ ప్రవీణ్ పగడాల హత్యకు నిరసనగా శాంతి ర్యాలీ నిర్వహించారు. శాంతి ర్యాలీ కోసం పదిసార్లు పర్మిషన్లు అడిగిన పోలీసులు ఇవ్వలేదు. కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సహకారంతో శాంతి ర్యాలీ నిర్వహించాం. పాస్టర్ పగడాల ప్రవీణ్ ఆత్మహత్య కాదు హత్య. కాంగ్రెస్ ప్రభుత్వం ఒక పాస్టర్ ని హత్య చేసిన దానిపైన నోరు మెదపడం లేదు. రేవంత్ రెడ్డి సర్కారులో క్రిస్టియన్ మతస్తులకు రక్షణ లేకుండా పోయింది. ఒక పాస్టర్ ని హత్య చేసిన దానిపైన పోలీసులు కానీ ప్రభుత్వంగానే మాట్లాడం లేదని ఆరోపించారు.

# డబల్ బెడ్ రూముల్లో అధికారుల తనిఖీలు

కంటోన్మెంట్..

మారేడుపల్లి లోని రెండు పడక గదుల ఇళ్ల వద్ద పోలీసులు భారీగా మోహరించారు.రెండు పడక గదుల ఇళ్లలో అక్రమంగా కొంతమంది ఉన్నారన్న సమాచారంతో రెవెన్యూ అధికారులతో కలిసి విచారణ జరుపుతున్నారు.రెండు పడక గదుల ఇళ్లలోకి వెళ్లకుండా బారికేడ్లను వేసిన పోలీసులు లోపలికి వెళ్లేందుకు ఎవరికి అనుమతించట్లేదు. మారేడుపల్లి లో గత కొంతకాలంగా ఖాళీగా ఉన్న రెండు పడక గదుల ఇళ్లను అక్రమంగా కొంతమంది చేసుకొని అందులో నివాసం ఉంటున్నట్లు ఫిర్యాదులు రావడంతో రెవెన్యూ అధికారులు ప్రత్యేక దృష్టి సారించి పోలీసుల సహాయంతో వారిని గుర్తించే పనిలో ఉన్నారు. అక్రమంగా ఉండే వారిపై చర్యలు తప్పవని రెవెన్యూ అధికారులు స్పష్టం చేశారు.

# లిఫ్టు లో దారుణ హత్య

హైదరాబాద్

హిమాయత్ నగర్ పంజాబ్ నేషనల్ బ్యాంక్ భవనంలోని లిఫ్ట్ లో ఓ వ్యక్తి దారుణహత్యకు గురయ్యాడు. గుర్తు తెలియని వ్యక్తులు హత్య చేసి లిఫ్ట్ లో పడివేసి వెళ్లిపోయారు. దోమలగూడా పోలీసులు క్లూస్ టీంతో వివరాలు సేకరిస్తున్నారు. సంఘటన స్థలానికి చేరుకున్న సెంట్రల్ జోన్ డీసీపీ శిల్పవల్లి హత్యకు గల కారణాలు సేకరిస్తున్నారు.

# పీవీ ఎక్స్ ప్రెస్ వే లో ఢీకొన్న కార్లు

రంగారెడ్డి

రాజేంద్రనగర్ పీవీ ఎక్స్ ప్రెస్ వే పై ప్రమాదం జరిగింది. పిల్లర్ నంబర్ 280 వద్ద రెండు కార్లు ఢీకొన్నాయి. కార్లు ఫల్టీలు కొట్టి ఒకదానిపై ఒకటి పడ్డాయి. మెహదీపట్నం నుండి ఆరంగర్ వైపు వెళ్తుండగా ఘటన జరిగింది. ఒక డ్రైవర్ కు స్వల్ప గాయాలు అయ్యాయి.

# పి ఎస్ ఆర్ ఆంజనేయులు కస్టడీ తీసుకున్న సిఐడి

విజయవాడ

ఐసీఎస్ అధికారి పిఎస్సార్ అంజనేయులును సిఐడి అధికారులు కస్టడిలోకి తీసుక్ఉన్నారు. విజయవాడ జిల్లా జైలు నుంచి కస్టడీ తీసుకున్నారు. సాయంత్రం ఐదు గంటల వరకు లాయర్ సమక్షంలో విచారణకు కోర్టు అనుమతించిన విషయం తెలిసిందే. విజయవాడ ప్రభుత్వ వైద్యశాలలో వైద్య పరీక్షలు అనంతరం విచారించారు

# పరిశ్రమలే లక్ష్యం.. ఉద్యోగాలే ధ్యేయం

## మీట్ విత్ స్టేక్ హోల్డర్స్ కార్యక్రమం లో ఎంపి చిన్ని

విజయవాడ

విజయవాడ లో రాష్ట్ర పరిశ్రమల శాఖ ఆధ్వర్యంలో డిఫెన్స్, ఏరోస్పేస్ మ్యానుఫ్యాక్చరింగ్ హబ్ పాలసీ, క్లస్టర్ల రూపకల్ప కోసం మీట్ విత్ స్టేక్ హోల్డర్స్ కార్యక్రమం జరిగింది. ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) ఈ సెమినార్ లో ప్రసంగించారు. తరువాత మీడియాతో మాట్లటాడుతూ ఏపీ లో రాష్ట్ర ప్రజలు ఎన్నాళ్ళగానో కల కంటున్న కల సాకారం కాబోతుందని అన్నారు.

డి. ఆర్. డి. వొ మాజీ చైర్మన్ సతీష్ ఆధ్వర్యంలో డిఫెన్స్ పాలసీ పై సెమినార్ జరుగుతుంది. డిఫెన్స్, ఏరోస్పేస్ మ్యానుఫ్యాక్చరింగ్ హబ్ పాలసీ, క్లస్టర్ల రూపకల్ప కోసం పాలసీ అధ్యయనం చేయటం జరుగుతుంది. త్వరలో ఒక పాలసీ తయారు చేసి తెలియజేస్తాం. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వం లో పరిశ్రమలు లక్ష్యంగా ఉద్యోగాలే ధ్యేయంగా ముందుకు వెళు న్నాం. రాష్ట్రంలో డిఫెన్స్ పరిశ్రమలు ఏర్పాటు చేసే విధంగా పాలసీ తయారు చేస్తున్నాం. దేశం మొత్తం మీద డిఫెన్స్ పరిశ్రమలు ఆంధ్రాలో ఏర్పాటు చేసే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు. మన రాష్ట్రంలో వనరులు బావున్నాయి...రోడ్, రైల్వే, జల రవాణా అనుకూలంగా ఉంది. దేశం మొత్తం.మీద 17 డిఫెన్స్ కంపెనీలు ఉంటే 7 కంపెనీల ప్రతినిధులు సెమినార్ కి హాజరయ్యారు. హైదారాబాద్, విజయవాడ ఇతర ప్రాంతాల నుంచి పారిశ్రామిక వేత్తలు వచ్చారు. రాబోయే కాలంలో ఆంధ్రప్రదేశ్ డిఫెన్స్ పరిశ్రమలకు హబ్ గా తయారు కానుందని అన్నారు.

# ఉపాధి కూలీలను శ్రమదోపిడికి గురి చేస్తున్న ప్రభుత్వాలు

## -వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బూడిద గణేష్

మంథనిఉపాధి కూలీలను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు శ్రమదోపిడికి గురి చేస్తున్నాయని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బూడిద గణేష్ ఆరోపించారు.సోమవారం వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో మంథని మండలం తోట గోపయ్య పల్లి గ్రామానికి చెందిన ఉపాధి హామీ పనులను సందర్శించారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బూడిద గణేష్ మాట్లాడుతూ వేసవి కాలంలో కూలీలు ఎండలో మూడు కిలోమీటర్లు కాలినడకన నడిచి వెళ్లి అడవి ప్రాంతంలో ఉపాధి హామీ పనులు చేస్తున్నారని ఈ సందర్భంగా అన్నారు. ఇంత దూరం ఎర్రటి ఎండలో కాలినడకన వచ్చి పనిచేసిన కూలి గిట్టుబాటు కావడం లేదని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఉపాధి కూలీలను శ్రమ దోపిడీకి గురి చేస్తున్నాయని విమర్శించారు.

# అమరావతికి మహర్దశ

అమరావతి, ఏప్రిల్ 28,

ప్రధాని నరేంద్ర మోదీ అమరావతి పర్యటన ఖరారయింది. మే 2వ తేదీన ప్రధాని అమరావతి పర్యటనకు వస్తున్నారు. రాజధాని పునర్మిర్మాణ పనులకు శంకుస్థాపనలు చేయనున్నారు. ఈ మేరకు ప్రధాని కార్యాలయం కూడా అధికారికంగా ప్రకటిచింది. ప్రధాని సాయంత్రం నాలుగు గంటలకు అమరావతికి చేరుకుని దాదాపు రెండు గంటల పాటు అక్కడే ఉంటారు. అయితే ప్రధాని మోదీ ఈసారి కీలక ప్రకటనలు చేయనున్నారని చెబుతున్నారు. ఆంధ్రప్రదేశ్ కు గత ఐదేళ్లుగా రాజధాని లేకుండా పోయింది. అమరావతిలో ఎక్కడ పనులు అక్కడే నిలిచిపోయాయి. 2014లో కూటమి ప్రభుత్వం ఏర్పాటయిన తర్వాత అమరావతిని రాజధానిగా ఎంపిక చేసిన తర్వాత వచ్చి నాలుగు మాటలు, మూట మట్టి ఇచ్చి, నీళ్లు ఇచ్చిపోయారన్న విమర్శలు అప్పట్లో బలంగానే వినిపించాయి. పరిస్థితులు వేరుగా ఉండటంతో... అయితే 2014 నాటి పరిస్థితులు... 2024 నాటి పరిస్థితులు రాజకీయంగా వేరుగా ఉన్నాయి. నాడు మోదీకి చంద్రబాబు అవసరం లేదు. నేడు మాత్రం మోదీకి చంద్రబాబు మద్దతు ఖచ్చితంగా ఉండాలి. అందుకే నాడు అమరావతి నిర్మాణానికి పెద్దగా నిధులు కానీ, ప్రకటనలు కానీ చేయకుండా వెళ్లిపోయారని అంటున్నారు. అయితే ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం పదిహేను వేల కోట్ల రూపాయల రుణాన్ని అప్పుగా ఇవ్వడానికి కేంద్ర అనుమతి ఇచ్చింది. వరల్డ్ బ్యాంకు, ఆసియన్ డెవలెప్ మెంట్ బ్యాంకు నుంచి కలిపి పదిహేను వేల రూపాయలు, హడ్కో నుంచి మరో పదకొండు వేల కోట్ల రూపాయల రుణాలను తీసుకుని అమరావతి తొలి దశ పనులను వచ్చే నెల 2వ తేదీ నుంచి ప్రారంభిస్తున్నారు.నిర్మాణ పనులకు సంబంధించి టెండర్లు ఖరారయ్యాయి. మోదీ శంకుస్థాపన తర్వాత పనులు వేగవంతంగా పూర్తి చేయాలని, మూడేళ్లలో పనులు పూర్తి చేసి అమరావతికి రూపు రేఖలు తీసుకు రావాలన్నలక్ష్యంతో చంద్రబాబు ప్రభుత్వం ఉంది. ఈ సమయంలో రాష్ట్రానికి వస్తున్న నరేంద్ర మోదీ ఖచ్చితంగా మంచి సానుకూల ప్రకటన చేస్తారని చెబుతున్నారు. కేంద్ర ప్రభుత్వానికి చెందిన వివిధ సంస్థల ఏర్పాటుకు ఇప్పటికే అమరావతిలో భూములు కేటాయించారు. వాటి ఏర్పాటు కూడా సత్వరం పూర్తయ్యేలా ప్రధాని ప్రకటన ఉండే అవకాశముంటుందని చెబుతున్నారు. దీంతో పాటు కేంద్ర ప్రభుత్వం నుంచి కొంత ఆర్థిక సాయాన్ని కూడా అందించే అవకాశాలను ఎవరూ కొట్టిపారేయలేకపోతున్నారు... ఇప్పటికే ప్రధాని నరేంద్ర మోదీ షెడ్యూల్ ఖరారయింది. మే2న సాయంత్రం నాలుగు గంటలకు అమరావతి పునర్మిర్మాణ పనులకు ప్రధాని శంకుస్థాపన చేయనున్నారు. పదిహేను నిమిషాల పాటు రోడ్ షో ఉంటుంది. తర్వాత బహిరంగ సభలో ప్రధాని మోదీ ప్రసంగించనున్నారు. ఇందుకోసం సచివాలయం వెనక భారీ వేదికను సిద్ధం చేశారు. మూడు గంటలకు గన్నవరం ఎయిర్ పోర్టుకు చేరుకుని అక్కడి నుంచి మధ్యాహ్నం 3.30 గంటలకు హెలికాప్ట్ లో అమరావతికి చేరుకుంటారు. అనంతరం 1.1 కిలోమీటర్ల మేర రోడ్ షో నిర్వహిస్తారు. తర్వాత అమరావతి పెవిలియన్ ను సందర్శించి సాయంత్రం ఐదు గంటల వరకూ సభలో ప్రసంగించి తిరిగి ఢిల్లీకి బయలుదేరిసుమారు 5 లక్షల మంది ప్రజలు ప్రధాని సభకు వస్తారని అంచనా వేస్తున్నారు. దానికి తగినట్లుగా ఏర్పాట్లు జరుగుతున్నాయన్నారు మంత్రి నారాయణ. ఇ 11,ఇ13,ఇ 15 రోడ్లతో పాటు సీడ్ యాక్సిస్ రోడ్డు నుంచి రాకపోకలు జరుగుతాయి. ఇప్పటికే పోలీస్ శాఖ రోడ్లు పరిశీలించి గుంతలు పూడ్చాలని సూచించింది.. ప్రధాని సభకు వచ్చే వాహనాల కోసం మొత్తం 11 పార్కింగ్ ప్రాంతాలు ఏర్పాటుచేస్తున్నారు.మొత్తం 8 రోడ్ల ద్వారా సభా వేదిక వద్దకు చేరుకోవచ్చుమంగళగిరి నుంచి రెండు రోడ్లు. తాడేపల్లి నుంచి ఒకటి,వెస్ట్ బైపాస్ నుంచి ఒకటి, ప్రకాశం బ్యారేజి నుంచి రెండు, తాడికొండ నుంచి ఒకటి, హరిశ్చంద్రాపురం నుంచి ఒక రోడ్డు ద్వారా సభా వేదిక వద్దకు చేరుకోవచ్చు. వాహనాల రాకపోకలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ట్రాఫిక్ జామ్ కు అవకాశం లేకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నామని పోలీస్ శాఖ తెలిపింది. పోలీస్ శాఖ సూచనల మేరకు రెండు రోజుల్లోగా రోడ్లన్ని సరిచేయాలని సీఆర్డీఏ అధికారులకు ఆదేశించినట్లు మంత్రి నారాయణ చెప్పారు. ఈ స్వల్ప మార్పులు మినహా ప్రధాని మోదీ అమరావతి పర్యటన లో ఎలాంటి చేంజెస్ ఉండవని ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి.

# రాయలసీమలో మారుతున్న రాజకీయ పరిస్థితులు

తిరుపతి, ఏప్రిల్ 28

ఆంధ్రప్రదేశ్ లో వైసీపీ మళ్లీ పుంజుకుంటున్నట్లు కనిపిస్తుంది. గత ఎన్నికల్లో కోల్పోయిన స్థానాలను తిరిగి నిలబెట్టుకునే దిశగా ఫ్యాన్ పార్టీ అడుగులు వేస్తుంది. అయితే అన్ని ప్రాంతాల్లో కాదు. ప్రస్తుతం రాయలసీమలో మాత్రం వైసీపీ బలం క్రమంగా పెరుగుతున్నట్లు అనేక విశ్లేషణలు వెలువడుతున్నాయి. కూటమి ప్రభుత్వం ఏర్పాటయిన తర్వాత ఏడాదిలోనే రాయలసీమలోని నాలుగు జిల్లాల్లో సీన్ ఛేంజ్ అయినట్లు కనిపిస్తుంది. ఇందుకు అనేక కారణాలున్నాయి. కూటమి ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను అమలుపర్చకపోవడంతో పాటు ఆధిపత్య పోరు రాయలసీమలో నేతల మధ్య ఎక్కువగా కనిపిస్తుంది. అదే కూటమి పార్టీ విజయానికి ఇబ్బందికరంగా మారుతుందన్న విశ్లేషణలు వెలువడుతున్నాయి. గత ఎన్నికల్లో... రాయలసీమలో నాలుగు జిల్లాలున్నాయి. చిత్తూరు, అనంతపురం, కడప, కర్నూలు ఉమ్మడి జిల్లాల్లో మొత్తం 52 అసెంబ్లీ నియోజకవర్గాలున్నాయి. ఇందులో నాలుగు జిల్లాల్లో కేవలం ఏడు చోట్ల మాత్రమే గత ఎన్నికల్లో వైసీపీ విజయం సాధించింది. జగన్ మోహన్ రెడ్డి సొంత జిల్లా అయిన కడపలోనూ కేవలం మూడు స్థానాల్లోనే గెలిచింది. అనంతపురం జిల్లాలో పథ్నాలుగు నియోజకవర్గాలుంటే ఒక్క స్థానంలోనూ గెలవలేదు. కర్నూలు జిల్లాలో పన్నెండు స్థానాల్లో ఉంటే వైసీపీ రెండు స్థానాల్లోనే విజయం సాధించింది. చిత్తూరు జిల్లాలో పథ్నాలుగు స్థానాలుంటే కేవలం వైసీపీ రెండు స్థానాలకే పరిమితమయింది. మిగిలిన పన్నెండు స్థానాలను కూటమి గెలుచుకుంది. కూటమి పార్టీలు గతంలో ఎన్నడూ లేని విధంగా టీడీపీ, జనసేన, బీజేపీ కలసి పోటీ చేయడంతో పాటు అందరూ కలసి సమన్వయంతో పనిచేయడం కూడా గత ఎన్నికల్లో గెలుపునకు కారణంగా చెబుతున్నారు. అయితే మంత్రి పదవుల దగ్గర నుంచి నామినేటెడ్ పోస్టుల వరకూ కూటమి నేతల్లో అసంతృప్తి పెరిగిందంటున్నారు. అభివృద్ధి పనులు ఎలా జరుగుతున్నప్పటికీ నేతల మధ్య కీచులాటలు ప్రతి నియోజకవర్గంలో కనిపిస్తున్నాయి. మూడు పార్టీల నేతలకు నియోజకవర్గాల్లో పొసగడం లేదు. తమ వల్లనే గెలుపు సాధ్యమయిందని నమ్మిన నేతలు ఎన్నికల ఫలితాల తర్వాత తమ వారికి అన్యాయం చేసి వేరే వారికి, ఎన్నికలకు ముందు పార్టీలో చేరిన వారికి నామినేటెడ్ పదవులు ఇవ్వడాన్ని జీర్ణించుకోలేకపోతున్నారు. అమరావతికి ఇక మంచి రోజులేనట నలభై నియోజకవర్గాల్లో... దీంతో రాయలసీమలోని దాదాపు నలభై నియోజకవర్గాల్లో కూటమి నేతలకు మధ్య యుద్ధం నేరుగానే జరుగుతుంది. ఒకరినొకరు సహకరించుకునే పరిస్థితి కనిపించడం లేదు. తాము సీట్లను త్యాగం చేసి కూటమి పార్టీలకు కట్టబెట్టినా వారు కేర్ చేయడం లేదన్న భావన అన్ని పార్టీల్లో నెలకొంది. దీంతో నియోజకవర్గాల్లో కూటమికి కష్టాలు మొదలయ్యాయంటున్నారు. ఇక ఎమ్మెల్యేలపై కూడా ఏడాది కాలంలోనే వ్యతిరేకత పెరగడం కూడా రాయలసీమలోనే ఎక్కువగా జరుగుతుందంటున్నారు. వచ్చే ఎన్నికల్లో కూటమి కలసి రాష్ట్ర వ్యాప్తంగా పోటీ చేసినా ఇక్కడ మాత్రం నేతలు ఒకరినొకరు సహకరించుకునే పరిస్థితి లేదని అధికార పార్టీ నేతలే అంగీకరిస్తున్నారు. మరోవైపు జగన్ పట్ల సానుభూతి కూడా క్రమంగా పెరుగుతుండటంతో రాయలసీమలో వైసీపీకి కొంత అనుకూలమైన పరిస్థితులు ఉన్నాయని

================

# రాయలసీమలో మారుతున్న రాజకీయ పరిస్థితులు

తిరుపతి, ఏప్రిల్ 28,

ఆంధ్రప్రదేశ్ లో వైసీపీ మళ్లీ పుంజుకుంటున్నట్లు కనిపిస్తుంది. గత ఎన్నికల్లో కోల్పోయిన స్థానాలను తిరిగి నిలబెట్టుకునే దిశగా ఫ్యాన్ పార్టీ అడుగులు వేస్తుంది. అయితే అన్ని ప్రాంతాల్లో కాదు. ప్రస్తుతం రాయలసీమలో మాత్రం వైసీపీ బలం క్రమంగా పెరుగుతున్నట్లు అనేక విశ్లేషణలు వెలువడుతున్నాయి. కూటమి ప్రభుత్వం ఏర్పాటయిన తర్వాత ఏడాదిలోనే రాయలసీమలోని నాలుగు జిల్లాల్లో సీన్ ఛేంజ్ అయినట్లు కనిపిస్తుంది. ఇందుకు అనేక కారణాలున్నాయి. కూటమి ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను అమలుపర్చకపోవడంతో పాటు ఆధిపత్య పోరు రాయలసీమలో నేతల మధ్య ఎక్కువగా కనిపిస్తుంది. అదే కూటమి పార్టీ విజయానికి ఇబ్బందికరంగా మారుతుందన్న విశ్లేషణలు వెలువడుతున్నాయి. గత ఎన్నికల్లో... రాయలసీమలో నాలుగు జిల్లాలున్నాయి. చిత్తూరు, అనంతపురం, కడప, కర్నూలు ఉమ్మడి జిల్లాల్లో మొత్తం 52 అసెంబ్లీ నియోజకవర్గాలున్నాయి. ఇందులో నాలుగు జిల్లాల్లో కేవలం ఏడు చోట్ల మాత్రమే గత ఎన్నికల్లో వైసీపీ విజయం సాధించింది. జగన్ మోహన్ రెడ్డి సొంత జిల్లా అయిన కడపలోనూ కేవలం మూడు స్థానాల్లోనే గెలిచింది. అనంతపురం జిల్లాలో పథ్నాలుగు నియోజకవర్గాలుంటే ఒక్క స్థానంలోనూ గెలవలేదు. కర్నూలు జిల్లాలో పన్నెండు స్థానాల్లో ఉంటే వైసీపీ రెండు స్థానాల్లోనే విజయం సాధించింది. చిత్తూరు జిల్లాలో పథ్నాలుగు స్థానాలుంటే కేవలం వైసీపీ రెండు స్థానాలకే పరిమితమయింది. మిగిలిన పన్నెండు స్థానాలను కూటమి గెలుచుకుంది. కూటమి పార్టీలు గతంలో ఎన్నడూ లేని విధంగా టీడీపీ, జనసేన, బీజేపీ కలసి పోటీ చేయడంతో పాటు అందరూ కలసి సమన్వయంతో పనిచేయడం కూడా గత ఎన్నికల్లో గెలుపునకు కారణంగా చెబుతున్నారు. అయితే మంత్రి పదవుల దగ్గర నుంచి నామినేటెడ్ పోస్టుల వరకూ కూటమి నేతల్లో అసంతృప్తి పెరిగిందంటున్నారు. అభివృద్ధి పనులు ఎలా జరుగుతున్నప్పటికీ నేతల మధ్య కీచులాటలు ప్రతి నియోజకవర్గంలో కనిపిస్తున్నాయి. మూడు పార్టీల నేతలకు నియోజకవర్గాల్లో పొసగడం లేదు. తమ వల్లనే గెలుపు సాధ్యమయిందని నమ్మిన నేతలు ఎన్నికల ఫలితాల తర్వాత తమ వారికి అన్యాయం చేసి వేరే వారికి, ఎన్నికలకు ముందు పార్టీలో చేరిన వారికి నామినేటెడ్ పదవులు ఇవ్వడాన్ని జీర్ణించుకోలేకపోతున్నారు. అమరావతికి ఇక మంచి రోజులేనట నలభై నియోజకవర్గాల్లో... దీంతో రాయలసీమలోని దాదాపు నలభై నియోజకవర్గాల్లో కూటమి నేతలకు మధ్య యుద్ధం నేరుగానే జరుగుతుంది. ఒకరినొకరు సహకరించుకునే పరిస్థితి కనిపించడం లేదు. తాము సీట్లను త్యాగం చేసి కూటమి పార్టీలకు కట్టబెట్టినా వారు కేర్ చేయడం లేదన్న భావన అన్ని పార్టీల్లో నెలకొంది. దీంతో నియోజకవర్గాల్లో కూటమికి కష్టాలు మొదలయ్యాయంటున్నారు. ఇక ఎమ్మెల్యేలపై కూడా ఏడాది కాలంలోనే వ్యతిరేకత పెరగడం కూడా రాయలసీమలోనే ఎక్కువగా జరుగుతుందంటున్నారు. వచ్చే ఎన్నికల్లో కూటమి కలసి రాష్ట్ర వ్యాప్తంగా పోటీ చేసినా ఇక్కడ మాత్రం నేతలు ఒకరినొకరు సహకరించుకునే పరిస్థితి లేదని అధికార పార్టీ నేతలే అంగీకరిస్తున్నారు. మరోవైపు జగన్ పట్ల సానుభూతి కూడా క్రమంగా పెరుగుతుండటంతో రాయలసీమలో వైసీపీకి కొంత అనుకూలమైన పరిస్థితులు ఉన్నాయని

================

# పేద ప్రజలకు అండగా నిలుస్తున్న రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు

## -అనారోగ్య బాధితులకు మంత్రి భరోసా

## -4 లక్షల ఎల్ఓసి పత్రాల అందజేత

మంథని పేద ప్రజలకు రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అండగా నిలుస్తు అనారోగ్య బాధితులకు భరోసా కల్పిస్తున్నారు.

మంథని మండలంలోని సూరయ్యపల్లి గ్రామానికి చెందిన పనటి హిమబిందు (చందుపట్ల రత్నాకర్ రెడ్డి) అనారోగ్య వైద్య చికిత్సకు సంబంధించి ఎం ఎన్ జె ఆసుపత్రిలో అనారోగ్యంతో చికిత్స పొందుతు సహాయం కొరకు తెలంగాణ రాష్ట్ర ఐటి పరిశ్రమల మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ను సంప్రదించగా వెంటనే స్పందించిన మంత్రి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా వైద్య ఖర్చుల నిమిత్తనీ వీరికి 4 లక్షల ఎల్ఓసి మంజూరు చేయించారు.మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆస్పత్రి సహాయకులు సోమవారం వారికి హైదరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎల్ఓసి పత్రాలను అందజేశారు.

4 లక్షల రూపాయలు మంజూరు చేపించి అండగా నిలిచినా మంత్రి శ్రీధర్ బాబు కు హిమబిందు కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు.

# 15 నిమిషాలు రోడ్డుషో.. గంట పాటు సభ అమరావతి పర్యటన షెడ్యూల్...

అమరావతి

ప్రధాని నరేంద్ర మోదీ అమరావతి పర్యటన షెడ్యూల్ ఖరారైంది. ప్రధాని 2వ తేదీ మధ్యాహ్నం 3 గంటలకు గన్నవరం విమానాశ్రయానికి చేరుకుంటారు. హెలికాప్టర్ లో మధ్యాహ్నం 3.30 గంటలకు అమరావతిలోని హెలిప్యాడ్ కి చేరతారు. అక్కడి నుంచి ప్రధాన వేదిక వరకు 1.1 కి.మీ. మేర రోడ్డు షోలో పాల్గొంటారు. 15 నిమిషాలపాటు రోడ్డు షో ఉంటుంది. 3.45 గంటల నుంచి 4 గంటల వరకు అమరావతి పెవిలియన్ను సందర్శిస్తారు. సాయంత్రం 4 నుంచి 5 గంటల వరకు సభజరుగుతుంది. అమరావతి పునర్నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన అనంతరం సభలో ప్రసంగిస్తారు.

5.10 గంటలకు హెలికాప్టర్లో బయల్దేరి గన్నవరం విమానాశ్రయానికి చేరుకుంటారు.

5.20కి గన్నవరం నుంచి బయల్దేరి ఢిల్లీ వెళతారు.

ప్రధాన వేదికపై ఇరవై మంది:

ప్రధాని సభ కోసం మూడు వేదికలు సిద్ధం చేసారు. ప్రధాన వేదికపై ప్రధాని వెూదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సహా వెుత్తం 20 మంది ఆసీనులవుతారు. మిగతా వీవీఐపీల కోసం మరో వేదిక ఏర్పాటు చేస్తారు. దానిపై 100 మంది ఉంటారు.

# అన్ని వర్గాల్లో ఉత్సాహం నింపిన కేసీఆర్ స్పీచ్

## -స్వచ్ఛందంగా తరలివచ్చి సభను సక్సెస్ చేసిండ్లు

## -సభ సక్సెస్ కు కృషిచేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు

## -మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్

మంథని తెలంగాణ సాధన కోసం ఆవిర్భవించిన టిఆర్ఎస్ పార్టీ 24 సంవత్సరాలు పూర్తి చేసుకుని 25వ సంవత్సరంలో అడుగుపెడుతున్న సందర్భంగా వరంగల్ జిల్లా ఎల్కతుర్తి లో నిర్వహించిన రజతోత్సవ సభలో మాజీ ముఖ్యమంత్రి టిఆర్ఎస్ అధినేత కేసిఆర్ స్పీచ్ ప్రజల్లో ఉత్సాహం నింపిందని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ అన్నారు. రజతోత్సవ సభకు ఎన్ని అడ్డంకులు పెట్టిన మంథని నియోజకవర్గం లోని కమాన్ పూర్, రామగిరి, ముత్తారం, మంథని, మల్హర్, కాటారం, మహాముత్తారం, మహదేవ్ పూర్, పలిమేల మండలాల నుంచి పెద్దఎత్తున నాయకులు, కార్యకర్తలు, కార్మికులు, కర్షకులు, రైతులు, వ్యవసాయ కూలీలు, ఆటో డ్రైవర్లు మరియు వివిధ వర్గాలకు చెందిన వారు స్వచ్ఛందంగా తరలివచ్చి సక్సెస్ చేసినందుకు ఆయన ధన్యవాదములు తెలియజేశారు,గ్రామీణ ప్రాంతాల నుంచి ప్రజలను కార్యకర్తలను అభిమానులను సభకు తీసుకువెళ్లి సభా సక్సెస్ కు కృషిచేసిన ప్రతి ఒక్కరికి ఈ సందర్భంగా ఆయన కృతజ్ఞతలు తెలిపారు రజతోత్సవ సభలో కేసీఆర్ మాట్లాడిన ప్రతి మాటను అర్థం చేసుకోవాలని ఆయన పూర్తితోనే ముందడుగు వేయాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు వరంగల్ జిల్లా ఎల్కతుర్తి లో జరిగిన భీఆర్ఎస్ రజతోత్సవ సభకు తరలివచ్చిన కార్మికులు కర్షకులు మేధావులు పార్టీ శ్రేణులు అన్ని వర్గాల ప్రజలకు ఆయన ధన్యవాదాలు తెలిపారు

# మేయర్ ఎన్నిక ఏకగ్రీవం

విశాఖపట్నంగ్రేటర్ విశాఖపట్నం మేయర్ ఎన్నిక ఏకగ్రీవం అయ్యిం ది. మేయర్గా కూటమి అభ్యర్థి పిలా శ్రీనివాస్ రావు ఎన్నికయ్యారు. మేయర్ అభ్యర్థిగా పిలా శ్రీనివాసరావు పేరును జనసేన ఎమ్మెల్యే వంశీ కృష్ణ యాదవ్ ప్రతిపాదించగా.. బీజేపీ ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు బలపరిచారు.దీంతో మేయర్ అభ్యర్థి ఎన్నిక ఏకగ్రీవం అయ్యింది. ఇదిలా ఉండగా.. మేయర్ ఎన్నికను వైసీపీ బహిష్కరిం చింది.జరిగిన వీఎంసీ కౌన్సిల్ సమావేశంలో కోరం కంటే ఎక్కువ మంది సభ్యులు హజరయ్యారు. ఇక మేయర్ ఎన్నిక కోసం కూటమి టీడీపీ అభ్యర్థిగా పీలా శ్రీనివాసరావు పేరును జనసేన, బీజేపీ, కూటమి కార్పొరేటర్లు బలపరిచారు.

# భారతీయ చరిత్రలోనే గొప్ప చిత్రకారుడు రాజా రవివర్మ

-నేడు ఆయన జయంతి

( పెండ్యాల రామ్ కుమార్, మంథని )

భారతీయ చరిత్రలోనే గొప్ప చిత్రకారుడు రాజా రవివర్మ. అతను రామాయణ, మహాభారతములలోని ఘట్టాలను చిత్రాలుగా మలచి మంచి గుర్తింపు పొందాడు. భారతీయ సాంప్రదాయిక, పాశ్చాత్య చిత్రకళా మెళకువల సంగమానికి అతని చిత్రాలు చక్కని మచ్చుతునకలు. చీరకట్టుకున్న స్త్రీలను అందంగా, చక్కని వంపు సొంపులతో చిత్రించడంలో అతనికి అతనే సాటి. 1873లో జరిగిన



వియన్నా కళా ప్రదర్శనలో మొదటి బహుమతిని గెలుచుకున్నప్పుడు ఆయన గురించి ప్రపంచానికి తెలిసింది. భారతీయ చిత్రకళా చరిత్రలో గొప్ప చిత్రకారునిగా గుర్తింపు పొందిన రాజా రవి వర్మ, 1906లో, 58 సంవత్సరాల వయసులో మధుమేహంతో మరణించాడు. ఈయన మరణించేనాటికి కిలామానూరు ప్యాలెస్‌లో 160 దాకా రవివర్మ చిత్రాలు ఉండేవని ప్రతీతి. ఆ తరువాత వాటిని అధికారికముగా తిరువనంతపురములోని చిత్రా ఆర్ట్ గ్యాలరీకి అందజేశారు. రాజా రవివర్మ ఈనాటి భారతదేశములోని కేరళలో తిరువనంతపురానికి 25 మైళ్ళ దూరంలోని కిలమానూరు రాజప్రాసాదములో ఉమాంబ తాంబురాట్టి, నీలకంఠన్ భట్టాద్రిపాద్ దంపతులకు ఏప్రిల్ 29, 1848న జన్మించాడు. చిన్నతనములోనే ఇతను చూపిన ప్రతిభ వలన ఇతనిని, ట్రావెన్కూర్ మహారాజా అయిల్యమ్ తిరునాళ్ చేరదీసి ప్రోత్సహించాడు. అక్కడి ఆస్థాన చిత్రకారుడయిన శ్రీ రామస్వామి నాయుడు శిష్యరికం చేశాడు. తైల వర్ణ చిత్రకళను బ్రిటీషు దేశస్థుడయిన థియోడార్ జెన్సన్ వద్ద నేర్చుకున్నాడు. పాశ్చాత్య చిత్రకళలోని శక్తి, కొట్టొచ్చినట్లున్న భావ వ్యక్తీకరణ, రవివర్మను ఎంతగానో ఆకట్టుకున్నాయి. అవి భారతీయ

# చేజారుతున్న మున్సిపల్ పీఠాలు

అనంతపురం, ఏప్రిల్ 28

ఏపీలో ఉన్న మున్సిపల్ పీఠాలన్నీ ఒక్కొక్కటిగా కదిలిపోతూ కూటమిఖాతాలో చేరిపోతున్నాయి. అలా వైసీపీ మున్సిపల్ పీఠాలను చేతులారా చేజార్చుకుంటోంది. అధికారం ఉన్నప్పుడు స్థానిక సంస్థల్లో గెలవడం ఈజీనే అనుకున్న వైసీపీకి..అధికారంలో కోల్పోయిన తర్వాత వాటిని నిలబెట్టుకోవడం కష్టమవుతుందట. రాష్ట్రంలో వరుసగా మున్సిపాల్టీలను చేజార్జుకుంటున్న వైసీపీ..తాజాగా శ్రీసత్యసాయి జిల్లా కదిరి మున్సిపాల్టిని కూడా చేజార్చుకుంది.నిన్నటి వరకు ఇక్కడ తిరుగులేని ఆధిక్యంతో ఉన్న మున్సిపల్ ఛైర్ పర్సన్ నజీమున్నీసా..ఇప్పుడు మాజీ మున్సిపల్ ఛైర్ పర్సన్ అయ్యారు. భారీ ఆధిక్యం ఉండి కూడా?వైసీపీ బలహీనతలు, ప్రస్తుతం అక్కడున్న ఎమ్మెల్యే కందికుంట ప్రసాద్ దూకుడు కలగలిపి. కొంపముంచిందన్న టాక్ జిల్లా రాజకీయవర్గాల్లో విన్పిస్తోంది.కదిరి మున్సిపాల్టీలో 36 మంది కౌన్సిలర్లు ఉన్నారు. ఇందులో వైసిపి 31 స్థానాల్లో గెలవగా, టిడిపి 5 స్థానాల్లో విజయం సాధించింది. సార్వత్రిక ఎన్నికల ముందే వైసిపికి చెందిన ఐదుగురు, ఒక ఇండిపెండెంట్ కౌన్సిలర్ టిడిపి గూటికి చేరారు. దీంతో మున్సిపల్ కౌన్సిల్లో టిడిపి బలం 11కి పెరిగింది. వైసిపికి 25 మంది మద్దతు ఉండగా వీరిలో 14మంది తిరుగుబాటు జెండా ఎగురవేశారుదీనికి ప్రధానమైన కారణంగా ఛైర్ పర్సన్ నజీమున్నీసా, ఆమె భర్త వ్యవహార తీరే అని అంతా అనుకుంటున్నారట. ఛైర్ పర్సన్ అభివృద్ధి గురించి పట్టించుకోవడం లేదంటూ సొంత పార్టీ కౌన్సిలర్లే అనేకసార్లు బహిరంగ విమర్శలు చేశారట. సార్వత్రిక ఎన్నికల్లో కూటమి అధికారంలోకి రావడంతో ఛైర్ పర్సన్ పై మరింత స్వరాన్ని పెంచారట. అంతే కాకుండా ఆమె రెండున్నరేళ్లకు పదవి నుంచి దిగి మరొకరికి అవకాశం ఇవ్వాల్సి ఉంది. కానీ అలా చేయకపోవడంతో స్వపక్షంలోనే విపక్షం తయారైందట.వైసీపీలో ఇంత గందరగోళ పరిస్థితులు ఉంటే ఇక్కడ సమన్వయకర్తగా ఉన్న మక్బూల్ ఏ మాత్రం పట్టించుకోలేదట. ఆయనపై కొన్ని భూ వివాదాలు ఉండడంతో కేసులు కూడా నమోదు కావడంతో అప్పటినుంచి అంటీముట్టనట్లుగా వ్యవహరిస్తున్నారట. సరిగ్గా వైసీపీకి ఉన్న ఈ మైనస్సే కూటమికి బాగా కలిసొచ్చిందట. తెర వెనుక ఎమ్మెల్యే కందికుంటే ఈ మొత్తం వ్యవహారాన్ని నడిపించారట.కౌన్సిలర్లను క్యాంపుకు తరలించి..పక్కా వ్యూహంతో కథ నడిపించి..చివరకు ఛైర్ పర్సన్ ను దించి వేశారట. మొత్తం 25 మంది కౌన్సిలర్లు అవిశ్వాస తీర్మాణానికి హాజరుకాగా..వైసీపీ ఛైర్ పర్సన్ పక్షాన నిలబడిన 11 మంది గైర్హాజరయ్యారు. 25 మంది ఛైర్ పర్సన్ కు వ్యతిరేకంగా ఓటు వేయడంతో ఆమె పదవి నుంచి కోల్పోయారు. అయితే త్వరలోనే మున్సిపల్ ఛైర్ పర్సన్, వైస్ చైర్మన్ ఎన్నిక జరగనుంది. వీటిని కూడా కైవసం చేసుకునేందుకు కూటమి పావులు కదుపుతోందట.వైసీపీ వైఫల్యాల కారణంగానే ఇక్కడ ఛైర్ పర్సన్ పీఠం చేజారిందంటూ జిల్లా రాజకీయవర్గాల్లో చర్చ జరుగుతోంది. ఎమ్మెల్యే కందికుంట లాంటి బలమైన నేత వేస్తున్న వ్యూహాలు చూసైనా వైసీపీ అధిష్టానం జోక్యం చేసుకొని ఉంటే బాగుండేదన్న టాక్ విన్పిస్తోంది. ఏది ఏమైనా వైసీపీ నుంచి మరో మున్సిపాల్టీ చేజారిపోయింది.ఇప్పటికే రాష్ట్రావ్యాప్తంగా మెజార్టీ మున్సిపాలిటీలను తన ఖాతాలో వేసుకున్న కూటమి?రాబోయే రోజుల్లో మిగిలిన మున్సిపల్ పీఠాలను కూడా తన ఖాతాలో కలిపేసుకునేందుకు ఇప్పటినుంచే ఎత్తులకు పై ఎత్తులు వేస్తూ రాజకీయ వ్యూహాలకు పదును పెడుతోందట. మరి మిగిలిన మున్సిపల్ పీఠాలనైనా వైసీపీ కాపాడుకుంటుందా లేక వాటిని కూడా కూటమికి అప్పనంగా అప్పగించేస్తుందా అనేది చూడాలి.

# భద్రాద్రిలో యదేచ్ఛగా ఆక్రమణలు

ఖమ్మం, ఏప్రిల్ 28,

ఇప్పటి వరకు పట్టణాలకు, సమీప మండలాలకు పరిమితమైన భూకబ్జాలు తాజాగా ఏజెన్సీ గ్రామాలకు పాకింది. పాత తేదీలతో నకిలీ నాన్ జుడిషియల్ స్టాం ప్స్, ఫోర్జరీ సంతకాలు చేసి మరణించిన వారి పేరుతో ఉన్న భూములను కొనుగోలు చేసినట్లు భూ భకాసురులు భూకబ్జాలకు తెర లేపారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టేకులపల్లి మండలం గంగారం రెవెన్యూ గ్రామ పరిధిలో దశాబ్దాలుగా సాగు చేస్తున్న భూములపై కొందరు వ్యక్తులు ముఠాగా ఏర్పడి రైతులను నానా ఇబ్బందులకు గురి చేస్తున్నారని తెలుస్తోంది.పాల్వంచకు చెంది న కేటీపీఎస్ డి ఈ స్థాయి అధికారితో పాటు స్థానికులు ఇద్దరు ఈ కబ్జాకు శ్రీకారం చుట్టారని ఆరోపణలు వెలబడుతున్నాయి. దీంతో బాధితులు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజుకు ఫిర్యాదు చేశారు. వివరాల్లోకి వెళితే సంపత్ నగర్ కు చెందిన ఓ వృ ద్ధుడి భూమిపై కబ్జాదారులు కన్నేసి గంగా రం రెవెన్యూ పరిధిలోని సంపత్ నగర్ గ్రామం లో ఉన్న భూములను తప్పుడు పత్రాలతో కొనుగోలు చేసినట్లు రికార్డులు సృష్టించారని తెలుస్తోంది. 1970 కంటే ముందు నుంచి ఇక్కడ రైతులు వారి భూ ముల్లో సాగు చేసుకుంటున్నారు.రెవెన్యూ రికార్డులో రైతుల పేరు నమోదయి ఉంది. అట్టి భూ ములపై నకిలీ పత్రాలు సృష్టించి కేటీపీఎస్ లో డి ఈ గా విధులు నిర్వహిస్తు న్న అధికారి భూములను కొనుగోలు చేసినట్టు పాత తేదీల్లో తప్పుడు కాగితాలు సృ ష్టించి, అసలు రైతులను బెదిరిస్తున్నట్లు ఆరోపణలు వినబడుతున్నాయి. అతనికి ఓ మా జీ రౌడీ షీటర్ , స్థానికులు ఒకరు పూర్తి సహా య సహకారాలు అందిస్తున్నట్లు సమాచా రం.ఏజెన్సీ చట్టాలను అడ్డుపెట్టుకొని ప్రభుత్వ రికార్డుల్లో ఎలాంటి ఆధారాలు లేకున్నా, మరణించిన గిరిజనుల పేర్ల మీద పాత తేదీల పై నకిలీ డాక్యుమెంట్లు సృష్టించి స్థానిక రైతులను బెదిరిస్తున్నట్లు సర్వత్రా ఆరోపణలు వెలబడుతున్నాయి. స్థానికంగా ఉండే ఓ రౌడీ షీటర్ ప్రణాళికలు రూపొందించి ఈ తంతు కొనసాగిస్తున్నాడని సమాచారం.చనిపోయిన వారి పేరుతో ఉన్న భూములను కొనుగోలు చేసినట్లు నకిలీ నాన్ జ్యుడీషియల్ స్టాంప్ పేపర్లను, పాత తేదీలతో సృష్టించి కేటీపీఎస్ డి ఈ స్థాయి అధికారి కొనుగోలు చేసినట్లు పత్రాలను త యారుచేసి, అధికారులను పక్కతో పట్టిస్తున్నట్టు తెలుస్తోంది. ఇప్పటికే 200 ఎకరాల కు పైగా ఇలాంటి నకిలీ నాన్ జ్యుడీషియల్ స్టాంపు పేపర్లతో కబ్జాకు పాల్పడినట్లు ఆరోపణలు ఉన్నాయి. గంగారం రెవెన్యూ పరిధిలోని సంపత్ నగర్ గ్రామంలో 50 సంవత్సరాల నుంచి అబ్బినేని సాంబశివరావు అనే వృద్ధ రైతు కు 12.08 ఎకరాల వ్యవసాయ భూమి సా గు చేసుకుంటున్నాడు. 1968 లో కొండపల్లి గోపాల్ రావు అనే వ్యక్తి నుంచి సాంబశివరావు కొనుగోలు చేసినట్లు పహనీలు ఉన్నా యి. అప్పటి నుంచి రెవెన్యూ రికార్డులో సాంబశివరావు పేరు కొనసాగుతోంది.ఆ భూమిపై కబ్జాకోరుల ముఠా కన్ను పడింది. మరణించిన రైతుల నుంచి కేటీపీఎస్ లో డీగా పనిచేస్తున్న అధికారి నకిలీ పత్రాలు సృష్టించి కొనుగోలు చేసినట్లు రికార్డులను తయారు చేశారు. 17 సంవత్సరాల క్రితం ఆ భూమి అమ్మకాలు, కొనుగోలు జరిగినట్లు రికార్డులు తయారు చేశారు.2008 సంవత్సరములో రెడ్డి రామయ్య నుంచి తాటి లక్ష్మయ్య కొనుగోలు చేసినట్టు ఒక నకిలీ స్టాంప్ పేపర్ పై ఫోర్జరీ సంతకాలు చేసి తప్పుడు పత్రాలు సిద్ధం చేశారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని గుడివాడ సబ్ రిజిస్టర్ కార్యాలయంలో స్టాంప్ పేపర్లను కొనుగోలు చేసినట్లు చూపించారు. అట్టి భూమిని 2017 లో కే టి పి ఎస్ డి ఈ కి అమ్మినట్లు మరొక నకిలీ పత్రాలను సృష్టించారు. రెడ్డి రామయ్య, తాటి లక్ష్మయ్యలు గతంలో ఎప్పు డో మరణించారు. వారి పేరుతో గుడివాడ సబ్ రిజిస్టర్ కార్యాలయంలో నాన్ జ్యుడీషియల్ స్టాంప్ పేపర్లు సృష్టించడంతో కబ్జా కోరుల బండారం బహిర్గతమైంది. అసలు రైతు అబ్బినేని సాంబశివరావు, మనవడు స మాచార హక్కు చట్టం ద్వారా గుడివాడ సబ్ రిజిస్టార్ ను సమాచారం కోరగా, సదరు స్టాంప్ పేపర్ తమ కార్యాలయం పరిధిలోనిది కాదని, నకిలీదని సమాచారం ఇవ్వడం తో వాస్తవం వెలుగులోకి వచ్చింది.ఇదే తరహాలో సుమారు 200 ఎకరాలకు పైబడి తప్పుడు పత్రాలతో కబ్జాకోరులు భూముల ఆక్రమణకు పాల్పడుతున్నట్లు తేటతెలమైం ది. తన దగ్గర ఉన్న ఆధారాలతో సాంబశివరావు జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేశారు. జిల్లాస్థాయి అధికారులు కబ్జాకోరుల ఆగడాలను అరికట్టి తమ భూములకు రక్షణ కల్పించాలని గంగారం రెవెన్యూ పరిధిలోని రైతులు కోరుతున్నారు.

# ఆర్థిక కష్టాల్లో బుట్టా...

కర్నూలు, ఏప్రిల్ 28,

వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేత, మాజీ ఎంపీ బుట్టా రేణుకకు చెందిన ఖరీదైన ఆస్తులను ఎల్ఐసీ హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ వేలం వేస్తోంది. రూ. 310 కోట్ల రూపాయలు రుణం తీసుకుని చెల్లించడం మానేశారు. నెల వాయిదాలు కూడా చెల్లించడం లేదు. దీంతో గతంలోనే ఆమె ఆస్తులను వేలం వేసే ప్రక్రియను ఎల్ఐసీ హెచ్ఎఫ్ఎల్ ప్రారంభించింది. బంజారాహిల్స్ లో ఉన్న ఐదు వేల గజాల స్థలం, మాదాపూర్ లో ఉన్న బుట్టా కన్వెన్షన్ సెంటర్ ను వేలానికి పెట్టింది. గతంలో వేలానికి పెట్టినా తర్వాత ఇబ్బందులు వస్తాయని ఎవరూ రాకపోవడంతో వాయిదా పడింది. ఇప్పుడు ఆమె ప్రజాప్రతినిధి కాకపోవడంతో పాటు వైసీపీ కూడా ఏపీలో అధికారంలో లేదు. అందుకే తమకు రావాల్సిన రూ.340 కోట్ల రూపాయలను బంజారాహిల్స్ లోని ఐదు చదరపు గజాలను, మాదాపూర్ లోని బుట్టా కన్వెన్షన్ సెంటర్ ను అమ్మకానికి పెట్టి రికవరీ చేసుకోవాలని ఎల్ఐసీ హెచ్ఎఫ్ఎల్ నిర్ణయం తీసుకుంది. బుట్టా రేణుక కుటుంబానికి స్కూళ్లు, కన్వెన్షన్ సెంటర్లు, హోటళ్లు, కార్ డీలర్ షిప్‌లు ఇలా చాలా వ్యాపారాలు ఉన్నాయి. బుట్టా రేణుక వై?ఎస్ఆర్‌సీపీ నుంచి రాజకీయాల్లోకి వచ్చారు. 2014లో ఆమె వైసీపీ తరపు నుంచి కర్నూలు లోక్ సభకు ఎంపికయ్యారు. అయితే ప్రభుత్వంలోకి టీడీపీ రావడంతో ఆమె చంద్రబాబును కలిశారు. బుట్టా రేణుక భర్త టీడీపీ కండువా కప్పుకున్నారు. బుట్టా రేణుక మాత్రం అనర్హతా వేటు పడుతుందన్న కారణంగా టీడీపీలో చేరలేదు. కొన్ని రోజులకు మళ్లీ టీడీపీకి దూరయ్యారు. ఎన్నికలకు ముందు అధికారికంగా మళ్లీ వైసీపీలో చేరారు. 2019 ఎన్నికల్లో పోటీ చేయడానికి అవకాశం లభించలేదు. ఆ ఎన్నికల్లో వైసీపీ అధికారంలోకి రావడంతో ఆ పార్టీలోనే కొనసాగారు. కానీ ఎలాంటి పదవులు లభించలేదు. 2024 ఎన్నికల్లో కర్నూలు ఎంపీ టిక్కెట్ ను ఆశించారు. అయితే సీఎం జగన్ మాత్రం ఆమెకు ఎమ్మిగనూరు టిక్కెట్ కేటాయించారు. ఎమ్మిగనూరు సిట్టింగ్ ఎమ్మెల్యేకు టిక్కెట్ నిరాకరించి బుట్టా రేణుకకు సీటు కేటాయించారు. అయితే కర్నూలు జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో వైఎస్ఆర్‌సీపీ తుడిచి పెట్టుకుపోయింది. ఎమ్మిగనూరులోనూ ఓడిపోయింది. ఎన్నికల ప్రచార సభల్లో జగన్ అభ్యర్థులను పరిచయం చేసేటప్పుడు బుట్టా రేణుకను సౌమ్యురాలు.. డబ్బులు కూడా అంతంతమాత్రమే అని పరిచయం చేశారు. అయితే తనకు వేల కోట్ల ఆస్తులు ఉన్నాయని బుట్టా రేణుక యూట్యూబ్ ఇంటర్వ్యూల్లో చెప్పిన వీడియోలు అప్పట్లో వైరల్ అయ్యాయి. బుట్టా రేణుకను ట్రోల్ చేశారు. ఆమె ఎన్నికల్లో పోటీ చేస్తున్న సమయంలోనే ?స్తుల వేలం ప్రకటన వచ్చింది. తమ ఆస్తుల వేలంపై బుట్టా రేణుక కుటుంబం ఇంకా ఎలాంటి ప్రకటన చేయలేదు. డిఫాల్ట్ అయినందున.. వారు ఆస్తుల్ని అమ్ముకుని రికవరీ చేసుకోవచ్చని వదిలేసినట్లుగా చెబుతున్నారు. బుట్టా రేణుక విజయవంతమైన వ్యాపారవేత్త అని.. రాజకీయాల్లోకి వచ్చి ఆమె నష్టపోయారని ఆమె అనుచరులు అంటున్నారు.

# ఉగ్రదాడిపై "మానవత" ఆగ్రహం

## - పర్యాటకుల మృతికి ఘన నివాళి

## - మతోన్మాద పాక్ ముష్కరులు మూల్యం చెల్లించక తప్పదు

తిరుపతి,ఏప్రిల్ 28:

కాశ్మీర్ లోని పహల్గాంలో మతోన్మాద పాక్ ఉగ్రవాదులు పర్యాటకులపై విచక్షణారహితంగా దాడి చేసి కాల్చి చంపిన పాక్ ముష్కరులు మూల్యం చెల్లించక తప్పదని తిరుపతి మానవత శాఖ తీవ్రంగా హెచ్చరించి, ఆగ్రహం వ్యక్తం చేసింది. ఆదివారం ఉదయం తిరుపతిలోని రుద్రరాజు సంపూర్ణమ్మ గార్డెన్స్ లో జరిగిన సమావేశంలో మానవతా సభ్యులు ముష్కరుల దాడిలో మృతి చెందిన హిందూ బంధువులకు మౌనం పాటించి, ఘన నివాళి అర్పించారు. కాశ్మీర్ ఘటనను మతోన్మాద దుర్మార్గపు చర్యగా అభివర్ణించారు. ఓంకారంతో పుష్పాంజలి ఘటించి భారత్ మాతాకీ జై, వందేమాతరం, జైశ్రీరామ్ అంటూ నినాదాలు చేశారు. పాక్ ఉగ్రవాద ముష్కరులకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. హిందూ దేశంలో పాక ఉగ్రవాదులను ఏరి పారేయాలి అన్నారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా భగవంతుని ప్రార్థించారు. అనంతరం మానవతా నెలవారి సమావేశం నిర్వహించి భవిష్యత్తు కార్యాచరణ పై సుదీర్ఘంగా చర్చించారు. ఈ కార్యక్రమంలో మానవతా సెంట్రల్ కమిటీ డైరెక్టర్ ఎన్వి కృష్ణారెడ్డి, చైర్మన్ భార్గవ, కో చైర్మన్ రాళ్లపల్లి మాధవ నాయుడు, అధ్యక్షులు ఎన్వి రమణ, కార్యదర్శి సుకుమార్ రాజు, కోశాధికారి భాస్కర్ రెడ్డి, కమిటీ సభ్యులు వేణుగోపాల్, పద్మనాభం, భాగ్యలక్ష్మి, చంద్రశేఖర్ రెడ్డి, సిరిగిరి శంకర్ రాజు, గురు ప్రసాద్, రిటైర్డ్ ఇన్స్పెక్టర్ కృష్ణయ్య, సాయి కృష్ణమరాజు, సుందర కుమార్ రాజు, కోనేటి రవి రాజు,బాలాజీ నాయుడు, మాధవ రాజు, నరసింహులు, మార్కండేయ రెడ్డి, రామస్వామి, సాయి రెడ్డి, నిరంజన్ నాయుడు, లోక్ సింగ్, షణ్ముగం, రమణయ్య, సుధాకర్ బాబు, నీరజ,భార్గవి, నవీన్, ప్రవీణ్, లోకేష్, సుధాకర్ అధిక సంఖ్యలో మానవతామూర్తులు పాల్గొన్నారు.

# విశాఖపట్నం నగర మేయర్గా పీలా శ్రీనివాసరావు ప్రమాణస్వీకారం

విశాఖపట్నంవిశాఖ నగర మేయర్గా పీలా శ్రీనివాసరావు ప్రమాణస్వీకారం చేశారు. ఈ కార్యక్రమం జీవీఎంసీ కార్యాలయంలో భారీ ఉత్సాహం మధ్య జరిగింది. మేయర్గా పీలా శ్రీనివాసరావు బాధ్యతలు చేపట్టిన సందర్భంగా కూటమి నేతలు, కార్య కర్తలు పెద్ద ఎత్తున హాజరయ్యారు. కార్యాలయం వద్ద కోలాహల వాతావరణం నెలకొంది. మేయర్కు శుభాకాంక్షలు తెలపడానికి వివిధ రాజకీయ పార్టీలు, ప్రజాప్రతిని ధులు, స్థానికులు కూడా వచ్చారు.

# నెల్లూరు టీడీపీలో అసంతృప్తి తమ్ముళ్లు

నెల్లూరు, ఏప్రిల్ 26,

నెల్లూరు టిడిపిలో అసంతృప్తులు ఉన్నాయా? సీనియర్లకు గౌరవం లభించడం లేదా? వైసీపీ నుంచి చేరిన వారి హవా కనిపిస్తోందా? సీనియర్ నేతల్లో అసంతృప్తికి అదే కారణమా? అంటే అవుననే సమాధానం వినిపిస్తోంది. జరుగుతున్న పరిణామాలు కూడా అలానే ఉన్నాయి. 2024 ఎన్నికల్లో నెల్లూరు జిల్లాలో స్పష్టమైన హవా కనబరిచింది టిడిపి కూటమి. పదికి పది స్థానాలను ఆ పార్టీ కైవసం చేసుకుంది. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావం తర్వాత ఆ పార్టీకి అండగా నిలిచిన జిల్లా.. యూటర్న్ తీసుకుంది. కనీసం ఉనికి చాటుకోలేకపోయింది వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ. అయితే అంది వచ్చిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోలేకపోతోంది టిడిపి. ఆ పార్టీ సీనియర్లలో అసంతృప్తి ప్రారంభమైందన్న టాక్ వినిపిస్తోంది.తెలుగుదేశం పార్టీ గెలుపోటములతో సంబంధం లేకుండా.. ఆ పార్టీకి అండగా నిలబడ్డారు మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి. పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు సైతం ఆయన కొనసాగుతూ వచ్చారు. పార్టీ ఆవిర్భావం నుంచి సేవలు అందిస్తున్నారు. 2014లో సైతం సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఓడిపోయారు. ఎమ్మెల్సీగా ఉన్న ఆయనకు మంత్రి పదవి ఇచ్చి గౌరవించారు చంద్రబాబు. కానీ 2024 ఎన్నికల్లో మాత్రం ఎమ్మెల్యేగా గెలిచిన సోమిరెడ్డికి అవకాశం ఇవ్వలేదు. జిల్లా నుంచి నారాయణ, ఆనం రామనారాయణరెడ్డి లకు మాత్రమే మంత్రి పదవులు ఇచ్చి.. సోమిరెడ్డి విషయంలో ఎటువంటి అవకాశం కల్పించలేదు.మరోవైపు జిల్లాలో ఎంపీ వేంరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట బాగా చెల్లుబాటు అవుతోంది. 2024 ఎన్నికలకు ముందు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నుంచి టిడిపిలో చేరారు వేంరెడ్డి. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో సరైన గౌరవం దక్కకపోవడంతో వేంరెడ్డి టిడిపిలోకి వచ్చారు. ఆయనకు నెల్లూరు ఎంపీ టికెట్ ఇచ్చారు. ఆయన భార్య ప్రశాంతి రెడ్డికి కోవూరు టికెట్ ఇచ్చారు. వారిద్దరూ గెలవడంతో పాటు జిల్లాలో మిగతా అభ్యర్థుల గెలుపు కోసం పోరాటం చేశారు. జిల్లాలో పదికి పది సీట్లు రావడానికి వేం రెడ్డి కారణం. అందుకే చంద్రబాబు ఎనలేని ప్రాధాన్యం ఇస్తున్నారు. అయితే అది టిడిపి శ్రేణులకు మింగుడు పడడం లేదు.ఎన్నికల కు ముందు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నుంచి టిడిపిలో చేరారు ఆనం రామనారాయణరెడ్డి. ఎమ్మెల్యేగా గెలవడంతో ఆయనకు మంత్రి పదవి ఇచ్చారు చంద్రబాబు. ఇంకోవైపు వైసీపీ నుంచి టిడిపిలో చేరిన కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి నెల్లూరు రూరల్ ఎమ్మెల్యేగా గెలిచారు. ఆయన మాట సైతం చెల్లుబాటు అవుతుంది. పనులు, నిధుల విషయంలో ఎనలేని ప్రాధాన్యం దక్కుతోంది. సహజంగానే ఇది టిడిపి సీనియర్లకు ఎంత మాత్రం మింగుడు పడడం లేదు. కష్టకాలంలో పార్టీకి అండగా నిలిచామని వారు చెబుతున్నారు. కానీ తమను కాదని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నుంచి టిడిపిలో చేరిన వారికి ప్రాధాన్యం దక్కుతోందని వారు బాధపడుతున్నారు. అయితే ఈ అసంతృప్తి ఎంత దూరం తీసుకెళ్తుందో చూడాలి.

# రెండు రాష్ట్రాల బలగాల మొహరింపు

హైదరాబాద్, ఏప్రిల్ 28,

మావోయిస్టులను నిర్మూలించడమే లక్ష్యంగా సాగుతున్న ఆపరేషన్ ను ఆపేందుకు ప్రాణాలు కాపాడుకునేందుకు మావోయిస్టులు గట్టి ప్రయత్నాలు చేస్తున్నారు. శాంతి చర్చలకు పిలవాలని.. కోరుకుంటూ లేఖలు విడుదల చేస్తున్నారు. తాజాగా రూపేష్ పేరుతో లేఖను మావోయిస్టులు విడుదల చేశారు. బీజాపూర్ తెలంగాణ సరిహద్దులో వందల కొద్దీ బలగాలు 'సీజ్ ఎరాడికేషన్ మిలటరీ ఆపరేషన్'ను ను నిర్వహిస్తున్నాయని మావోయిస్టులు ఆరోపిస్తున్నారు. ఈ ఆపరేషన్ వెంటనే ఆపాలని మావోయిస్టులు పిలుపునిచ్చారు. శాంతియుత చర్చల ద్వారా సమస్య పరిష్కారం కావాలని అందరూ కోరుకుంటున్నారని.. మా పార్టీ ఎల్లప్పుడూ శాంతి చర్చలకు సిద్ధంగా ఉంటుందని కేంద్ర కమిటీ తరపున ఓ సందేశాన్ని మీడియా ద్వారా పంపించారు. కేంద్ర కమిటీ కూడా శాంతి చర్చలకు సంబంధించి లేఖలు జారీ చేసిందని కానీ ప్రభుత్వ ఉద్దేశ్యం వేరేలా కనిపిస్తోందని మావోయిస్టు నేత ఆరోపిస్తున్నారు. శాంతియుత చర్చల ద్వారా సమస్యను పరిష్కరించుకునే అవకాశం ఉన్నప్పటికీ, ప్రభుత్వం అణచివేత , హింసను ఉపయోగించి సమస్యను పరిష్కరించడానికి ప్రయత్నిస్తోందని ఆరోపిస్తున్నారు. బీజాపూర్-తెలంగాణ సరిహద్దులో పెద్ద ఆపరేషన్ ప్రారంభమైంది. కీలక మావోయిస్టు హిడ్మాను బలగాలు చుట్టుముట్టినట్లుగా ప్రచారం జరుగుతోంది. మావోయిస్టులకు కేంద్రంగా ఉన్న కర్రెగుట్టలను అటునుంచి చత్తీస్‌గఢ్ పోలీస్ బలగాలు ఇటువైపు నుంచి తెలంగాణ పోలీస్ బలగాలు చుట్టుముట్టాయి. కర్రెగుటల్లో భారీ ఎన్‌కౌంటర్ చోటుచేసుకోనుందన్న ప్రచారం జరుగుతోంది. ఇరు రాష్ట్రాల సంయుక్త ఆపరేషన్‌లో మావోయిస్టులకు భారీ ఎదురుదెబ్బ తగలనుంద ని చెబుతున్న సమయంలో శాంతి చర్చలకు మావోయిస్టులు పిలుస్తున్నారు. కేంద్ర హోం మంత్రి అమిత్ షా భారతదేశంలో నక్సలిజం ను అంతం చేయడానికి మార్చి 31, 2026 నాటికి గడువు పెట్టుకున్నారు. ఈ లక్ష్యాన్ని సాధించడానికి కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు, భద్రతా బలగాలు పనిచేస్తున్నాయి. బస్తర్ డివిజన్‌లో 2024 జనవరి నుండి 310 మంది మావోయిస్టులు హతమయ్యారు, 2021 నుండి మొత్తం 385 మంది హతమయ్యారు. ప్రస్తుతం బస్తర్‌లో కేవలం 400 మంది సాయుధ క్యాడర్‌లు మాత్రమే మిగిలి ఉన్నారని బస్తర్ ఐజీ పి. సుందర్‌రాజ్ ప్రకటించారు. మావోయిస్టు సెంట్రల్ కమిటీ కూడా బలహీనపడింది, కేవలం 12-14 మంది కమాండర్‌లు మాత్రమే చురుకుగా ఉన్నారు. 2024లో చత్తీస్‌గఢ్‌లో 287 మావోయిస్టులు హతమయ్యారు, 1000 మంది అరెస్టయ్యారు, 837 మంది లొంగిపోయారు. 2025 ఏప్రిల్ 19న, సుక్మా మరియు బీజాపూర్ జిల్లాల్లో 33 మావోయిస్టులు లొంగిపోయారు, దీంతో సుక్మాలోని బడేసెట్టి గ్రామం నక్సల్-రహితంగా ప్రకటించారు. మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో రోడ్లు, విద్య, విద్యుత్, ఆరోగ్య సౌకర్యాలను మెరుగుపరచడం ద్వారా స్థానికుల మద్దతు సంపాదించే ప్రయత్నం జరుగుతోంది. నక్సల్-రహిత గ్రామాలకు రూ.1 కోటి అభివృద్ధి నిధులు కేటాయిస్తున్నారు. షా చత్తీస్‌గఢ్, ఒడిశా, జార్ఖండ్, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలతో సమన్వయ సమావేశాలు నిర్వహిస్తూ, నిధులు, ఆర్థిక మూలాలను అడ్డుకోవడం, ఇంటెలిజెన్స్ బలోపేతం చేయడంపై దృష్టి పెట్టారు. ఈ కారణంగా మావోయిస్టుల శాంతి చర్చలను కేంద్రం పట్టించుకునే పరిస్థితుల్లో లేదు.

# దాడి పై డీ కోడింగ్ చేసే పనిలో ఎన్ ఐఏ

## కోకర్నాగ్ అడవుల నుంచి ట్రెక్కింగ్

శ్రీనగర్, ఏప్రిల్ 28

పహల్గామ్‌లోని బైసరన్ లోయలో టూరిస్టులపై ఉగ్ర ముష్కరులు విరుచుకుపడి అత్యంత దారుణంగా కాల్పులు జరిపారు. టూరిస్టులకు అత్యంత దగ్గరగా వచ్చిన టెర్రరిస్టులు.. వారిపై విచక్షణారహితంగా కాల్పులు జరిపారు. మతాన్ని అడిగి.. వెతికి, గుర్తు పట్టి మరీ కాల్పులు జరిపిన హేయమైన చర్యగ్భ్రాంతికి గురిచేసింది. జమ్ముకశ్మీర్ కనీవినీ ఎరుగని వికృతమైన ఉగ్రవాద దాడిలో మొత్తం 28 మంది చనిపోయారు.. ఈ ఘాతుకంపై అందరూ ఆగ్రహం వ్యక్తంచేస్తున్నారు.. దీంతో భారత్ పాకిస్తాన్ కు వ్యతిరేకంగా చర్యలు చేపట్టడంతోపాటు.. ఉగ్రవాదులను ఏరివేసేందుకు ముమ్మరంగా చర్యలు తీసుకుంటోంది.. అంతేకాకుండా.. పహల్గామ్ ఉగ్ర దాడి పై దర్యాప్తును కూడా ముమ్మరం చేసింది. పహల్గామ్ ఉగ్ర దాడి ఎలా జరిగింది. ఉగ్రవాదులు అక్కడకు ఏ రూట్‌లో వచ్చారు? లోకల్‌గా వాళ్లకు ఎలాంటి సహకారం అందింది? ఇలా అన్ని విషయాలపై ఎన్ఐఏ (జాతీయ దర్యాప్తు సంస్థ) వివరాలను సేకరిస్తోంది.. అయితే.. బైసరన్ వ్యాలీలోకి టెర్రరిస్టులు ఎలా చొరబడ్డారో దర్యాప్తులో తేలింది. దాడికి ముందు ముష్కరుల కదలికలపై కీలక సమాచారం సేకరించారు. ఈ ప్రాంతంలోని జిప్ లైన్ ద్వారా ఇద్దరు ఉగ్రవాదులు వ్యాలీలోకి చొరబడ్డారని దర్యాప్తు సంస్థలు తేల్చాయి. ఈ జిప్ లైన్ మీద ఓ టూరిస్ట్ వచ్చినట్లే ఆ ఇద్దరు టెర్రరిస్టులు బైసరన్ లోయలోకి చొరబడ్డారు. అంతకుముందు కోకర్నాగ్ అడవుల నుంచి ట్రెక్కింగ్ చేసుకుంటూ వచ్చి, బైసరన్‌కు ఉగ్రమూకలు చేరుకున్నాయి. ఇద్దరు షాపుల్లోనుంచి, మరో ఇద్దరు జిప్ లైన్ నుంచి, టూరిస్టులపై విరుచుకుపడ్డారు. ఈ కాల్పుల్లో ముగ్గురు పాక్ ఉగ్రవాదులు, ఒక స్థానిక ఉగ్రవాది పాల్గొన్నట్లు దర్యాప్తు సంస్థలు గుర్తించాయి. పహల్గామ్ దాడి చేయడానికి ముందు ఉగ్రవాదులు కష్టతరమైన మార్గాల్లో.. 20-22 గంటలు నడిచినట్లు పేర్కొంటున్నారు.ఏకే-47, ఎం-4 అసాల్ట్ రైఫిల్స్‌తో కాల్పులు జరిపిన టెర్రరిస్టులు, బాధితుల నుంచి రెండు మొబైల్ ఫోన్లను లాక్కున్నారు. ఈ ఉగ్ర దాడిలో ప్రధాన నిందితుడిని ఆదిల్ అహ్మద్ తోకర్‌గా గుర్తించారు. ఇక ఈ ఉగ్ర దాడులకు సహకరించిన లోకల్ టెర్రరిస్టులను గుర్తించారు. వీరిలో 6 జిల్లాలకు చెందిన 14మంది ఉన్నారు. వీళ్లలో లష్కరే తోయిబాకు చెందిన 8మంది, జైషే, హిజ్బుల్‌కు నుంచి ముగ్గురు ఉగ్రవాదుల చొప్పున ఆర్మీ హిట్ లిస్ట్‌లో ఉన్నారు.ఓ వైపు ఉగ్రవాదుల కోసం గాలిస్తూనే.. మరోవైపు వాళ్ల ఇళ్లను నేలమట్టం చేస్తున్నాయి భద్రతా దళాలు. మూడు రోజుల్లో 11 మంది ఉగ్రవాదుల ఇళ్లను పేల్చేసిన సైన్యం?లేటెస్టుగా షోపియాన్ జిల్లాలో టెర్రరిస్ట్ అద్నాన్ షఫీ ఇంటిని పేల్చివేసింది. అంతకుముందు కుప్వారాలో ఫరూఖ్ తీద్వా ఇంటిని బాంబులతో పేల్చివేశారు. షోపియాన్‌లోని చోటిపొరాలో లష్కరే తోయిబా కమాండర్ షాహిద్ అహ్మద్ నివాసాన్ని భద్రతా దళాలు కూల్చేశాయి. కుల్గాంలోని మతాలం ప్రాంతంలో మరో టెర్రరిస్ట్ జాహిద్ అహ్మద్ ఇంటిని ధ్వంసం చేశారు. ఇదే జిల్లాలో లష్కరేకు చెందిన మరో ఉగ్రవాది ఇషాన్ అహ్మద్ షేక్ నివాసాన్ని పేల్చేశారు. ముర్రాన్ ప్రాంతంలో హసన్ ఉల్ హక్ ఇంటిని బాంబులతో కూల్చారు. పుల్వామాలోని కాచిపొరాలో హరీస్ అహ్మద్ ఇంటిని బాంబులతో నేలమట్టం చేశారు. ఉగ్రవాదుల వేటలో వేగం పెంచింది సైన్యం..

# యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ లో అగ్ని ప్రమాదం

యాదాద్రి

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ లో ఆదివారం రాత్రి అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. నల్గొండ జిల్లా వీర్ల పాలెం వద్ద నిర్మిస్తున్న ఈ ప్రాజెక్టు యూనిట్ -1లో తెల్లవారుజామున ఘటన జరిగింది.పవర్ ప్లాంట్ బాయిలర్ నుండి ఆయిల్ లీకేజీ అవ్వడం తో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. ఈ ప్రమాదం లో యూనిట్ వన్ పాక్షికంగా దెబ్బతింది..వచ్చే నెలలో యూనిట్ వన్ ను ప్రారంభించాల్సి ఉండగా అధికారులు ముందస్తు ట్రయల్ రన్ నిర్వహిస్తుండగా అగ్ని ప్రమాదం జరిగింది. ట్రయల్ రన్ చేసే సమయంలో ఇలాంటి ప్రమాదాలు సహజమే అని అధికార వర్గాలు వెల్లడిస్తున్నాయి. ఈ ప్రమాదంలో ఎలాంటి ప్రాణా నష్టం, పెద్ద ఎత్తున ఆస్తి నష్టం జరగకపోవడంతో అధికారులు ఊపిరి పీల్చుకున్నారు. జరిగిన ప్రమాదం ద్వారా లోపాలను గుర్తించి, వాటిని వీలైనంత తొందరలో సరిచేసి తిరిగి ట్రయల్ రన్ నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు.

# ఉగ్రదాడికి నిరసనగా నేడు పెద్దపల్లి బంద్

పెద్దపల్లి ప్రతినిధి:

ఈనెల 22న కాశ్మీర్ అనంతనాగ్ జిల్లా పహాల్గామ్ లో యాత్రికులపై పాకిస్థాన్ ఉగ్రవాదుల దాడి చేసి 28 మందిని చంపిన ఘటనను పెద్దపల్లి ఛాంబర్ ఆఫ్ కామర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కమల్ కిషోర్ శారడ, సయ్యద్ మస్రత్, కోశాధికారి కొమురవెల్లి జయప్రకాష్ ఖండించారు. ఛాంబర్ ఆఫ్ కామర్స్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఉగ్రవాదుల చర్యలను నిరసిస్తూ ఈనెల 29 న మంగళవారం పెద్దపల్లి బందుకు పిలుపునిస్తున్నట్లు తెలిపారు. పెద్దపల్లి పట్టణంలోని వ్యాపారస్తులు స్వచ్ఛందంగా బందులో పాల్గొనాలని కోరారు. లారీ అసోసియేషన్, ఆటో యూనియన్, కూరగాయల మార్కెట్, ఆటోలు, వ్యాన్ అసోసియేషన్, ఇతర ఇండస్ట్రీ సంస్థలు బందుకు మద్దతు ప్రకటించారని తెలిపారు. మంగళవారం సాయంత్రం 5 గంటల వరకు బందు పాటించాలని పిలుపునిచ్చారు. సమావేశంలో మాడూరి వినోద్ కుమార్, దేవరకొండ రాజు, వనపర్తి శ్రీనివాస్, కొత్తపల్లి సత్యనారాయణ, తాహెర్ ఖాన్, లక్ష్మీనారాయణ, అఖిల్, ఖరీం, యూసుఫ్, తదితరులు పాల్గొన్నారు.

# బద్వేల్ న్యాయవాదుల సంఘం ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ

బద్వేలు

జమ్మూ కాశ్మీర్ లో ని పహల్గాం లో పర్యాటకులపై కొంతమంది మతోన్మా త తీవ్రవాదులు దాడులు చేసి వారిని మతం అడిగి మరీ అత్యంత కిరాతకంగా చంపడాన్ని నిరసిస్తూ బద్వే లు న్యాయవాదులు మతోన్మాద తీవ్రవాద చర్యలకు వ్యతివేకంగా సోమవారం ర్యాలి చేసి నీరసన తెలియజేసారు. న్యాయవాదులు మాట్లాడుతు అమాయకపు పర్యాటకులను మతం అడిగి మరి 26 మందిని నిర్ధాక్షిణ్యంగా చంపడం చాల హేమమైన చర్యగా బావించారు. దీని దీని వెనుక పాకిస్థాన్ దేశం హస్తం ఉందని ఆదారాలు కూడా ఉన్నందున ఆ దేశానికి సరైన బుద్ధి చెప్పాలని. భారత ప్రభుత్వన్ని కోరుచు భవిష్యత్ లో ఇలాంటి మరలం జరగ కుండా తీవ్ర వాదంపై కఠిన నిర్ణయాలు తీసుకోవలసిన సమయం ఆసన్నమైంది. తీవ్ర వాదంపై భారత దేశ ప్రభుత్వం తీసుకొను ఏ చర్యకైనా భారత దేశ ప్రజల సంపూర్ణ మద్దతు ప్రభుత్వానికి ఉంటుంది అని తెలియచేసారు. తీవ్రవాదుల చేతుల్లో ప్రాణాలు కోల్పోయిన మృతుల కుటంబాలకు ప్రగాడే సాను భూతని తెలియ జేసారు.

ఈ నిరసనలో న్యాయ వాదుల సంఘం ప్రెసిడెంట్ కృష్ణ జనరల్ సెక్రెటరీ మురళి క్రిష్ణ, సీనియర్ న్యాయ వాదులు. బ్రహ్మారెడ్డి.. రాజేశ్వరరావు. ప్రదీష్ కుమార్ పవార్, ఓబుల్ రెడ్డి, సూర్య నారాయణరెడ్డి, సురేష్ బాబు, శ్రీదర్ నాయుడు, బొల్లు బాస్కర్, దామోదర్, పోలు ప్రవీన్, పోలు రేవంత్, నూతి శ్రీనివాసులు, రమణా రెడ్డి, విజయ్ కుమార్, రాజ్ కుమార్, సుబ్బరాయుడు పలువురు న్యాయవదులు పాల్గొన్నారు.

# మిస్ ఇండియా పోటీలకు ముస్తాబవుతున్న హైదరాబాద్

హైదరాబాద్ ఏప్రిల్ 28,

హైదరాబాద్ నగరం 72వ మిస్ వరల్డ్-2025 పోటీల కు ఆతిథ్యం ఇవ్వడానికి సర్వం సిద్ధమైంది. మే 7వ తేదీ నుంచి మే 31వ తేదీ వరకు ఈ ప్రతిష్ఠాత్మకమైన అందాల పోటీలు జరగనున్నాయి.ఈ వేడుకకు ప్రపంచ వ్యాప్తంగా దాదాపు 140 దేశాలకు చెందిన అందమైన మహిళలు తరలిరానున్నారు. పోటీలో పాల్గొనే కంటెస్టెంట్స్ మే 6,7 తేదీల్లో హైదరాబాద్‌కు చేరుకోనున్నారు.మిస్ వరల్డ్ పోటీల ప్రాముఖ్యతను చాటేందుకు ప్రస్తుత మిస్ వరల్డ్ క్రిస్టినా పిస్కోవాతో పాటు మిస్ ఇండియా 2023 విజేత నందిని గుప్తా ప్రచార కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటున్నారు.పోటీలు ప్రారంభం కావడానికి కేవలం 8 రోజులే సమయం ఉండటంతో, ఏర్పాట్లు వేగంగా జరుగు తున్నాయి. నగరంలో అంతర్జాతీయ స్థాయికి తగ్గట్టుగా ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ గ్రాండ్ ఈవెంట్‌ను విజయవం తంగా నిర్వహించడానికి నిర్వాహకులు అన్ని చర్యలు తీసుకుంటున్నారు.ప్రపంచంలోని అందమైన మహిళలందరూ ఒకే వేదికపై సందడి చేయనున్న ఈ పోటీలు హైదరాబాద్‌కు ప్రత్యేక గుర్తింపును తీసుక రానున్నాయి. ఈ అద్భుతమైన వేడుక కోసం నగర ప్రజలు ఎంతో ఆసక్తి గా ఎదురుచూస్తున్నారు.

# ఇప్పుడు గౌతమ్ సవాంగ్ వంతు

విజయవాడ, ఏప్రిల్ 28,

వైసీపీ హయాంలో తప్పులు చేశారని.. అవినీతికి పాల్పడ్డారని.. ఆరోపణలు ఎదుర్కొంటున్న పలువురు ఐపీఎస్ అధికారులను కూటమిసర్కారు విచారిస్తున్న విషయం తెలిసిందే. వీరిపై కీలక నిర్ణయాలు తీసుకుని జైళ్లకు కూడా పంపిస్తోంది. ఇటీవల గుంటూరుకు చెందిన శ్రీలక్ష్మి బాలాజీ స్టోన్ క్రషర్ యజమా నిని మాజీ మంత్రి విడదల రజనీ బెదిరించి.. రూ.2.2 కోట్ల రూపాయలను గుంజిన వ్యవహారంలో ఐపీఎస్ అధికారి పల్లె జాషువాను విచారించిన విషయం తెలిసిందే. దీనిపై మరింత కూపీ లాగుతున్నారు.ఇక, ముంబైకి చెందిన.. నటి జెత్వానీని అన్యాయంగా ఏపీకి తీసుకువచ్చి.. విజయవాడలో నిర్బంధించి.. ఆమెను, ఆమె కుటుంబాన్ని వేధించారని ఆరోపణలు ఎదుర్కొంటున్న సీనియర్ ఐపీఎస్.. సీతారామాంజ నేయులును కూడా.. పోలీసులు అదుపులోకి తీసుకోవడం.. జైలుకు తరలించడం తెలిసిందే. ఇలా.. అప్పట్లో దూకుడుగా వ్యవహరించిన ఐపీఎస్‌ల ను కూటమి సర్కారు తనదైన శైలిలో విచారిస్తుంది. ఇక, ఈ పరంపరలో మరో పేరు తెరమీదికి వచ్చింది.అదే.. గౌతం సవాంగ్. వైసీపీ హయాంలో ఏపీడీజీపీగా పనిచేసిన గౌతం సవాంగ్.. అనేక ఆరోపణలు ఎదు ర్కొన్నారు. ముఖ్యంగా డీజీపీగా ఉన్న సమయంలో చంద్రబాబుపై రాళ్లదాడి జరిగినప్పుడు.. టీడీపీ ఆఫీసుపై వైసీపీ నాయకులు దాడులు చేసినప్పుడు ఆయన రెచ్చగొట్టేలా వ్యాఖ్యలు చేశారని టీడీపీ నేతలు చెబుతున్నారు. రాళ్ల దాడిని ప్రజాస్వామ్యంలో భావ ప్రకటన కింద చూడాలని ఆయన వ్యాఖ్యలు చేసిన విషయాన్ని చెబుతున్నారు. అదేవిధంగా సీఎం చంద్రబాబు ఇంటిపై దాడి చేసేందుకు ప్రయత్నించిన.. మాజీ మంత్రి జోగి రమేష్ ఉదంతాన్ని కూడా ఆయన లైట్ తీసుకున్నారు.మరీ ముఖ్యంగా విశాఖలో మత్తు వైద్య నిపుణుడు.. డాక్టర్ సుధాకర్‌పై పోలీసులు ప్రదర్శించిన దాష్టీకం పై కూడా.. అప్పటి డీజీపీగా సవాంగ్ ఖండించకపోవడాన్ని గుర్తు చేస్తున్నారు. కట్ చేస్తే.. ఈ విషయాలు ఎలా ఉన్నా.. తాజాగా.. ఏపీపీ ఎస్సీలో వైసీపీ పాలనలో జరిగిన అక్రమాలను .. అవినీతిని ప్రభుత్వం వెలికి తీస్తోంది. డీజీపీగా ఉన్న సవాంగ్‌ను అనూహ్యంగా జగన్.. ఏపీపీఎస్సీ చైర్మన్‌ను చేసిన విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే గ్రూప్-1 పరీక్ష సహా.. నియామకాలపై పెద్ద ఎత్తున ఆరోపణలు వచ్చాయి.ఈ క్రమంలోనే కోట్ల రూపాయల ముడుపులు చేతులు మారినట్టు కూడా.. వార్తలు వెలువడ్డాయి. తాజాగా ఈ విషయాలపై కూడా.. సర్కారు దృష్టి పెట్టింది. మొత్తంగా.. ఇప్పుడు గౌతం సవాంగ్ వంతు వచ్చిందని.. పోలీసు వర్గాలు చెబుతున్నాయి. మరి ఏం జరుగుతుందో చూడాలి. ప్రస్తుతం గౌతం సవాంగ్ తన సొంత రాష్ట్రంలో అస్సాంలో ఉంటున్నారు.

# కావ్య పాప... టీంతో.. ప్లాన్

హైదరాబాద్, ఏప్రిల్ 28,

గత ఏడాది అదిరిపోయే పెర్ఫార్మెన్స్ తో దుమ్మురేపిన సన్ రైజర్స్ హైదరాబాద్ ఈ సారి మాత్రం బొక్క బోర్లా పడింది. ఏదైతే తమ బలంగా భావించిందో అదే సన్ రైజర్స్ కొంపముంచింది. బ్యాటింగ్ వైఫల్యంతో ఏకంగా ఆరు మ్యాచ్ లలో ఓడిపోయింది. కానీ ప్లే ఆఫ్ అవకాశాలు సంక్లిష్టంగా మారిన టైమ్ లో మళ్ళీ చెన్నైపై గెలిచి ఆశలు నిలుపుకుంది. సీఎస్కేను ఓడించినా కూడా సన్ రైజర్స్ ఖచ్చితంగా ప్లే ఆఫ్స్ చేరుతుందని చెప్పలేం.. మిగిలిన జట్ల రన్ రేట్,. మ్యాచ్ ఫలితాలు కూడా కలిసి రావాలి. మిగిలిన ఐదు మ్యాచ్ లనూ గెలవాల్సి ఉంటుంది.చెన్నై సూపర్ కింగ్స్ జట్టుపై గెలుపు అనంతరం? హైదరాబాద్ ప్లేయర్లు చేసిన రచ్చ అంతా ఇంతా కాదు. చెన్నై సూపర్ కింగ్స్ జట్టుపై 12 సంవత్సరాల తర్వాత వాళ్ల సొంత గడ్డపై విజయం సాధించిన నేపథ్యంలో? సన్రైజర్స్ హైదరాబాద్ ప్లేయర్లు చిల్ అవుతున్నారు. చెన్నై నుంచి నేరుగా మాల్దీవులకు వెళ్లిపోయారు హైదరాబాద్ ప్లేయర్లు. అక్కడ ప్రస్తుతం ఎంజాయ్ చేస్తున్నారు. పార్టీలు అలాగే పబ్బులు అంటూ? తెగ తిరుగుతున్నారు సన్రైజర్స్ హైదరాబాద్ ప్లేయర్లు. తమ కుటుంబ సభ్యులను కూడా మాల్దీవుల ట్రిప్పుకు తీసుకువెళ్లారు. దీనికి సంబంధించిన ఫోటోలు అలాగే వీడియోలు వైరల్ గా మారాయిప్లే ఆఫ్ రేసులో నిలవాలంటే మిగిలిన ఐదు మ్యాచ్లు కచ్చితంగా గెలవాల్సిందే. దీని కోసం ప్రాక్టీస్ లో చెమటోడ్చాల్సిందే. కానీ సీజన్ మధ్యలో ఆరెంజ్ ఆర్మీ మాత్రం మాల్దీవులకు వెకేషన్ వెళ్ళడంపై దారుణంగా విమర్శలు వస్తున్నాయి. అసలు కావ్య పాపా వాళ్ళని అక్కడికి ఇలా పంపించింది.. ఆమెకు తెలియకుండానే హైదరాబాద్ ప్లేయర్లు మాల్దీవులకు వెళ్లిపోయారా.. అనే ప్రశ్న కూడా వేధిస్తోంది. వాస్తవానికి.. హైదరాబాద్ జట్టుకు కాస్త రిలీఫ్ ఇచ్చేందుకే సన్రైజర్స్ హైదరాబాద్ ఓనర్ కావ్య పాప ఈ నిర్ణయం తీసుకుందని సమాచారం. వాళ్లు రిలాక్స్ గా ఉంటే తర్వాత మ్యాచ్ లో దూకుడుగా ఆడతారనే ఉద్దేశంలోనే మాల్దీవులకు పించినట్లు తెలుస్తోంది. ఆమె చెన్నైలోనే ఉంటూ వాళ్లను పంపించింది. తర్వాతి మ్యాచ్ బెంగళూరు తో జరగనున్న నేపథ్యంలో? ఈ టూర్ ప్లాన్ చేసిందని జట్టు వర్గాలు తెలిపాయి. ఈ టూర్ వెళ్లిన తర్వాత ఐదు మ్యాచ్లకు 5 గెలవాల్సిందేనని కండిషన్ కూడా పెట్టారని వార్తలు వినిపిస్తున్నాయి. దీంతో మాల్దీవుల్లో ఫుల్లుగా రిలాక్స్ వచ్చి గ్రౌండ్ లో దుమ్మురేపేందుకు ఎస్ఆర్ హెచ్ టీమ్ రెడీ అవుతోంది.

# పెండింగ్ సాదా బైనామా దరఖాస్తులకు భూభారతి పరిష్కారం

సిద్దిపేట: పెండింగ్ సాదా బైనామా దరఖాస్తులకు భూ భారతి తో పరిష్కారం అవుతాయని జిల్లా కలెక్టర్ ఎం మను చౌదరి అన్నారు. సోమవారం గజ్వేల్ పట్టణంలోని ఐఓసి లోని మీటింగ్ హాల్ లో గజ్వేల్ మండల రైతులు, ప్రజా ప్రతినిధులతో భూ భారతి చట్టం అవగాహన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ జిల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్ తో కలిసి పాల్గొన్నారు.ముందుగా భూ భారతి చట్టం లోని వివిధ అంశాలను జిల్లా అదనపు కలెక్టర్ రైతులకు, ప్రజలకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ. భూ సమస్యలు ఎదుర్కున్న విషయాలను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం మేధావులు, ప్రజలు, ఇతలరులందరితో చర్చించి సలహాలు, సూచనలు స్వీకరించి 14 ఏప్రిల్ 2025 నాడు ఈ భూ భారతి చట్టం అమలులోకి తెచ్చింది. పెండింగ్ లో ఉన్న సాదా బైనామా పరిష్కారం కోసం భూ భారతి చట్టంలో ప్రభుత్వం అవకాశం కల్పించిందని అన్నారు.రెవెన్యూ వ్యవస్థను బలోపేతం చేసేందుకు ప్రతి గ్రామంలో గ్రామ పరిపాలన అధికారులను నియమించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు. మనిషికి ఆధార్ కార్డు లాగా భూమికి భూదార్ సంఖ్య కేటాయింపు ప్రణాళిక చేస్తుందని, దీని ద్వారా భూ ఆక్రమణలకు చెక్ పెట్టవచ్చని అన్నారు. భూ భారతి చట్టం పై అవగాహన కల్పించేలా కర పత్రాలను పంపిణీ చేశామని, ప్రజలు వీటిని గమనించాలని ఏమైనా సందేహాలు ఉంటే తీర్చడానికి అధికారులు ఎప్పుడూ సిద్ధంగా ఉంటారని అన్నారు. భూ సమస్యలపై అధికారులు అందించిన ఆర్డర్ల పై భూ భారతి చట్టం ప్రకారం అప్పీల్ చేసుకునే అవకాశం ఉందని, రెవెన్యూ డివిజన్ అధికారి నిర్ణయం పై కలెక్టర్ వద్ద, కలెక్టర్ నిర్ణయం పై భూమి ట్రిబ్యునల్ వద్ద అపీల్ చేసుకోవచ్చని, గతంలో ధరణి వ్యవస్థ ఉన్నప్పుడు ఏదైనా అభ్యంతరాలు ఉంటే సివిల్ కోర్టుకు మాత్రమే వెళ్లాల్సి ఉండేదని, నేడు ఆ అవసరం లేకుండా అప్పీల్ వ్యవస్థకు అవకాశం కల్పించిందని అన్నారు.

# గొర్రెల మందపై దాడి.. ఒకరికి కత్తిపోట్లు

హయత్ నగర్

హయత్ నగర్ కొహెడలో దొంగలె బీభత్సం సృష్టించారు. గొర్ల మందకు కావాలి ఉన్న ఇద్దరిపై కత్తులతో దాడి చేసి 30 గొర్లను దుండగులు ఎత్తుకెళ్లారు. కుషాయిగూడ పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తున్న నవీన్ అనే కానిస్టేబుల్ కు కత్తి పోట్లు పడ్డాయి. తండ్రికి అనారోగ్యం కారణంగా గొర్రెల మందకాడికి కావాలి గా కానిస్టేబుల్ నవీన్ వెళ్లాడు. ...

# రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

కుత్బుల్లపూర్

పెట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధి,దూలపల్లి లో సోమవారం తెల్లవారుజామున రోడ్డు ప్రమాదం జరిగింది. ద్విచక్ర వాహనంపై వెళ్తున్న అనిల్(30)వ్యక్తిని గుర్తు తెలియని వాహనం ఢీ కొట్టింది. దాంతో అనిల్ సంఘటన స్థలంలోనే మృతి చెందాడు. పెట్ బషీరాబాద్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# డబుల్ బెడ్ రూమ్ నివాసాలలో పోలీసులు తనిఖీలు

సికింద్రాబాద్

మారేడ్ పల్లి పిఎస్ ఎదురుగా ఉన్న ప్రభుత్వ డబుల్ బెడ్ రూమ్ నివాసాల వద్ద పోలీసులు భారీగా మోహరించారు. ఇంటింటికి వెళ్లి తనిఖీలు నిర్వహించారు. అక్రమంగా ప్రభుత్వ డబుల్ బెడ్ రూమ్స్ ఇళ్లలోకి చొరపడ్డారని రెవెన్యూ శాఖ అధికారులు పోలీసు విభాగం అధికారులు సెర్చ్ నిర్వహించారు.

# 45 రోజుల పాటు విఐపి బ్రేక్ దర్శనాలు రద్దు చేసిన టీటీడీ

తిరుమల

వేసవి సెలవులు ప్రారంభం అయిన నేపథ్యంలో టీటీడీ కీలక నిర్ణయం తీసుకుంది. 45 రోజులపాటు విఐపి బ్రేక్ దర్శనాలు రద్దు చేసింది. మే 1వ తేదీ నుంచి జూన్ 15 వ తేదీ వరకు ప్రజా ప్రతినిధుల, ఇతర ప్రముఖుల సిఫార్సులపై జారీ చేసే బ్రేక్ దర్శనాలు రద్దు చేసింది. ప్రొటోకాల్ పరిధిలో ఉన్న ప్రముఖులు స్వయంగా వస్తే బ్రేక్ దర్శన సదుపాయం కల్పించనుంది. మే 1వ తేదీ నుంచి ఉదయం 6 గంటలకు విఐపి బ్రేక్ ను ప్రయోగాత్మకంగా ప్రారంభించనుంది.

# లోకాయుక్త, ఉప లోకాయుక్త ప్రమాణస్వీకారం

హైదరాబాద్

రాజ్ భవన్ లో సోమవారం ఉదయం తెలంగాణ లోకాయుక్త, ఉప లోకాయుక్త ప్రమాణస్వీకార కార్యక్రమం జరిగింది. లోకాయుక్తగా జస్టిస్ ఎ.రాజశేఖర్రెడ్డి, ఉప లోకాయుక్తగా బీఎస్ జగ్జీవన్ కుమార్ ప్రమాణస్వీకారం చేసారు. ఈ కార్యక్రమానికి హాజరైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, శాసన మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి,శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, ప్రభుత్వ సలహాదారులు కే. కేశవరావు, షబ్బీర్ అలీ, వేం నరేందర్ రెడ్డి, ఉన్నతాధికారులు హాజరయ్యారు..

# పేదల ఇంటి స్థలాల్లో డాన్ ఆకృత్యాలు

బద్వేలు

బద్వేలు మున్సిపాలిటీ పరిధిలో లేడీ డాన్ ఆకృత్యాలు ఇటీవల మరింత పెరిగిపోయాయి నకిలీ ఇంటి పట్టాలు నకిలీ అనుబంధ పత్రాలునకిలీ వాస్తవ సర్టిఫికెట్లు తయారు చేయించి అసలు హక్కుదారుల పై జులూమ్ చేస్తున్నారు అధికార పార్టీ అండతో డాన్ ఇటీవల మరింత రెచ్చిపోతున్నారు బద్వేల్ మండలంలోని ఒక గ్రామానికి చెందిన ఆ డాన్ ఎవరు అనేది అందరికీ తెలిసిన బహిరంగ రహస్యమే. బద్వేలుపట్టణంలోని పలు సర్వే నెంబర్లలో ఈ లేడీ డాన్‌నకిలీ ఇంటి పట్టాలు నకిలీ అనుబంధ పత్రాలునకిలీ వాస్తవ పత్రాలు తయారు చేయించి హక్కుదారులపై ప్రతాపం చూపుతున్నారు ఈ విషయం సంబంధిత అధికారులకు బాగా తెలుసు ముఖ్యంగా బద్వేల్ పట్టణం నోబుల్ స్కూల్ సమీపంలోని 1779-1 సర్వే నెంబర్లు తాజాగా నకిలీ అనుబంధ పత్రం నకిలీ వాస్తవ సర్టిఫికెట్ పుట్టుకు వచ్చింది 62 ప్లాట్ నెంబర్ పేరుతో నకిలీ అనుబంధ పత్రం నకిలీ వాస్తవ సర్టిఫికెట్ పుట్టించారు ఈ ప్రాంతంలో మూడు సెంట్లు 30 లక్షల రూపాయలు పైగా విలువ చేస్తుంది విలువైన ఇంటి స్థలాలపై నకిలీ ఇంటి పట్టాలు నకిలీ అనుబంధ పత్రాలు నకిలీ వాస్తవ పత్రాలు తయారు చేస్తున్నారు ఇదంతా లేడీ డాన్ ఘనత అని చెప్పాలి ముఖ్యంగా కొన్ని సంవత్సరాల క్రితం పదవి విరమణ చేసిన బద్వేలు మండల తాసిల్దార్ పేరుతో వీటిని పుట్టించడం విశేషం. 62 ప్లాట్ నెంబర్ సంబంధించి 24-6-2010 లో అనుబంధ పత్రం ఒక మహిళ పేరుతో ఇచ్చినట్లు తయారు చేయించారు 2020 లో వాస్తవ సర్టిఫికెట్ ఇచ్చినట్లు మరో నకిలీ సర్టిఫికెట్ తయారు చేశారు విశేషం ఏమంటే నకిలీ వాస్తవ సర్టిఫికెట్ ఇచ్చినట్లు సంతకం చేసిన బద్వేలు మండల తాసిల్దార్ పది సంవత్సరాల క్రితమే పదవి విరమణ చేశారు ఆ తాసిల్దార్ సంతకంతో నకిలీ అనుబంధ పత్రము వాస్తవ సర్టిఫికెట్ పుట్టుకు రావడం ఇప్పుడు ప్రాధాన్యత సంతరించుకుంది

ఇలాంటి నకిలీ అనుబంధ పత్రాలు నకిలీ వాస్తవ సర్టిఫికెట్లు ఎన్నో ఉన్నాయి

# మైనంపల్లి వ్యాఖ్యలతో రాజకీయ రగడ!

హైదరాబాద్, ఏప్రిల్ 26

తెలంగాణ రాజకీయ వేదిక మరోసారి ఉత్కంఠకు కేంద్రబిందువైంది. భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) అధినేత కె.చంద్రశేఖర్ రావు (కేసీఆర్) వరంగల్‌లో నిర్వహించబోయే సభ కాంగ్రెస్ నాయకులలో ఆందోళన రేకెత్తిస్తోంది. కేసీఆర్ ఏం మాట్లాడతారు, ఎలాంటి రాజకీయ వ్యూహాలను ప్రకటిస్తారనే టెన్షన్ కాంగ్రెస్ శిబిరంలో స్పష్టంగా కనిపిస్తోంది. ఈ నేపథ్యంలో, బీఆర్ఎస్ నాయకుడు హరీశ్ రావు, 'వచ్చే ఎన్నికల్లో అధికారం బీఆర్ఎస్‌దే' అని ధీమా వ్యక్తం చేస్తూ కాంగ్రెస్‌ను సవాల్ చేశారు. అదే సమయంలో, మెదక్ కాంగ్రెస్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్, 'కేసీఆర్ అందరి నెత్తిమీద రూ.2 లక్షల అప్పు చేసి ఎత్తుకొని వెళ్లిపోయాడు' అని వివాదాస్పద వ్యాఖ్య చేసి, రాజకీయ చర్చలను మరింత రసవత్తరం చేశారు.బీఆర్ఎస్ 25వ వార్షికోత్సవ సందర్భంగా వరంగల్‌లో నిర్వహించబోయే కేసీఆర్ సభ తెలంగాణ రాజకీయాల్లో కీలక ఘట్టంగా మారింది. కేసీఆర్ తన ప్రసంగంలో కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను లేవనెత్తి, కొత్త హామీలతో ప్రజలను ఆకర్షించే అవకాశం ఉందని రాజకీయ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి తర్వాత కేసీఆర్ మౌనం వీడి, సభల ద్వారా ప్రజల్లోకి వెళ్తుండటం కాంగ్రెస్ నాయకులను కలవరపెడుతోంది. కేసీఆర్ గతంలో తన వాగ్ధాటితో ప్రజలను సమర్థవంతంగా ఆకర్షించిన చరిత్ర ఉంది.ఈ సభలో కాంగ్రెస్ హామీలైన ఆరు గ్యారంటీల అమలులో జాప్యం, రైతు రుణమాఫీ వైఫల్యం, మూసీ రివర్‌ఫ్రంట్ ప్రాజెక్ట్‌పై విమర్శలను కేసీఆర్ ప్రధాన అస్త్రాలుగా ఉపయోగించవచ్చు. బీఆర్ఎస్ నాయకులు ఈ సభను బోనాలు, బతుకమ్మ వంటి సాంస్కృతిక ఉత్సవాలతో పోల్చుతూ, ప్రజలు భారీగా హాజరవుతారని ధీమా వ్యక్తం చేస్తున్నారు.మెదక్ కాంగ్రెస్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్, కేసీఆర్‌పై తీవ్ర విమర్శలు చేస్తూ, 'కేసీఆర్ అందరి నెత్తిమీద 2 లక్షల అప్పు చేసి ఎత్తుకొని వెళ్లిపోయాడు' అని వ్యాఖ్యానించారు. ఈ వ్యాఖ్య రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశమైంది. కేసీఆర్ పాలనలో తెలంగాణ రాష్ట్ర ఆర్థిక భారం గురించి సూచిస్తూ చేసినట్లు తెలుస్తోంది. కాంగ్రెస్ నాయకులు బీఆర్ఎస్ పాలనలో రాష్ట్ర అప్పు 2014లో 75,577 కోట్ల నుంచి?2023 నాటికి 7 లక్షల కోట్లకు పెరిగిందని ఆరోపిస్తున్నారు.మైనంపల్లి వ్యాఖ్యలను బీఆర్ఎస్ తీవ్రంగా ఖండించింది. మెదక్ జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షురాలు పద్మ దేవేందర్ రెడ్డి మైనంపల్లి వ్యాఖ్యలపై పోలీసులు కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. మైనంపల్లి వ్యాఖ్యలను సోషల్ మీడియాలో ఖండిస్తూ పోస్ట్ చేసిన బీఆర్ఎస్ సోషల్ మీడియా కార్యకర్త మ్యాకల నర్సింగ్‌రావుపై పోలీసులు దాడి చేసినట్లు ఆరోపణలు వచ్చాయి, దీనిపై కేటీఆర్ స్పందించి నర్సింగ్ రావుకు అండగా నిలిచారు.మరోవైపు సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు కాంగ్రెస్ నాయకులను ఉద్దేశించి, 'టెన్షన్ పడవద్దు, వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ అధికారంలోకి వస్తుంది' అని ధీమా వ్యక్తం చేశారు. ఈ వ్యాఖ్యలు బీఆర్ఎస్ క్యాడర్‌లో ఉత్సాహాన్ని నింపాయి. హరీశ్ వ్యాఖ్యలు కాంగ్రెస్‌పై రాజకీయ ఒత్తిడిని పెంచుతూ, బీఆర్ఎస్ ఇంకా రాజకీయంగా బలంగా ఉందని సందేశం ఇస్తున్నాయి.కేసీఆర్ సభ ద్వారా బీఆర్ఎస్ కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తిచూపే అవకాశం ఉందని రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి.ఆరు గ్యారంటీల విమర్శ: కాంగ్రెస్ హామీ ఇచ్చిన ఆరు గ్యారంటీల అమలులో జాప్యం, రైతు రుణమాఫీలో వైఫల్యాలను బీఆర్ఎస్ ప్రధాన ఆయుధంగా ఉపయోగించనుంది.కేసీఆర్ వరంగల్ సభ తెలంగాణ రాజకీయాల్లో కొత్త రణరంగానికి నాంది పలకనుంది. మైనంపల్లి రోహిత్ వివాదాస్పద వ్యాఖ్యలు బీఆర్ఎస్ మరియు కాంగ్రెస్ మధ్య ఉద్రిక్తతలను మరింత పెంచాయి. హరీశ్‌రావు ధీమా, కేటీఆర్ సామాజిక మాధ్యమ వ్యూహం, కేసీఆర్ రాజకీయ అనుభవంతో బీఆర్ఎస్ అధికార పీఠం వైపు అడుగులు వేస్తోంది. అదే సమయంలో, కాంగ్రెస్ ఈ సవాళ్లను ఎదుర్కోవడానికి కొత్త వ్యూహాలను రూపొందించాల్సి ఉంది. కేసీఆర్ సభ ఒక రాజకీయ సందేశం మాత్రమే కాదు, తెలంగాణ ప్రజలకు బీఆర్ఎస్ ఇచ్చే భరోసా మరియు కాంగ్రెస్‌కు హెచ్చరిక కూడా. రాబోయే రోజుల్లో ఈ రాజకీయ చర్చలు ఎలాంటి మలుపు తీసుకుంటాయో చూడాలి

# ప్రతి భూ కమతానికి భూధార్ కార్డు. కలెక్టర్ రాహుల్ శర్మ

జయశంకర్ భూపాలపల్లి

భూ భారతి చట్టంతో భూ దార్ కార్డులు జారీ జరుగుతుందని, భూముల వివరాలు సమగ్రంగా నమోదు చేయబడతాయని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. సోమవారం మహాదేవపూర్ మండల కేంద్రంలోని రైతు వేదికలో నిర్వహించిన భూ భారతి నూతన రెవెన్యూ చట్టం అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా భూ భారతి నూతన రెవెన్యూ చట్టం ... ధరణి చట్టంలోని వ్యత్యాసాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సందర్భంగా ప్రజలను ఉద్దేశించి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ భూ సమస్యలు పరిష్కారానికి అవసరమైన ధరణి స్థానంలో నూతన చట్టం తెచ్చేందుకు. ప్రభుత్వం అన్ని జిల్లాలలో రైతులు, మేధావులు, ప్రజల సలహాలు, సూచనలు పరిగణనలోకి తీసుకుని పటిష్టమైన చట్టాన్ని అమల్లోకి తెచ్చినట్లు తెలిపారు. భూ భారతి చట్టం ద్వారా భూముల సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందన్నారు. ఈ చట్టం చేసేముందు ప్రభుత్వం రైతుల కష్టం గురించి ఆలోచించి ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేసి వివిధ రాష్ట్రాల్లో అమలులో ఉన్న చట్టాలను కూలంకషంగా అధ్యయనం చేసి ఈ నెల 14వ తేదీన అమల్లోకి తెచ్చినట్లు తెలిపారు.

చట్టంపై ప్రజలకు అవగాహన కల్పనకు రాష్ట్ర వ్యాప్తంగా 4 జిల్లాలలో 4 మండలాలను పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసి ప్రజల నుండి సలహాలు, సూచనలు స్వీకరిస్తున్నట్లు తెలిపారు. అలాగే మన జిల్లాలోని 12 మండలాల్లో భూ భారతి చట్టం అవగహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

# ఇద్దరు అమ్మాయిలతో...

అదిలాబాద్, ఏప్రిల్ 28

కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లాలో ఒకే మండపంలో ఇద్దరమ్మాయిలను ఓ యువకుడు పెళ్లి చేసుకున్నాడు. ఈ పెళ్లి అందరినీ ఆశ్చర్యానికి గురిచేస్తోంది. గత మార్చి నెల 27న లింగాపూర్ మండలంలోని ఘుంనూర్ గ్రామానికీ చెందిన సిడాం సూర్యదేవ్, జలకర్ దేవి, లాల్ దేవి అనే ఇద్దరమ్మాయిలను ఒకే మండపంలో పెళ్లి చేసుకోవడం తెలిసిందే. పెద్దల సమక్షంలో వీరి వివాహ వేడుక ఘనంగా జరిగింది. ఆ మధ్య ఏపీలోని సత్యసాయి జిల్లాలోనూ కర్ణాటకకు చెందిన ఇద్దరు అమ్మాయిలతో వివాహానికి యువకుడు సిద్ధం కాగా పోలీసులు షాకిచ్చారు. వెడ్డింగ్ కార్డు వైరల్ కావడంతో వివరాలు ఆరాతీసిన పోలీసులకు అమ్మాయిలు మైనర్లు అని తెలియడంతో ఆ పెళ్లిని ఆపివేశారు.తాజాగా ఇలాంటి వివాహమే కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లాలో మరోసారి జరగడం అందరినీ ఆశ్చర్యానికి గురిచేస్తోంది. కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా జైనూర్ మండలంలోని అడ్డేసరా గ్రామానికి చెందిన ఆత్రం ఛత్రుషవ్ అనే యువకుడు జంగుబాయి, సోన్ దేవీ అనే ఇద్దరు యువతులను ప్రేమించాడు. వారి కుటుంబ సభ్యులను ఒప్పించి తాజాగా ఇద్దరిని ఒకే మండపంలో పెళ్లి చేసుకున్నాడు. ఆదివాసి సాంప్రదాయాలతో డోలు, సన్నాయి వాయిద్యాల నడుమ తమ ఆచార వ్యవహారాలతో ఈ వివాహ వేడుక ఘనంగా జరిగింది.గత నెల 27న ఇద్దరమ్మాయిలను ఓ యువకుడు ఒకే మండపంలో వివాహం చేసుకోగా... నేడు తాజాగా మరోసారి జిల్లాలో ఇలాంటి వివాహమే జరగడం అందరిని ఆశ్చర్యానికి గురిచేస్తుంది. దీనికి సంబంధించిన వీడియో ప్రస్తుతం నెట్టింట వైరల్ అవుతోంది. ఆ యువకుడు ఇద్దరమ్మాయిలను బాగా చూసుకుంటానని, వారితో ఇక్కడే క్షేమంగా కాపురం కొనసాగిస్తానని పెద్దల సమక్షంలో వివాహం చేసుకున్నాడు.గ్రామ పెద్దలు, కుటుంబ సభ్యులు వీరి వివాహంలో వారికి తమ సాంప్రదాయ ఆచారాలతో కూడిన పెళ్లి వేడుక కార్యక్రమాలు నిర్వహించి, దూప దీప నైవేద్యం తమ సాంప్రదాయ దేవుళ్లకు సమర్పించి వివాహాన్ని జరుపుకున్నారు. ఈ వివాహ వేడుకకు వచ్చిన కుటుంబ సభ్యులు బంధుమిత్రులు ఈ నూతన వధూవరులను ఆశీర్వదించారు. జిల్లాలో రెండోసారి ఇలాంటి వివాహం చూసి జిల్లా ప్రజలు ఆశ్చర్యానికి గురవుతున్నారు.

# కొండల్లో, గుట్టల్లో జల్లెడ పడుతున్నారు

వరంగల్ , ఏప్రిల్ 28

కర్రెగుట్టల్లో భద్రతా దళాల కూంబింగ్ ఆరో రోజూ కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో కొత్త కొత్త విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. తాజాగా జవాన్లు భారీ సొరంగాన్ని గుర్తించారు. మావోయిస్టులు ఇన్నాళ్లు ఇక్కడే తలదాచుకున్నట్టు అనుమానిస్తున్నారు. హిడ్మా తప్పించుకున్నట్టు ప్రచారం జరుగుతోంది. వివరాలు ఇప్పుడు తెలుసుకుందాం.ఛత్తీస్‌గఢ్-తెలంగాణ సరిహద్దులోని కర్రెగుట్టల్లో ఆరో రోజూ కూంబింగ్ కొనసాగుతోంది. మావోయిస్టుల కోసం బ్లాక్ హిల్స్ అడవుల్లో ముమ్మరంగా గాలింపు చేపట్టారు. ఈ గుట్టలను అన్నివైపుల నుంచి భద్రతా బలగాలు చుట్టుముట్టారు. ఈ నేపథ్యంలో కొత్త విషయం వెలుగులోకి వచ్చింది. భద్రతా బలగాలు భారీ సొరంగాన్ని గుర్తించాయి. దాదాపు వెయ్యి మంది వరకు తలదాచుకునేందుకు వీలుగా దీని నిర్మాణం ఉందిగుట్టలో పెద్ద మైదానంతో విశాలంగా ఉన్న సొరంగాన్ని జవాన్లు గుర్తించారు. ఇందులో నీటి వసతి, ఇతర సౌకర్యాలున్నట్లు తెలుస్తోంది. కొన్ని నెలల పాటు మావోయిస్టులు ఈ సొరంగంలోనే ఉన్నట్లు భద్రతా బలగాలు అనుమానిస్తున్నాయి. అటు ఈ గుట్టల్లో పెద్ద సంఖ్యలో ఉన్న మావోయిస్టులు కూడా డీహైడ్రేషన్‌కు గురయ్యారని, వారి పరిస్థితి విషమంగా మారుతోందని భద్రతా బలగాలు అనుమానిస్తున్నాయి.నిరంతరం జరుగుతున్న ఈ ఆపరేషన్ కారణంగా.. మావోయిస్టులు ఆహారం కోసం ఇబ్బందులు పడుతూ ఉండొచ్చని భద్రతా బలగాలు భావిస్తున్నాయి. మావోయిస్టులు ప్రస్తుతం దాక్కున్న అన్ని కొండలను చుట్టుముట్టే వరకు.. ఈ ఆపరేషన్ కొనసాగించాలని భద్రతా బలగాలు భావిస్తున్నాయి. ములుగు జిల్లా వెంకటాపురం సరిహద్దును కేంద్రంగా చేసుకొని ఛత్తీస్‌గఢ్‌లోని కొత్తపల్లి మొదలుకొని భీమారంపాడు, కస్తూరిపాడు, చినఉట్లపల్లి, పెదఉట్లపల్లి, పూజారికాంకేర్, గుంజపర్తి, నంబి, ఎలిమిడి, నడిపల్లి, గల్గంలో ప్రధానంగా ఆపరేషన్ కొనసాగుతోంది.ఎంతో కష్టపడి కొంతమేరకు ఎక్కగలిగిన బలగాలు.. మావోయిస్టులు తలదాచుకున్నట్లు భావిస్తున్న సొరంగాన్ని గుర్తించాయి. ఇప్పటి వరకు ముగ్గురు మహిళా మావోయిస్టుల మృతదేహాలను, ఆయుధాలను, పెద్దఎత్తున పేలుడు సామాగ్రిని స్వాధీనం చేసుకున్నామని పోలీసు ఉన్నతాధికారులు వెల్లడించారు. ఈ నేపథ్యంలోనే శనివారం భారీ సంఖ్యలో మావోయిస్టులు మృతిచెందినట్లుగా ప్రచారం జరిగింది. కానీ అధికారిక ప్రకటన వెలువడలేదు.మరోవైపు కర్రిగుట్టల నుంచి మోస్ట్ వాంటెడ్ హిడ్మా సహా.. మావోయిస్టు దళాలు తప్పించుకున్నట్టు తెలుస్తోంది. భద్రతా బలగాల రాకను పసిగట్టి మకాం మార్చినట్లు సమాచారం. ఈ ఆపరేషన్‌లో జరిగిన ఎన్‌కౌంటర్‌లో ముగ్గురు మహిళా మావోయిస్టులు తప్ప మరెవరూ చనిపోలేదని.. పోలీసు వర్గాల ద్వారా తెలిసింది. ఎండలు మండుతున్న వేళ ఆపరేషన్ చేపట్టిన బలగాలు కూడా నీరసించిపోతున్నాయి. రోజుల తరబడి నడకతో 100 మందికి పైగానే జవాన్లు వడదెబ్బ, డీహైడ్రేషన్‌కు గురయ్యారని తెలుస్తోంది.

ములుగు జిల్లా వెంకటాపురం సరిహద్దును కేంద్రంగా చేసుకొని.. ఛత్తీస్‌గఢ్‌లోని కొత్తపల్లి మొదలుకొని భీమారంపాడు, కస్తూరిపాడు, చినఉట్లపల్లి, పెదఉట్లపల్లి, పూజారికాంకేర్, గుంజపర్తి, నంబి, ఎలిమిడి, నడిపల్లి, గల్గంలో ప్రధానంగా ఆపరేషన్ కొనసాగుతోంది.రుద్రారం వరకు 90 కిలోమీటర్ల పొడవున ఉన్న కర్రెగుట్టలను తమ అధీనంలోకి తెచ్చుకునేందుకు.. బలగాలు తీవ్రంగా ప్రయత్నిస్తున్నాయి. దట్టమైన అడవులను జల్లెడ పడుతూ కొండలపైకి చేరుకునే ప్రయత్నం చేస్తున్నాయి.భద్రతా బలగాలు అతి కష్టం మీద శనివారం సాయంత్రం కొంతమేరకు గుట్టలపైకి ఎక్కగలిగాయి. మావోయిస్టులు తలదాచుకున్నట్లు భావిస్తున్న సొరంగాన్ని గుర్తించాయి.ఈ ప్రాంతంలో ఆపరేషన్ ప్రారంభించిన తర్వాత.. ఇప్పటి వరకు ముగ్గురు మహిళా మావోయిస్టుల మృతదేహాలను, ఆయుధాలను, పెద్దఎత్తున పేలుడు సామాగ్రిని స్వాధీనం చేసుకున్నామని పోలీసులు చెబుతున్నారు.కూంబింగ్ జరుగుతుండగా.. శనివారం భారీ సంఖ్యలో మావోయిస్టులు మృతిచెందినట్లుగా ప్రచారం జరిగింది. కానీ.. ఇటు తెలంగాణ, అటు ఛత్తీస్‌గఢ్ పోలీస్ ఉన్నతాధికారులు నిర్ధారించలేదు.కర్రెగుట్టల అభయారణ్యంలో ఫార్వర్డ్ ఆపరేటింగ్ బేస్‌ల ఏర్పాటు వేగంగా సాగుతున్నట్లు తెలుస్తోంది. నక్సల్స్‌కు కంచుకోటగా ఉన్న అబూజ్‌మడ్‌ను వీటితోనే ఛిన్నాభిన్నం చేశారు. అదే తరహాలో ఇక్కడా ఎఫ్ఓబీలు నెలకొల్పి మావోయిస్టులను నిలువరించాలని ప్రణాళిక రూపొందించినట్లు తెలుస్తోంది.బ్లాక్ హిల్స్ సమీపంలో ఇప్పటికే ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలోని బీమారంపాడు, పూజారికాంకేర్, నంబి, గల్గం, తెలంగాణలోని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పూసుగుప్పలో బేస్ క్యాంపులు కొనసాగుతున్నాయి.ప్రస్తుతం కర్రెగుట్టల కు అనుబంధంగా ఉన్న పాముమూరు, తడపల, పెనుగోలు ప్రాంతాల్లో వాటి ఏర్పాటు ప్రక్రియ ముమ్మరంగా కొనసాగుతున్నట్లు సమాచారం. ఈ క్యాంపుల్లో దాని పరిధికి అనుగుణంగా 500 నుంచి 1000 మంది జవాన్లతో భద్రతా చర్యలు తీసుకుంటున్నట్లు తెలుస్తోంది. ఈ ఆపరేషన్‌లో.రక్షణ దళానికి చెందిన అత్యాధునిక హెలికాప్టర్లు కీలక భూమిక పోషిస్తున్నాయి. నిత్యం గుట్టలపై చక్కర్లు కొడుతున్నాయి. మావోయిస్టులు బంకర్లలో దాక్కున్నారన్న అనుమానంతో వారిని బయటకు రప్పించేందుకు పెద్దఎత్తున బ్యారెల్ గ్రెనేడ్ లాంచర్‌లను వినియోగిస్తున్నట్లు సమచారం.డజన్ల సంఖ్యలో అధునాతన డ్రోన్లతో బ్లాక్ హిల్స్‌ను నిశితంగా పరిశీస్తున్నారు. ఈ ఆపరేషన్ మరో వారంపాటు కొనసాగనున్నట్లు తెలుస్తోంది. బలగాలకు అందుకు సరిపడా సామాగ్రిని సిద్ధం చేసి పంపారు. ఈ ఆపరేషన్‌తో సమీప గిరిజన గ్రామాలు వణికిపోతున్నాయి.

# వేగవంతంగా ఇందిరమ్మ ఇళ్లు

హైదరాబాద్, ఏప్రిల్ 26

ఇందిరమ్మ ఇండ్ల పథకంలో భాగంగా రెండో దఫా గృహాల నిర్మాణాల కోసం లబ్ధిదారులను గుర్తించే ప్రక్రియ వేగంగా సాగుతోంది. ఓవైపు పైలెట్ గ్రామాల్లో పునాది స్థాయి దాటిన ఇళ్లకు లక్ష రూపాయల చొప్పున ఆర్థిక సాయం లబ్ధిదారుల ఖాతాల్లో జమచేసిన సర్కారు.. మిగిలిన ప్రాంతాల్లోనూ నిర్మాణ పనులు ప్రారంభించేలా చర్యలు చేపడుతోంది.ఇందిరమ్మ ఇండ్ల పథకానికి సంబంధించి ఇప్పటికే పైలెట్ గ్రామాల్లో ఇప్పటికే నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి. మిగతా గ్రామాల్లో అర్హులను గుర్తించేందుకు సర్వే బృందాలు రంగంలోకి దిగాయి. ఒక్కో మండలాన్ని జిల్లా స్థాయి అధికారి పర్యవేక్షిస్తున్నారు. ప్రతి గ్రామంలో.. గెజిటెడ్ స్థాయి అధికారి సుమారు 200 దరఖాస్తులను సర్వే చేస్తున్నారు. దీనికి సంబంధించిన ముఖ్యమైన 10 అంశాలు ఇలా ఉన్నాయిరెండో దఫా ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపునకు సంబంధించి అర్హతలు ఏంటి, జాబితాలో అనర్హులు ఎంతమంది ఉన్నారో సర్వే ద్వారా తేల్చనున్నారు..దరఖాస్తుదారు వృత్తి, ప్రస్తుత ఇంటి స్థితిగతులు, ఇంటి నిర్మాణానికి సొంత జాగా ఉందా.. ఒకవేళ స్థలం ఉన్నా దానికి సంబంధించిన పట్టా, రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్ ఉన్నాయా పరిశీలిస్తున్నారు.గ్రామీణ ప్రాంతాల్లో అయితే దరఖాస్తు చేసుకున్న వారి ఆదాయం నెలకు రూ.15,000, పురపాలికలు, నగరాల్లో రూ.25,000లోపు ఉందా.. అంతకన్నా ఎక్కువ సంపాదిస్తున్నారా అనే వివరాలను జాబితాలో పొందుపరుస్తున్నారు.గ్రామాల్లో దరఖాస్తుదారు కుటుంబం స్థానికంగానే నివాసముంటుందా, నగరపాలిక/పురపాలికల్లో అయితే ఐదేళ్లుగా నివాసముంటున్నారా లేదా అనే సమాచారం సేకరిస్తున్నారు.ప్రభుత్వ నిబంధనల ప్రకారం లేనివారిని.. ఈ సర్వే ద్వారా అనర్హుల జాబితాలో చేర్చనున్నారు. క్షేత్రస్థాయిలో గెజిటెడ్ అధికారి సర్వే చేసి అర్హులుగా గుర్తించి ధ్రువీకరించిన వారికే రెండో దఫాలో ఇందిరమ్మ ఇళ్లు దక్కనున్నాయి.ప్రభుత్వం ప్రతి శాసనసభ నియోజకవర్గానికి 3,500 ఇళ్లను కేటాయించింది. తొలి దఫాలో భాగంగా ప్రతి మండలానికో గ్రామాన్ని పైలెట్ ప్రాజెక్టు కింద అధికారులు ఎంపిక చేసి అర్హులైన వారి ఇళ్ల నిర్మాణ పనులు ప్రారంభించారుప్రస్తుతం అధికారుల సర్వే పూర్తయ్యాక జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి ధ్రువీకరించిన దరఖాస్తుదారులకే.. ఇళ్లు దక్కనున్నాయి. ఈ నెల 30 వరకు అర్హతల పరిశీలన ప్రక్రియ పూర్తికానుంది. మే 2 వరకు లబ్ధిదారుల జాబితాను గ్రామ, పురపాలిక, నగరపాలిక కార్యాలయాల్లో ప్రదర్శిస్తారు.రెండో దఫా ఇందిరమ్మ ఇండ్ల కోసం అర్హులను గుర్తించే ప్రక్రియ సాగుతోంది. ఒక్కో గెజిటెడ్ అధికారి 150 నుంచి 200 దరఖాస్తులను సర్వే చేస్తున్నారు. ఈ ప్రక్రియ పూర్తయ్యాక జిల్లాలోని అర్హుల జాబితాను తొలుత కలెక్టర్‌కు అందజేస్తాం. అక్కడి నుంచి జిల్లా ఇన్‌ఛార్జి మంత్రికి చేరుతుంది. లబ్ధిదారుల తుది జాబితాలను ప్రదర్శించి ఇళ్లు మంజూరు చేస్తాం' అని అధికారులు చెబుతున్నారు.ఈ పథకం కింద అర్హులైన పేద కుటుంబాలకు ఇల్లు కట్టుకోవడానికి రూ.5 లక్షల ఆర్థిక సహాయం అందిస్తారు. ఇది పూర్తిగా సబ్సిడీ రూపంలో ఉంటుంది. ఇల్లు లేని వారికి ఉచితంగా స్థలం లేదా స్థలం ఉన్నవారికి ఇంటి నిర్మాణానికి ఆర్థిక సహాయం అందిస్తారు.ఇంటి నిర్మాణం పూర్తయిన దశలను బట్టి లబ్ధిదారుల బ్యాంకు ఖాతాకు నేరుగా నగదు బదిలీ చేస్తారు. సాధారణంగా నిధులు మూడు లేదా నాలుగు విడతలుగా విడుదల చేస్తారు. కొన్ని నివేదికల ప్రకారం.. ప్రతి సోమవారం ఇందిరమ్మ ఇండ్ల బిల్లులు చెల్లిస్తారని తెలుస్తోంది.

# తీన్మార్ మల్లన్న VS కేటీఆర్.. నకిలీ వీడియోల కేసులో హైకోర్టు నోటీసులు

హైదరాబాద్, ఏప్రిల్ 26

తెలంగాణ రాజకీయాల్లో మరోసారి వివాదం తలెత్తింది. కాంగ్రెస్ సస్పెండ్ చేసిన ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న అలియాస్ చింతపండు నవీన్‌కుమార్(నవనీత్ కౌర్ రావు) తనపై నకిలీ వీడియోలు సృష్టించి సోషల్ మీడియాలో విడుదల చేశారని ఆరోపిస్తూ భారత రాష్ట్ర సమితి నాయకులు కేటీ రామారావు (కేటీఆర్), జగదీశ్ రెడ్డిలపై కేసు నమోదు చేశారు. ఈ కేసును రద్దు చేయాలని కోరుతూ కేటీఆర్, జగదీశ్ రెడ్డి తెలంగాణ హైకోర్టును ఆశ్రయించారు. ఇరుపక్షాల వాదనలను పరిశీలించిన కోర్టు, తీన్మార్ మల్లన్నకు పూర్తి వివరాలతో కౌంటర్ అఫిడవిట్ దాఖలు చేయాలని నోటీసులు జారీ చేసింది. ఈ కేసు రాజకీయ, సామాజిక, మరియు చట్టపరమైన కోణాల నుంచి దృష్టిని ఆకర్షిస్తోంది.తీన్మార్ మల్లన్న, గతంలో జర్నలిస్ట్‌గా, ప్రస్తుతం కాంగ్రెస్ ఎమ్మెల్సీగా రాజకీయంగా చురుకుగా ఉన్నారు. ఆయన తన యూట్యూబ్ ఛానెల్, సోషల్ మీడియా ద్వారా ఆఖ నాయకులపై తీవ్ర విమర్శలు చేస్తూ ప్రజాదరణ పొందారు. 2024లో, తన వ్యక్తిగత, రాజకీయ ఇమేజ్‌ను దెబ్బతీసేందుకు నకిలీ వీడియోలు సృష్టించి సోషల్ మీడియాలో విడుదల చేశారని ఆరోపిస్తూ హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్‌లో కేటీఆర్, జగదీశ్ రెడ్డిపై ఫిర్యాదు చేశారు.ఈ నకిలీ వీడియోలు మల్లన్నను అనైతిక కార్యకలాపాలతో ముడిపెట్టేలా, అతని రాజకీయ విశ్వసనీయతను దెబ్బతీసేలా రూపొందించబడ్డాయని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ వీడియోలు వివిధ సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌లలో వైరల్ కావడంతో మల్లన్నకు గణనీయమైన నష్టం వాటిల్లిందని ఆయన వాదిస్తున్నారు.

చట్టపరమైన చర్య: ఈ ఫిర్యాదు భారతీయ దండనా స్మృతి (ఎఖఅ) సెక్షన్ 499 (పరువు నష్టం) మరియు ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ యాక్ట్, 2000 కింద నమోదైంది.

కేటీఆర్, జగదీశ్ రెడ్డి పిటిషన్

కేటీఆర్, జగదీశ్ రెడ్డి, ఆఖలో కీలక నాయకులుగా, ఈ ఆరోపణలను తప్పుడు, రాజకీయ ప్రేరేపితమైనవిగా తోసిపుచ్చారు. తాము ఈ నకిలీ వీడియోల సృష్టి లేదా విడుదలకు సంబంధం లేమని, మల్లన్న రాజకీయ కక్ష సాధింపు చర్యలో భాగంగా తమపై కేసు నమోదు చేశారని వాదించారు. ఈ కేసును కొట్టివేయాలని కోరుతూ వారు తెలంగాణ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు.

పిటిషన్ వాదనలు: మల్లన్న ఆరోపణలకు ఆధారాలు లేవని, ఈ కేసు వారి రాజకీయ ఇమేజ్‌ను దెబ్బతీసేందుకు దాఖలు చేయబడిందని పిటిషన్‌లో పేర్కొన్నారు. ఈ కేసు కొనసాగితే తమపై అనవసర ఒత్తిడి పెరుగుతుందని వారు ఆందోళన వ్యక్తం చేశారు.

హైకోర్టు చర్యలు

తెలంగాణ హైకోర్టు ఈ కేసులో ఇరుపక్షాల వాదనలను విన్న తర్వాత, తీన్మార్ మల్లన్నకు నోటీసులు జారీ చేసింది. కోర్టు మల్లన్నను తన ఆరోపణలకు సంబంధించిన పూర్తి వివరాలతో కౌంటర్ అఫిడవిట్ సమర్పించాలని ఆదేశించింది. ఈ కౌంటర్‌లో నకిలీ వీడియోలకు సంబంధించిన ఆధారాలు, వాటిని కేటీఆర్ మరియు జగదీశ్ రెడ్డిలతో ముడిపెట్టే సాక్ష్యాలు ఉండాలని స్పష్టం చేసింది.

ఆధారాల అవసరం..

కోర్టు వీడియోల ఫోరెన్సిక్ విశ్లేషణ, సాంకేతిక నివేదికలు, మరియు ఇతర సాక్ష్యాలను సమర్పించాలని మల్లన్నను కోరింది. ఈ ఆధారాలు కేసు యొక్క చట్టపరమైన బలాన్ని నిర్ణయిస్తాయి.

విచారణ షెడ్యూల్: మల్లన్న కౌంటర్ దాఖలు చేసిన తర్వాత, కోర్టు తదుపరి విచారణ తేదీని నిర్ణయిస్తుంది. ఈ విచారణలో కేటీఆర్ మరియు జగదీశ్ రెడ్డి పిటిషన్‌పై తుది నిర్ణయం తీసుకోబడే అవకాశం ఉంది.

తీన్మార్ మల్లన్న పాత్ర

తీన్మార్ మల్లన్న గతంలో తన యూట్యూబ్ ఛానెల్ ద్వారా ఃఖీూ సర్కారుపై తీవ్ర విమర్శలు చేస్తూ రాజకీయ దృష్టిని ఆకర్షించారు. 2023 తెలంగాణ శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్ తరఫున పోటీ చేసినప్పటికీ ఓటమిపాలైన ఆయన, ఎమ్మెల్సీగా రాజకీయంగా చురుకుగా కొనసాగుతున్నారు. ఆఖ నాయకులపై ఆయన నిరంతర విమర్శలు ఈ కేసుకు రాజకీయ కోణాన్ని జోడించాయి.

ఃఖీూపై ఒత్తిడి

2023 ఎన్నికల్లో అధికారం కోల్పోయిన ఃఖీూ, కాంగ్రెస్ సర్కారు నుండి రాజకీయ ఒత్తిడిని ఎదుర్కొంటోంది. తీన్మార్ మల్లన్న వంటి నాయకుల ఆరోపణలు, కేసులు ఃఖీూనాయకుల రాజకీయ ఇమేజ్‌పై ప్రభావం చూపుతున్నాయి. కేటీఆర్ మరియు జగదీశ్ రెడ్డి వంటి ప్రముఖ నాయకులపై కేసులు వారి రాజకీయ భవిష్యత్తును సవాలు చేస్తున్నాయి.

సైబర్ నేరాలపై చట్టాలు

ఈ కేసు సైబర్ నేరాలకు సంబంధించిన చట్టాల అమలు, వాటి సవాళ్లను తెలియజేస్తుంది. నకిలీ వీడియోల సృష్టి విడుదల సైబర్ నేరాల కింద పరిగణించబడుతుంది, కానీ దీనికి సంబంధించిన ఆధారాల సేకరణ మరియు నిరూపణ సంక్లిష్టమైనవి. ఈ కేసు సైబర్ క్రైమ్ విచారణలో సాంకేతిక నైపుణ్యం యొక్క ప్రాముఖ్యతను ఒడ్డి పెడుతుంది.

# ప్రజావాణి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి: అదనపు కలెక్టర్ పి.రాంబాబు




సూర్యాపేట జిల్లా బ్యూరో (భారత శక్తి) ఏప్రిల్ 28:

ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని అదనపు కలెక్టర్ పి.రాంబాబు అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ లోని సమావేశ మంది రంలో సోమవారం నిర్వ హించిన ప్రజావాణి కార్య క్రమంలో 80 దరఖాస్తు లను స్వీకరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణిలో అత్యధికంగా భూ సమస్యల పై,హౌజింగ్ పై దరఖాస్తులు వచ్చాయని చెప్పారు. తాసీల్దార్లు పరిశీలించి వెంటనే పరిష్కరించాలని పేర్కొ న్నారు. వివిధ శాఖలకు సంబంధించి పెండింగ్ దరఖాస్తులు ఎక్కువగా ఉన్నవని, వాటిని వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ప్రజావాణి దరఖాస్తులలో భూ సమస్యల పై 32, హౌజింగ్ 10, మున్సిపాలిటీ 6, డి ఆర్ డి ఏ 4, డి డబ్ల్యు ఓ 3 ఇతర శాఖలకు సంబందించినవి 25 మొత్తం 80 దరఖాస్తులు వచ్చినవని వీటిని త్వరతగతిన పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ డిప్యూటీ సీఈఓ శిరీష,కలెక్టరేట్ ఎలక్షన్ సూపరిండెంట్ శ్రీనివాసరాజు, డీఎస్ఓ రాజేశ్వరరావు, డి ఏం హెచ్ ఓ కోటాచలం, డీ బ్ల్యూఓ నరసింహారావు, ఎస్ సి కార్పొరేషన్ సంక్షేమ అధికారి లత, ఎల్డియం బాపూజీ, డి ఏ ఓ శ్రీధర్ రెడ్డి, సీపీఓ కిషన్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి: అదనపు కలెక్టర్ చంద్రశేఖర్



సంగారెడ్డి, భారత శక్తి ప్రతినిధి, ఏప్రిల్ 28:

ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ అధికారులకు సూచించారు. ఐ సి సి జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 43 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను అదనపు కలెక్టర్ తో పాటు, డి ఆర్ ఓ పద్మజ రాణిలకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈకార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# తాగునీటికి తండ్లాట



నల్గొండ-నకిరేకల్, దేవరకొండ, నీలగిరి, చిట్యాల: వేసవికాలం తాగునీటి సరఫరా అస్తవ్యస్తంగా మారడంతో గ్రామీణ, పట్టణ ప్రాంతాల ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. జిల్లా కేంద్రంలోని పానగల్ ఉదయ సముద్రం ప్రాజెక్టు నీటి శుద్ధికేంద్రం నుంచి అన్ని ఏర్పాట్లు చేస్తున్నా.. నీటి సరఫరా సక్రమంగా జరగడం లేదని ప్రజలు చెబుతున్నారు. పానగల్ ప్రాజెక్టు నుంచి నల్గొండ, నకిరేకల్, మునుగోడు, యాదాద్రి జిల్లాలోని 578 గ్రామాలకు తాగునీరు అందిస్తున్నామని నల్గొండ ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ నాగేశ్వర్‌రావు తెలిపారు. నకిరేకల్ మండలంలో మిషన్ భగీరథ గొట్టపుమార్గం నిడివి 124 కి.మీ ఉండగా 7,956 కుళాయిలున్నాయి. 17 గ్రామ పంచాయతీల్లో నిత్యం 3.5 ఎంఎల్‌డీల తాగునీరు అవసరం కాగా ప్రస్తుతం 3.4 ఎంఎల్‌డీలు సరఫరా చేస్తున్నారు. నకిరేకల్ పురపాలిక పరిధిలో 80 శాతం గృహాలకు భగీరథ నల్లా కనెక్షన్లు లేవు. వీరు ప్రజా కుళాయిల నీటిని పట్టుకొని నిల్వ చేసుకుంటున్నారు. మొత్తం 8 వేలకుపైగా గృహ కనెక్షన్లుంటే 2వేల ఇళ్లకే భగీరథ కనెక్షన్లున్నాయి. ప్రస్తుతం అమృత్ పనులు కొనసాగుతున్నాయి.

దేవరకొండ మండలం తాటికోల్ గ్రామంలో మిషన్‌భగీరథ నీరు సక్రమంగా సరఫరా చేయడం లేదు. చేతిపంపులు, డబ్బా నీళ్లను తాగుతున్నారు. చందంపేట మండలం కృష్ణా ఎగువ ప్రాంతంలో భగీరథ నీరు అందక ఆయా గ్రామాలకు బోరు నీళ్లే దిక్కవుతున్నాయి. చిట్యాల పురపాలిక పదోవార్డు పరిధిలో శివనేనిగూడెం వెళ్లే పాతదారిలో శివాలయం నుంచి సుందరయ్యనగర్ కాలనీ వరకు భగీరథ నీరు ఇంటింటికి సరఫరా చేయడం లేదు. నామమాత్రంగా ప్రజా కుళాయిలు ఏర్పాటుచేశారు. శివాలయం వీధిలో సరఫరాలో అంతరాయాలు ఏర్పడుతున్నాయి. జమ్మినగర్‌కాలనీకి పైపులైన్ వేసి వదిలేశారు. వెంకటాపురంలో సాధారణ నీటితో కలిపి భగీరథ నీటిని సరఫరా చేస్తున్నారు. నల్గొండ జిల్లా కేంద్రంలోని పాతబస్తీ ప్రజలు మిషన్ భగీరథ నీటి అస్తవ్యస్త సరఫరా మూలంగా కొండచెలిమ బావి నుంచి తాగునీటిని తెచ్చుకుంటున్నారు. పానగల్ రోడ్, లెప్రసీ కాలనీ, అంబేడ్కర్ నగర్, గొల్లగూడ, రైల్వే స్టేషన్, ఆర్టీసీ కాలనీ ప్రాంతాల్లో నీటి ఎద్దడి ఎక్కువగా ఉంది. కత్తాల్‌గూడలో భగీరథ నీరు రాకపోవడంతో బోరు నీటిని తాగుతున్నారు. ఇదే విషయాన్ని పుర కమిషనర్ సయ్యద్ ముసాబ్ అహ్మద్‌తో ప్రస్తావిస్తే పురపాలిక పరిధిలో 37 ఎంఎల్‌డీల నీటిని సరఫరా చేస్తున్నామన్నారు. కొండచెలిమ నుంచి స్థానికులు కొందరు తరాల నుంచి ఈ నీటినే తాగుతున్నామని తీసుకెళ్తున్నారని.. అక్కడక్కడ నీటిబిల్లులు చెల్లించని వారికి సరఫరా నిలిపివేసినట్లు తెలిపారు. నల్గొండ: పాతబస్తీలో ఉన్న కొండచెలిమ బావి నుంచి నీళ్లు తీసుకువెళ్తున్న ప్రజలు

## ఉపాధి కొలనులు

రాజపేట, భువనగిరి, గ్రామీణ ప్రాంతాల్లో సుస్థిర అభివృద్ధి, ఆర్థిక సాధికారతను పెంచాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఉపాధిహామీ పథకం కింద గ్రామాల్లో చేపల కొలనులను (ఫిష్‌పాండ్) నిర్మాణాలు చేపట్టాలని సంకల్పించింది. ఇందుకు చెరువులు, కుంటలకు దగ్గరలో అనువైన భూమి, నీటిని తరలించేందుకు వీలున్న ప్రాంతాలను గ్రామీణాభివృద్ధి శాఖ అధికారులు గుర్తిస్తున్నారు. స్థానిక రెవెన్యూ, నీటిపారుదల, మత్స్యశాఖ అధికారుల అనుమతులు తీసుకుంటున్నారు. ప్రతిపాదనలు కలెక్టర్‌కు పంపి, అక్కడ ఆమోదం అనంతరం వీటి నిర్మాణాలు చేపడుతున్నారు. 'ఫిష్‌పాండ్' పనులు ముమ్మరం చెరువుల సమీపంలో కొలనుల నిర్మాణంతో శిఖం భూములను పరిరక్షించాలని ప్రభుత్వం భావిస్తోంది. ముఖ్యంగా గత ప్రభుత్వం 2016 నుంచి ఉచితంగా చేపపిల్లలను పంపిణీ చేసింది. ఫలితంగా మత్స్య సంఘాలు చేపల విక్రయంతో ఆర్థిక పురోభివృద్ధిని సాధించే అవకాశముంది. తాజాగా మరిన్ని చేపల చెరువుల నిర్మాణాలతో వారికి ఆర్థికంగా మరింత వెన్నుదన్నుగా మారనుంది.

# ఇచ్చిందే మెనూ.. పెట్టిందే తినూ..!



సూర్యాపేట (తాళ్లగడ్డ), కోదాడ, హుజూర్‌నగర్, సర్కారు దవాఖానాల్లో చికిత్స పొందుతున్న రోగులకు ప్రభుత్వం పౌష్టికాహారం అందిస్తోంది. మెనూ సక్రమంగా అమలు చేయక అర్థాకలితో సరిపెట్టుకుంటున్నారు. కొన్ని చోట్ల పరిమాణం తక్కువ, నాణ్యత లేమి, రోజూ ఒకే ఆహారం పంపిణీ చేస్తున్నారు. జిల్లాలోని పలు ఆస్పత్రులన పరిశీలించింది. ఎక్కువ రోజులు ఉప్మానే..సూర్యాపేట ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో మెనూ పక్కాగా అమలుకు నోచుకోవడం లేదు. చాలీచాలని భోజనం అందిస్తున్నారని రోగులు ఆరోపిస్తున్నారు. అల్పాహారంలో ఎక్కువ రోజులు ఉప్మా వడ్డిస్తున్నారు. వాస్తవంగా ఉప్మాతోపాటు కిచిడీ, పొంగల్, ఇడ్లీ, బ్రెడ్, పాలు, రవ్వఉప్మా ఇవ్వాల్సి ఉంది. మధ్యాహ్నం 450 గ్రాముల అన్నం, కూర, పప్పు, సాంబారు, మజ్జిగ, గుడ్డు, అరటి పండు ఇవ్వాలి. మిగిలినవన్నీ బాగానే ఉన్నా.. అన్నం తక్కువ ఇస్తున్నారు. రాత్రి 350 గ్రా. అన్నం, రెండు పుల్కాలు ఇవ్వాల్సి ఉంది. ఇదీ అంతంత మాత్రంగానే పెడుతున్నారు. హైప్రొటీన్ డైట్‌లో పల్లీ పట్టి, పాలు ఇస్తున్నారు. ప్రభుత్వం ఒక్కో రోగికి రోజుకు రూ.72 చొప్పున, హైప్రోటీన్ డైట్‌కు రూ.112 ఇస్తోంది. మెనూ పక్కాగా అమలు చేస్తున్నామని, పరిమాణం, నాణ్యతపై రోగులు ఫిర్యాదు చేస్తే గుత్తేదారుపై చర్యలు తీసుకుంటామని సూర్యాపేట జనరల్ ఆస్పత్రి ఆర్ఎంవో డా. జనార్దన్ చెప్పారు. భోజనం తింటున్న రోగులుతుంగతుర్తి ఆస్పత్రిలో నిర్వాహకులు ఇంటి వద్ద వంటలు వండుకుని తెచ్చి రోగులకు వడ్డిస్తున్నారు. మధ్యాహ్నం అన్నంతోపాటు కాప్సికం, టమాటా, పచ్చిపులుసు, గుడ్డు, అరటిపండు ఇచ్చారు. మజ్జిగ పలుచన.. రుచి లేని కూరలు కోదాడ సామాజిక వైద్యశాలలో ఉదయం ఇడ్లీతో కూడిన అల్పాహారం, మధ్యాహ్నం, రాత్రి వేళలో గుడ్డు, అరటిపండు, అన్నం, కూర, పప్పు, సాంబారు, మజ్జిగ ఇస్తున్నారు. కూరలు రుచిగా ఉండట్లేదని, పప్పులో అప్పుడప్పుడు రాళ్లు వస్తున్నాయని, మజ్జిగ పలుచగా ఉంటుందని రోగులు వాపోతున్నారు. రోగులకు పళ్లేలు ఇవ్వకపోవడంతో సంరక్షకులు బయట కొనుక్కోవాల్సిన దుస్థితి. ఒక్క గిన్నెలోనే అన్నం, కూర, పప్పు, సాంబారు, మజ్జిగ పోసుకోవాల్సి వస్తోంది. హుజూర్‌నగర్ ఏరియా ఆసుపత్రిలో మధ్యాహ్న భోజనంలో ప్రతి రోజు గుడ్డు, పండు ఇస్తారు. మజ్జిగ, సాంబారు ఉంటుంది. శనివారం పప్పు కూర అందించారు.

# నిబంధనలకు నీళ్లు.. మొక్కల్లేని ఇళ్లు

సూర్యాపేట,పచ్చదనం పెంపునకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అధిక ప్రాధాన్యం ఇస్తున్నాయి. కానీ అధికారుల అలసత్వం కారణంగా అబాసుపాలవుతోంది. నివాస గృహాలు, భవంతులు, ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాల ఆవరణలు, ఖాళీ ప్రదేశాలు, రహదారుల వెంట ఇలా ఎక్కడపడితే అక్కడ పచ్చదనాన్ని పెంపొందించాలి. నూతన నిర్మాణాలకు అనుమతులు పొందే ముందు విధిగా మొక్కలు నాటాలనే నిబంధన ఉంది. దీన్ని సక్రమంగా అమలు చేస్తూ పర్యవేక్షించాల్సిన పురపాలిక అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. పట్టణాల్లో ఎక్కడ ఇళ్లు నిర్మిస్తున్నారో అధికారులు, సిబ్బందికి స్పష్టత ఉండటం లేదు. కొత్త నిర్మాణాలకు తప్పనిసరి.. జిల్లాలోని ఐదు పురపాలికల్లో ఆన్‌లైన్‌లో దరఖాస్తులు ఆమోదించిన తర్వాత క్షేత్రస్థాయిలో పరిశీలించాలి. అవి ఏ విధంగా కడుతున్నారు. నిబంధనలు అతిక్రమిస్తున్నారా అనే విషయాలను పర్యవేక్షించాలి. ఈ విషయంలో అధికారులు పట్టించుకోవటం లేదు. మొక్కలు నాటేందుకు స్థలం వదలకుండానే నిర్మాణాలు పూర్తి చేస్తున్నారు. నిర్మాణాల వద్ద విస్తీర్ణానికి అనుగుణంగా కనీసం



నాలుగు మొక్కలైనా నాటాలి. 300 గజాలు ఉంటే ఎనిమిది మొక్కలు ఉండాలి. ఈ విషయాన్ని పట్టణ ప్రణాళిక అధికారులు పరిశీలించాలి. పచ్చదనం లేకుంటే ఆక్యుపెన్సీ ధ్రువీకరణ పత్రం ఇవ్వొద్దు. ప్రమాణాలు పాటించని వారిపై చర్యలు తీసుకోవాలి. పచ్చదనానికి ప్రాధాన్యం ఇవ్వాలి..నూతన భవన నిర్మాణదారులు పచ్చదనం పెంపునకు ప్రాధాన్యం ఇవ్వాలి. అనుమతుల సమయంలో అధికారులు కూడా క్షేత్రస్థాయి పర్యటన చేసి మొక్కలు పెంచుతున్నారా లేదా పరిశీలన చేయాలి.

# చేనేతకు చేయూత..!



భానుపురి, చేనేత కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం నేతన్న పొదుపు(త్రిఫ్ట ఫండ్) పథకం మార్చి నుంచి అమలు చేస్తోంది. జియో ట్యాగ్ కలిగిన చేనేత కార్మికుడు రూ.1200, అనుబంధ కార్మికుడు రూ.600 బ్యాంకు ఖాతా(ఆర్డీ-1) జమ చేసేందుకు అవకాశముంది. అయితే గతంలో పోలిస్తే ఈ పథకంలో రెండో అనుబంధ కార్మికుడిని తొలగించడం, కట్టే మొత్తాన్ని తగ్గించడంపై కార్మికుల నుంచి వ్యతిరేకత వ్యక్తమైంది. కార్మిక సంఘాలు వినతులు ఇవ్వడంతో అనుబంధ కార్మికుడు కట్టే మొత్తాన్ని రూ.800లకు పెంచుతూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో కార్మికులకు ఊరట లభించింది. జిల్లాలో 123 మరమగ్గాలు..జిల్లావ్యాప్తంగా 123 మరమగ్గాలు ఉన్నాయి. ఒక్కో జియో ట్యాగ్‌కు ప్రధాన కార్మికుడు, అనుబంధ కార్మికుడికి పొదుపు పథకంతో అవకాశం కల్పించారు. 24 నెలల కాల వ్యవధిలో ఉన్న ఈ పథకంలో 123 మంది అనుబంధ కార్మికులు రూ.800 చొప్పున కట్టుకోవచ్చు. పెరిగింది రూ.200 అయినా, ప్రభుత్వం దానికి రూ.400 కాగా మొత్తంగా రూ.1600 రెండేళ్లపాటు ఆర్డీ-2 బ్యాంకు ఖాతాలో జమ చేస్తుంది. దీంతో జిల్లా అనుబంధ కార్మికులకు లబ్ధి చేకూరనుంది. ఇదిలా ఉండగా ఇది వర్తింపజేసేందుకు అనుబంధ కార్మికుల ఆదాయం నెలకు రూ.10 వేలు ఉండాలనే నిబంధన పెట్టింది. లబ్ధి చేకూరేలా చర్యలు.. చేనేత కార్మికులకు లబ్ధి చేకూరేలా చర్యలు తీసుకుంటాం.

# ఇరుకు వంతెన.. ఇంకెన్నాళ్లీ యాతన..?



హాలియా, హాలియా పట్టణం పోలీస్‌స్టేషన్ సమీపంలో ఎడమ కాల్వపై నిర్మించిన వంతెన శిథిలావస్థకు చేరింది. నాగార్జునసాగర్ ఎడమకాలువ నిర్మాణ సమయంలో ఆరు దశాబ్దాల కిందట దీనిని నిర్మించారు. ప్రస్తుతం ఆ వారధి ఇరుకుగా, రోడ్డుపై గుంతలు పడి వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుతోంది.

కోదాడ-జడ్చర్ల 167 జాతీయ రహదారి విస్తరణ పనుల్లో భాగంగా వంతెన విస్తరణ పనులు ఐదేళ్ల క్రితం చేపట్టాల్సి ఉంది. రూ.156 లక్షల నిధులు కేటాయించినా పనులు చేపట్టడం లేదని పలువురు విమర్శిస్తున్నాయి. జాతీయ రహదారి కావడంతో ఈ మార్గం గుండా హైదరాబాద్, కర్నూలు, విజయవాడ, గుంటూరు ఇతర ప్రాంతాలకు నిత్యం వందలాది వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి. ఎడమకాల్వ ప్రవాహం ఉద్ధృతి అధికంగా ఉండటం, వంతెన ఇరుకుగా శిథిలావస్థలో ఉండటంతో ప్రయాణం కష్టంగా మారుతుందని వాహనదారులు వాపోతున్నారు. ఈ వంతెన సమీపంలో పోలీస్ స్టేషన్, పీహెచ్‌సీ, వ్యవసాయ మార్కెట్, తహసీల్దార్, మండల పరిషత్, పుర కార్యాలయంతో పాటు పలు విద్యాలయాలకు వచ్చే ప్రజలు, విద్యార్థులు ట్రాఫిక్ సమస్యతో అవస్థలు పడుతున్నారు. కాల్వలో నీటి విడుదల నిలుపుదల చేయగానే పనులు చేపడతామని సంబంధిత అధికారులు తెలుపుతూ అటుపై విస్మరిస్తున్నారు. ప్రస్తుతం యాసంగి పంట కాలం ముగియడంతో నీటి విడుదల నిలిపేశారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించాలని పలువురు కోరుతున్నారు. పనులు ప్రారంభిస్తాంఎడమ కాల్వలో నీటి విడుదల నిలిపేశారు. నీటిపారుదల అధికారుల సమన్వయంతో మే నెల మొదటి వారంలో పనులను ప్రారంభిస్తాం. మురళీకృష్ణ, డీఈ, 167 జాతీయరహదారి విస్తరణతోనే సమస్య పరిష్కారంజాతీయ రహదారిగా విస్తరణ జరగటంతో భారీ వాహనాల రాకపోకలు అధికమయ్యాయి. దీంతో ఇరుకైన బ్రిడ్జిపై సమీపంలోని ప్రభుత్వ విద్యా సంస్థల విద్యార్థులు ప్రమాదంగా రాకపోకలు చేస్తున్నారు.

## సీసీ కెమెరాల్లో చోరీ దృశ్యాలు

ఆలేరు, ఆలేరులో శుక్రవారం అర్ధరాత్రి దాటాక దొంగతనానికి పాల్పడిన వారి దృశ్యాలు సీసీ కెమెరాలకు చిక్కాయి. రెండు ద్విచక్ర వాహనాలపైన వచ్చిన ఆరుగురు తెల్లవారు జామున 4.01 నిమిషాలకు ఆలేరులోని ఓం కాశీనాథ జ్యువెల్లర్ దుకాణం వద్దకు వచ్చారు. పదునైన ఆయుధాలతో షట్టర్‌ను ధ్వంసం చేసి పైకెత్తారు. సుమారు నాలుగు నిమిషాల పాటు లోపలికి వెళ్లి దోచుకుపోయారు. వచ్చిన వారంతా 22-28 సంవత్సరాల మధ్య వయస్కులే అని సీసీ కెమెరాల దృశ్యాలతో అర్థమవుతోంది. అందరూ కూడా ముఖాలకు మాస్కులు, శరీరానికి జర్కిన్‌లు, జీన్ ప్యాంట్లు, కాళ్లకు షూ ధరించారు. నగల దుకాణం షట్టర్‌ను తెరిచే క్రమంలో ఒకరు సీసీ కెమెరా ఉన్నట్లు గుర్తించి ధ్వంసం చేసేందుకు యత్నించినట్లు సీసీ కెమెరాలో రికార్డు అయ్యింది. కొల్లూరు, మాటూరుల్లోని మరో తొమ్మిది ఇళ్లలో దొంగతనాలకు పాల్పడింది

## ఎంతకాలం నిరీక్షణ... ఈ ఏడాది కష్టాలు తీరేనా!



భువనగిరి గ్రామీణం, మండలంలోని అనాజిపురం-జంపల్లి మార్గంలోని చిన్నేరు వాగుపై కుంగిపోయిన వంతెనతో ప్రజలకు తిప్పలు తప్పడం లేదు. ముప్పై ఏళ్ల కిందట ఇక్కడ నిర్మించగా శిథిలమైంది. వర్షాలకు మూసీనది, శామీర్‌పేట నుంచి మగ్దుంపల్లి కాల్వ ద్వారా వచ్చే నీటితో ప్రవాహ ఉధృతి పెరుగుతోంది. అనాజిపురం పాఠశాలకు వివిధ తండాలు, గ్రామాల నుంచి వచ్చే విద్యార్థులు, ఇక్కడ వ్యవసాయ బావుల వద్దకు వచ్చే రైతులు, వ్యాపార నిమిత్తం సరకుల కోసం వచ్చే వ్యాపారులు ఇబ్బందులు పడుతుంటారు. వర్షాకాలం వస్తుందంటేనే ఈ మార్గంలో ప్రయాణం చేసే సుమారు 15 గ్రామపంచాయతీలకు చెందిన ప్రజలకు ప్రాణసంకటంగా మారుతోంది. విధిలేని పరిస్థితిలో అనాజిపురం వద్ద రోడ్డు మూసి వేస్తారు. సుమారు 45 రోజులు జంపల్లి, రెడ్డినాయక్‌తండా, పచ్చర్లబోడుతండా, సూరేపల్లి తదితర గ్రామాల ప్రజలు చుట్టూ 15 నుంచి 20 కిలోమీటర్లు తిరిగి ప్రయాణం చేయాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. గతంలో వర్షం ఉధృతికి ఆరుగురు నీటిలో గల్లంతై మృతి చెందగా, మరెందరో తీవ్ర గాయాలపాలయ్యారు. ఇక్కడి వాగుపై వంతెన నిర్మించి ప్రజల కష్టాలు తీర్చాలని అప్పటి వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు ఎమ్మెల్యేకు మొర పెట్టుకున్నారు. అయినా పరిస్థితి మారలేదు.ప్రతిపాదనలు పంపించాం చిన్నేరు వాగుపై వంతెన నిర్మాణానికి రూ.16 కోట్లతో ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించాం. నిధులు మంజూరు కాగానే టెండర్లు పిలిచి పనులు ప్రారంభిస్తాం.సుగంధర్, డీఈ, రోడ్డు భవనాల శాఖనిధులు వెంటనే మంజూరు చేయాలి వెంటనే నిధులు మంజూరు చేసి వంతెన పనులు ప్రారంభించాలి. వానాకాలం లోగా పనులు పూర్తయ్యే విధంగా చర్యలు చేపట్టాలి. ఇక్కడ నుంచి 15 గ్రామపంచాయతీలకు చెందిన వందలాది మంది ప్రజలు వివిధ వాహనాల ద్వారా నిత్యం ఈ మార్గంలో రాకపోకలు జరుపుతారు. అనాజిపురం, నందనం, నాగిరెడ్డిపల్లి తదితర చుట్టుపక్కల గ్రామాల నుంచే కాక వలిగొండ, చౌటుప్పల్ మండలాలకు చెందిన ప్రజలు హైదరాబాద్ వెళ్లేందుకు ఇక్కడి నుంచి సులభ మార్గం. దూరం తగ్గడంతో ప్రజలు ఇక్కడి నుంచి ప్రయాణించేందుకు ఇష్టపడుతుంటారు.

## కొలువుల ఆశ చూపి.. కోట్లు వసూలు చేస్తూ..



కోదాడ,, సూర్యాపేట ప్రభుత్వ వైద్య కళాశాలలో కంప్యూటర్ ఆపరేటర్, అటెండర్ తదితర ఉద్యోగాలు ఇప్పిస్తానని ఖమ్మం జిల్లాకు చెందిన ఓ వ్యక్తి జిల్లా వాసులను నమ్మించాడు. మూడేళ్లుగా జిల్లాలో 14 మంది వద్ద సుమారు రూ.17 లక్షలు వసూలు చేశాడు. బాధితులు తుదకు ఠాణాను ఆశ్రయించగా నిందితులపై కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ఈ వ్యవహారం ఈ నెల 26న బయటపడింది. కోదాడ పట్టణంలోని కొమరబండకు చెందిన ఓ వ్యక్తి ఒక ముఠాతో కలిసి జిల్లాలో పలువురికి అటవీ, విద్యుత్, వైద్య, మున్సిపల్ శాఖల్లో ఉద్యోగాలు ఇప్పిస్తానని మూడు, నాలుగేళ్ల నుంచి డబ్బులు వసూలు చేస్తున్నాడు. కోదాడ, అనంతగిరి, కూసుమంచి, సూర్యాపేట, చిలుకూరు ఇలా పలు మండలాలకు చెందిన ఒక్కో వ్యక్తి దగ్గర రూ.15 లక్షల నుంచి రూ.30 లక్షలు వెరసి రూ.2 కోట్లకు పైగా వసూళ్లకు పాల్పడ్డట్లు తెలిసింది. ఈ ఘటన ఈ ఏడాది మార్చి నెలలో వెలుగులోకి రాగా, సదరు వ్యక్తితో పాటు, పలువురిపై కేసు నమోదైంది. కొందరు దళారులు ప్రభుత్వ ఉద్యోగం ఇప్పిస్తామని చెబుతూ.. నిరుద్యోగుల నుంచి రూ.లక్షల్లో డబ్బులు వసూలు చేసి ఉడాయిస్తున్న ఘటనలు కోకొల్లలు. ఈ రోజుల్లో ప్రభుత్వ ఉద్యోగాలు దొడ్డిదారిన కష్టమని నిరుద్యోగులకు తెలిసినా నిందితులు చెప్పే మాటలకు కొందరు బలి పశువులుగా మారుతున్నారు. దీంతో ఉన్నదంతా అమ్ముకుని నడిరోడ్డున పడుతున్నారు. ఇటు ఉద్యోగం రాక, చెల్లించినా డబ్బులు తిరిగి రాక రెండు విధాలుగా నష్టపోయి మనోవేదనకు గురవుతున్న ఘటనలు జిల్లాల్లో బయటపడుతున్నాయి. సమాచారం ఇవ్వండి: - శ్రీధర్‌రెడ్డి, డీఎస్పీ కోదాడకొందరు ప్రభుత్వ ఉద్యోగాలు ఇప్పిస్తామని ప్రచారం చేసి డబ్బులు వసూలు చేస్తున్నారు. ఎవరైనా ఇలా ప్రచారం చేస్తే నమ్మొద్దు. అలాంటి వారి వివరాలు మీకు దగ్గరలోని పోలీసులకు అందజేయండి. మీ వివరాలు గోప్యంగా ఉంచుతాం. కొలువుల ఆశ పెట్టి ప్రజలను మోసం చేస్తున్న వారిపై కఠినంగా వ్యవహరిస్తాం.

## తారుకు ముందే.. నాణ్యత తకరారు?



గ్రామీణ ప్రాంతాల అనుసంధాన రహదారి నిర్మాణ పనుల్లో నాణ్యత ప్రశ్నార్థకంగా మారింది. తారు వేయకముందే అంచులు దెబ్బతింటున్న వైనంపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వివరాల్లోకి వెళ్తే.. చింతకాని మండలం నాగులవంచ తిర్లాపురం నుంచి వయా తుమ్మలమ్మ చెరువు మీదుగా చింతకాని వరకు 4.5 కి.మీ. బీటీ రోడ్డును ప్రభుత్వం గతేడాది మంజూరు చేసింది. ఇందుకోసం రూ.5.40 కోట్ల సీఆర్ఆర్ నిధుల్ని కేటాయించింది. పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ శాఖకు పర్యవేక్షణ బాధ్యతల్ని అప్పగించారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క గతేడాది నవంబరు 7న పనులకు శంకుస్థాపన చేశారు. ఇంతవరకు బాగానే ఉన్నా, పనుల నాణ్యత తీరు విమర్శలపాలవుతోంది. రహదారి నిర్మాణంలో గుత్తేదారు నిబంధనలు పాటించడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు.

ప్రస్తుతం రహదారి మొత్తం కంకర పోసి, వెట్‌మిక్స్‌తో చదును చేశారు. త్వరలో బీటీ పనులు ప్రారంభంకానున్నాయిరహదారిని 7.50 మీటర్ల వెడల్పుతో నిర్మించాలి. 3.75 మీ. బీటీ, మిగతా భాగంలో ఇరువైపులా అంచుల్ని (షోల్డర్స్) పోయాల్సి ఉంది. ఒక వైపు 1.875 మీ. వెడల్పునకు బదులు కొన్నిచోట్ల కనీసం మీటరు వెడల్పయినా మార్జిన్ పోయలేదు. ఇటీవల మోస్తరు వర్షాలకు పలుచోట్ల అంచులు కోతకు గురయ్యాయి అంచుల చదునుకు బయట నుంచి నాణ్యమైన మొరాన్ని బయట నుంచి తోలాల్సి ఉంది. దీనికి బదులు పొక్లెయిన్లతో ఇరువైపులా కందకాలు తవ్వి అక్కడి మట్టినే వినియోగించారు. తుమ్మలమ్మ చెరువు లోతట్టు ప్రాంతంలో బంక మట్టిని రహదారి పనులకు వినియోగించడం గమనార్హం. దీనివల్ల అంచులు దెబ్బతినడమే కాకుండా, వెట్‌మిక్స్ దశలోనే రోడ్డుకు పగుళ్లొచ్చాయి. పీఆర్ ఇంజినీరింగ్ అధికారులు తనిఖీల్ని పట్టించుకోలేదన్న విమర్శలున్నాయి. పగుళ్లిచ్చిన చోట అడుగు భాగం నుంచి మళ్లీ పటిష్ఠపరచాలని ప్రజలు కోరుతున్నారు."కొత్తగా నిర్మిస్తున్న రహదారి అంచులు వర్షాలకు దెబ్బతిన్న విషయాన్ని ఉన్నతాధికారులకు వివరించాం. అన్ని పనులు నాణ్యంగా పూర్తిచేయించడంతో పాటు, దెబ్బతిన్న చోట రోడ్డును గుత్తేదారు మళ్లీ పటిష్ఠపరిచేలా చర్యలు తీసుకుంటాం.

## కలెక్టరేట్‌కు కొత్త శోభ..!



నల్గొండ జిల్లా పరిషత్తు, నల్గొండ జిల్లా పరిపాలన భవనం(కలెక్టరేట్) సముదాయానికి కొత్త శోభ రానుంది. పూర్వ నల్గొండ జిల్లాకు చెందిన అప్పటి మంత్రి ఎలిమినేటి మాధవరెడ్డి హయాంలో 30 ఏళ్ల క్రితం కలెక్టరేట్ సముదాయన్ని నిర్మించారు. ప్రస్తుతం ఆ భవనం సరిపోకపోవడంతో పలు ప్రభుత్వశాఖలు ప్రైవేటు అద్దె భవనాల్లో కొనసాగుతున్నాయి. ప్రస్తుతం ఉన్న కలెక్టరేట్ భవనంలో అదనపు సముదాయాన్ని నిర్మించాలని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి నిర్ణయించి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించారు. మంత్రి అభ్యర్థనతో ప్రభుత్వం అదనపు సముదాయానికి రూ.36 కోట్లు మంజూరు చేసింది. నేడు మంత్రులచే శంకుస్థాపనలు కలెక్టరేట్ అదనపు సముదాయంతో పాటు నల్గొండ నియోజకవర్గంలో మూడు ప్రాంతాల్లో ఎత్తిపోతలను ప్రభుత్వం మంజూరు చేసిన విషయం తెలిసిందే. రోడ్లు భవనాలశాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డిలు సోమవారం నల్గొండ పట్టణంతోపాటు నియోజకవర్గంలో పర్యటించి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయనున్నారు. దీనికి ప్రభుత్వ అధికారులు, పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేపట్టారు. నల్గొండలో భారీర్యాలీ నిర్వహించేలా సిద్ధమయ్యారు. మధ్యాహ్నం 12.15గంటలకు రూ.44 కోట్లతో నిర్మించనున్న కనగల్ మండలం పొనుగోడు, నల్గొండ మండలం నర్సింగ్‌భట్ల, కొత్తపల్లి- బక్కతాయి కుంటల ఎత్తిపోతల నిర్మాణాలకు..

## మిడిసిపడితే బెంగ.. ఒడిసిపడితే గంగ



కొత్తగూడెం: వేసవి ప్రారంభంలోనే ఖమ్మం, భద్రాద్రి జిల్లాల్లోని పలు గ్రామాల్లో భూగర్భ జలాలు ప్రమాదకర స్థాయిలో అడుగంటుతున్నాయి. గ్రామీణ ప్రాంతాల్లో 85 శాతం మంది తాగు, ఇతర అవసరాలకు భూగర్భ జలాలపైనే ఆధారపడుతున్నారు. ఈ నేపథ్యంలో అందుబాటులో జలాలు ఉన్నాయని విచ్చలవిడిగా వృథా చేయొద్దని, పొదుపుగా వాడుకుంటేనే మేలని ఉన్నతాధికారులు కొద్దిరోజులుగా ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు.సాధారణంగా ఉమ్మడి జిల్లాలో నవంబరులో 3 మీటర్లు, మేలో 5 మీటర్ల లోతున భూగర్భ జలాలు ఉండాలి. కానీ, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఫిబ్రవరి మాసాంతానికే సుమారు 9 మీ. లోతుకు, ఖమ్మం జిల్లాలో 5.51 మీ. దిగువకు పడిపోయాయి. భద్రాద్రి జిల్లాలోని దమ్మపేట 8, చండ్రుగొండ 2, జూలూరుపాడు 3, సుజాతనగర్‌లో రెండు గ్రామాలతో పాటు కొత్తగూడెం పట్టణంలో లభ్యతకన్నా ఎక్కువ జలాల్ని తోడేస్తున్నారు. 2023-24 లెక్కల ప్రకారం.. క్రిటికల్ జోన్‌లో కొత్తగూడెం, సుజాతనగర్, సెమీ క్రిటికల్ జోన్‌లో దమ్మపేట మండలాలు ఉన్నాయిప్రతిఇంటా ఇంకుడుగుంత, పొలాల్లో ఫారంపాండ్‌లను ఉచితంగా నిర్మించుకునే అవకాశం ఉంది. దీనిపై వ్యవసాయ శాఖ, ఉపాధిహామీ అధికారులు అవగాహన కల్పిస్తున్నారు. భద్రాద్రి జిల్లాలో వేసవిలో గ్రామానికి కనీసం ఐదుగురు రైతులు నీటి కుంటలు నిర్మించుకునేలా లక్ష్యం పెట్టుకున్నారు. ఇంకుడుగుంత నిర్మించుకుంటే రూ.6,500 మంజూరు చేస్తారు.ఖమ్మంతో పాటు భద్రాద్రి జిల్లాలోని వాగులపై 25 చెక్‌డ్యాంలు నిర్మాణ దశలో ఉన్నాయి. ఇవికాక మరికొన్నిచోట్ల నిర్మించాలని రైతులు కోరుతున్నారు. వర్షపు జలాలు, వృథానీటిని ఒడిసి పట్టేందుకు గ్రామాల్లో సోక్ పిట్‌లు నిర్మించాల్సిన తరుణమిదే. భూగర్భజలాల్ని తోడేయకుండా రాయితీ సూక్ష్మ, బిందుసేద్యం పరికరాలతో నీళ్లను రైతులు పొదుపుగా వాడుకోవాలి.పరిశ్రమలు, పట్టణాల్లోంచి పెద్ద ఎత్తున వెలువడే వృథా నీటి శుద్ధికి ప్లాంట్లను నిర్మించేలా అధికారయంత్రాంగం చర్యలు చేపట్టాలి. పట్టణాల్లో 'అమృత్ 2.0' వంటి పథకాల సమర్థ అమలుతో నీటి ఎద్దడిని పారదోలవచ్చు. జలాల వినియోగంలో స్థిరీకరణపై సంబంధిత శాఖలు ఇకనైనా దృష్టిసారించాలి.సీతమ్మసాగర్, సీతారామ ఎత్తిపోతల ప్రాజెక్టులు పూర్తయితే భూగర్భ జలాలు మరింత పెరిగే అవకాశముంది."ఆశించిన స్థాయిలో వర్షాలు కురవకపోవటంతో వేసవిలో భూగర్భజలాలు వేగంగా పడిపోతున్నాయి. వచ్చేనెలలో మరింత దిగువకు వెళ్లే ప్రమాదముంది. గ్రామాల్లో, పొలాల్లో భూగర్భజలాల రీఛార్జిపై దృష్టిపెట్టాలి. వర్షపు నీటిని ఒడిసిపట్టేందుకు రూఫ్‌టాప్‌లు ఏర్పాటు చేసుకోవాలి. క్రిటికల్ స్థాయి మండలాల్లో నీటి పొదుపుపై ప్రజలు, రైతులకు అవగాహన కల్పిస్తున్నాం""ఉపాధి పథకం కింద నా పొలంలోని బోరు పక్కనే నీటికుంటను ఉచితంగా నిర్మించుకున్నా. దీంతో సాగుకు భరోసా కలిగింది. కొర్రమీను చేపల పెంపకంతో అదనపు ఆదాయం వస్తోంది.

## తడబడిన విద్యార్థులు తలెత్తుకునేలా!



ఖమ్మం ఇటీవల వెల్లడించిన ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాల్లో ఫెయిలైన విద్యార్థులకు ఇప్పుడు ప్రత్యేక తరగతులు ప్రారంభించారు. మే 22న అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు నిర్వహిస్తున్న నేపథ్యంలో ప్రథమ, ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు కోసం ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో ఈ ఏర్పాట్లు చేశారు. సంబంధిత కళాశాలల్లో వీరికోసం ఫెయిలైన సబ్జెక్టులను బోధిస్తున్నారు. ఇప్పటికే ఖమ్మం జిల్లాలోని పలు కళాశాలల్లో బోధన ప్రారంభించారు. ఆన్‌లైన్‌లో సైతం శిక్షణ ఇస్తున్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఆన్‌లైన్‌లో శిక్షణను మొదలు పెట్టామని, సోమవారం నుంచి కళాశాలల్లో తరగతులు ప్రారంభిస్తున్నట్లు డీఐఈఓ హెచ్.వెంకటేశ్వర్లు తెలిపారు. ఏయే సబ్జెక్టుల్లో ఎంతమంది విద్యార్థులు అనుత్తీర్ణులయ్యారనే దానిపై జిల్లా ఇంటర్మీడియట్ అధికారులు జాబితా తయారు చేశారు. దాని ఆధారంగా విద్యార్థులను ప్రత్యేక తరగతులకు సమీకరిస్తున్నారు.

ప్రభుత్వ కళాశాలల్లో చదివే పేద విద్యార్థులకు ఇదో మంచి అవకాశం. ఇప్పటికే జిల్లాలోని అనేక కళాశాలల్లో ప్రత్యేక తరగతులు మొదలైనందున విద్యార్థులు హాజరు కావాలి. ప్రతిరోజూ హాజరై.. అధ్యాపకులు చెప్పినవిధంగా మంచిగా సన్నద్ధమతై ఉత్తీర్ణులయ్యే అవకాశం ఉంటుంది. తద్వారా రెగ్యులర్ విద్యార్థులతో పాటు వివిధ డిగ్రీ కోర్సుల్లోనూ, ఇతర వ్యవసాయ, ఇంజినీరింగ్ కోర్సుల్లోనూ ప్రవేశం పొందొచ్చు.


## మం'జీర' లేదు.. గో'ధార' కరవు



ఇందూరు ఫీచర్స్: దక్షిణ గంగగా పేరున్న గోదావరి... దాని ఉప నది మంజీరా.. ఈ రెండు ఉమ్మడి నిజామాబాద్ జిల్లాకు తలమాణికం. ఇవి మహారాష్ట్ర, మన జిల్లాకు సరిహద్దులుగా ఉన్నాయి. వీటి వల్లే జిల్లా అన్నపూర్ణగా విలసిల్లుతోంది. వీటిల్లో జీవ ధారలు నానాటికి తగ్గిపోతున్నాయి. తాగు, సాగునీటికి జీవనాధారమైన ఈ నదుల్లో వేసవికి ముందే నీటి ప్రవాహం తగ్గిపోతోంది. ఫిబ్రవరి నుంచే నీటి జాడలు మాయమవుతున్నాయి. ఉమ్మడి జిల్లాలో వ్యవసాయానికి ఆధారమైన జల వనరులు భక్షణకు గురవుతున్నాయి. ఏది ఏమైనా జిల్లా ప్రజల మనుగడకు ప్రాణాధారమైన వీటిని సంరక్షించాల్సిన అవసరం ఉంది.ఇదీ పరిస్థితి...

మంజీర కర్ణాటక, గోదావరి మహారాష్ట్రలో పుట్టి జిల్లాలోకి ప్రవేశిస్తాయి. మన జిల్లాలో కురిసిన వర్షపాతం ర్షం కంటే ఎగువన పడే వానల వల్లే నదుల్లో ప్రవాహం ఉంటుంది. మంజీర నదిపై నిజాంసాగర్, గోదావరిపై నిర్మించిన శ్రీరామసాగర్ ప్రాజెక్టులు నిర్మించారు. ఈ రెండింటి వల్లే ఉమ్మడి జిల్లా అన్నపూర్ణగా విలసిల్లుతోంది. అయితే గతంలో ఈ నదుల్లో వరద పారే రోజులు అధికంగా ఉండేవి. దశాబ్ద కాలం నుంచి నీటి రాక రోజురోజుకు సన్నగిల్లుతోంది. ఒకదశలో ఫిబ్రవరి, మార్చిలో గోదావరికి 3 నుంచి 5 వేల క్యూసెక్కుల వరద వచ్చేది. పశువులను నదీ తీర ప్రాంతాలకే తీసుకెళ్లేవారు. నది సమీప గ్రామాల్లో బోర్లు తవ్వితే పది అడుగుల లోతులోనే నీటి లభ్యత ఉండేది. అది క్రమంగా 20-30 అడుగులకు పడిపోయింది. కారణం ఇరువైపులా నీటి ఊటలు తగ్గిపోవడమే.కారణాలు అనేకం..వాతావరణ మార్పులతో వర్షం కురిసే విధానంలో మార్పు వచ్చింది. వర్షం పడే రోజులు తగ్గిపోయాయి. పడిన రోజుల్లోనే కుండపోతగా కురుస్తుండటంతో భారీగా వరదలు ముంచెత్తుతున్నాయి. వచ్చిన నీరు వచ్చినట్లే దిగువకు వదిలేయాల్సిన పరిస్థితి. అదే ఎక్కువ రోజులు వర్షం పడితే.. నీటి ప్రవాహం సమతులంగా ఉంటుంది. య నదుల్లో ఇష్టారీతిన ఇసుక తోడేయడంతో నీటిని ఒడిసిపట్టే మేటలు మాయమయ్యాయి. మంజీరలో ఏకంగా మట్టి తేలి గడ్డి పెరిగింది. య ఆక్రమణలు, నదులకు ఇరువైపులా చెట్లు కొట్టేయడంతో ఆనవాళు కోల్పోతున్నాయి. ఫలితంగా వరద నీరు వేగంగా దిగవకు వెళ్లిపోతోంది. గోదావరి... 113 కి.మీ. : నిజామాబాద్ జిల్లాలో ప్రవహించే దూరం.91,751 చ.కి.మీ. : నది పరీవాహక ప్రాంతం50 వేలు : శ్రీరామసాగర్ కింద జిల్లాలో ఆయకట్టుమంజీర...72 కి.మీ : కామారెడ్డి, నిజామాబాద్ జిల్లాలో నది ప్రవహించే దూం 21,694 చ.కి.మీ. : పరీవాహక ప్రాంతం2.15 లక్షలు : ఉమ్మడి జిల్లాలో ఆయకట్టుఇలా చేస్తేనే..నదులను కాపాడుకోవాలంటే ప్రజలు, అధికారులు, పాలకులు సంరక్షణ కోసం విధాన రూపకల్పన చేయాలి

## ముందస్తు చెల్లింపుల్లో ముందంజ!!



ఆర్మూర్ పట్టణం: ఆర్మూర్ బల్దియా పరిధిలోని ప్రజలు ఆస్తి పన్ను ముందస్తు చెల్లింపుల్లో ముందంజలో ఉన్నారు. 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఏప్రిల్ 1 నుంచి 30 వరకు 5 శాతం (రిబేట్) డిస్కౌంట్ సౌకర్యాన్ని ప్రభుత్వం కల్పించింది. దీన్ని సద్వినియోగం చేసుకోవాలని పుర అధికారులు, బిల్ కలెక్టర్లు విస్తృతంగా అవగాహన కల్పిస్తున్నారు. ఆటోలకు మైకు పెట్టి ప్రచారం చేస్తున్నారు. ఇంటింటికి వెళ్లి పన్నులు వసూలు చేస్తున్నారు. 5 శాతం రాయితీని సద్వినియోగం చేసుకొని చెల్లించిన వారితో ఆర్మూర్ బల్దియా ఉమ్మడి జిల్లాలోనే ప్రథమ స్థానంలో ఉంది.


21.17 శాతం..ముందస్తు పన్నుల వసూలులో ఆర్మూర్ బల్దియా రాష్ట్రంలో 15వ స్థానంలో ఉంది. భీమ్‌గల్ 82, నిజామాబాద్ 113, బోధన్ 132 స్థానాల్లో ఉన్నాయి. మిగిలిన మూడు రోజుల్లో టాప్ 10లో చోటు సాధించేందుకు క్షేత్రస్థాయిలో రెవెన్యూ ఉద్యోగులు, బిల్ కలెక్టర్లు పనిచేస్తున్నారు. వరంగల్ రీజియన్‌లో 5వ స్థానంలో, ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో ఆర్మూర్ పురపాలిక ప్రథమ స్థానంలో ఉంది. ఈ ఆర్థిక సంవత్సరంలో ఇప్పటి వరకు 21.17 శాతం పన్ను వసూలు చేశారు.పన్నుల వసూలుకు బిల్ కలెక్టర్లకు రోజువారీ లక్ష్యాలు నిర్దేశించాం. ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ, ప్రోత్సహిస్తున్నాం. ప్రతి వారం సమీక్ష నిర్వహిస్తున్నాం. సెలవుల్లేకుండా పనిచేస్తున్నారు. ప్రజలు సైతం రాయితీని సద్వినియోగం చేసుకొని, పన్నులు చెల్లించాలి.

## సేవా పథం..

## సామాజిక చైతన్యం

సూర్యాపేట ,తరగతి గదిలో కలం పట్టి రాయడం.. పుస్తకాలు చదవడమే కాదు.. పలుగు, పార పట్టి శ్రమదానం.. సమాజ సేవ చేయడమూ తెలుసని నిరూపిస్తున్నారు ఈ యువతులు. క్షేత్రస్థాయిలో సమాజ అవగాహన కోసం గ్రామాల్లో నిర్వహించే ప్రత్యేక శిబిరాల్లో పాల్గొంటూ నిస్వార్థ సేవకులుగా పనిచేస్తున్నారు.

# భారత్‌లో ముకేశ్.. ప్రపంచంలో మస్క్



ముంబయి: దేశీయ కుబేరుల్లో అగ్రస్థానాన్ని రిలయన్స్ ఇండస్ట్రీస్ అధినేత ముకేశ్ అంబానీ నిలబెట్టుకున్నారు. గతేడాదిలో ఆయన సంపద 33 బిలియన్ డాలర్లు (40%) పెరిగి 115 బిలియన్ డాలర్ల (రూ.9.50 లక్షల కోట్ల)కు చేరింది. 2024 సంవత్సరానికి గాను హురున్ విడుదల చేసిన జాబితా ఈ విషయాన్ని వెల్లడించింది. ప్రపంచవ్యాప్తంగా చూస్తే ఈ జాబితా అగ్రస్థానంలో టెస్లా అధినేత ఎలాన్ మస్క్ ఉన్నారు. ఈయన సంపద విలువ 231 బి.డాలర్లు (సుమారు రూ.19 లక్షల కోట్లు). ప్రపంచవ్యాప్తంగా చూసినా.. ముకేశ్ అంబానీ పదో స్థానంలో ఉన్నారు. అమెరికాకు చెందిన షార్ట్ సెల్లింగ్ సంస్థ హిండెన్‌బర్గ్ నివేదిక తర్వాత, కంపెనీల షేర్ల పతనంతో, అదానీ గ్రూపు ఛైర్మన్ గౌతమ్ అదానీ సంపద విలువ భారీగా తగ్గింది. తదనంతరం షేర్లు కోలుకోవడంతో గతేడాది మొత్తం మీద అదానీ సంపద విలువ అంతకుముందు ఏడాది కంటే 62% పెరిగి 86 బిలియన్ డాలర్ల (సుమారు రూ.7.14 లక్షల కోట్ల)కు చేరింది. తద్వారా ప్రపంచవ్యాప్తంగా ఆయన 15వ స్థానంలో నిలిచారు. తొలి 100 మంది కుబేరుల్లో మనదేశం నుంచి కేవలం ఆరుగురే- ముకేశ్ అంబానీ, గౌతమ్ అదానీ, శివ్ నాడార్ (హెచ్‌సీఎల్ టెక్), సైరస్ పూనావాలా(సీరమ్ ఇన్‌స్టిట్యూట్), కుమార మంగళం బిర్లా(ఆదిత్య బిర్లా గ్రూప్) రాధాకిషన్ దమానీ (డి-మార్ట్) చోటు దక్కించుకున్నారు. బీజింగ్‌ను వెనక్కి నెట్టిన ముంబయి..: ఎక్కువమంది కుబేరులకు నివాసంగా ఉన్న నగరాల విషయంలో బీజింగ్‌ను ముంబయి వెనక్కి నెట్టింది. ముంబయిలో 92 మంది కుబేరులు ఉండగా.. బీజింగ్‌లో 91 మంది ఉన్నారు. దేశం పరంగా చూస్తే.. భారత్ 271 మంది కుబేరులు ఉండగా, చైనాలో 814 మంది ఉన్నారు. కొత్తగా ఈ జాబితాలో చేరిన శ్రీమంతుల సంఖ్య విషయంలో చైనాను భారత్ వెనక్కి నెట్టింది. మనదేశం నుంచి కొత్తగా 94 మంది చోటు సంపాదించగా.. చైనా నుంచి ఈ సంఖ్య 55గా ఉంది. ముంబయి నుంచి కొత్తగా 27 మందికి స్థానం దక్కగా.. బీజింగ్ నుంచి ఆరుగురే కొత్తగా చోటు సంపాదించారు. జాబితాలోని భారత కుబేరుల మొత్తం సంపద 51% మేర పెరిగి 1 లక్ష కోట్ల డాలర్లకు చేరింది. భారత్ వార్షికంగా 7% వృద్ధితో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థ హోదాను నిలబెట్టుకుంటున్నందున భారత్‌లో వ్యక్తుల నికర సంపదలు పెరుగుతున్నాయి. స్థిరాస్తి సహా పలు రంగాల్లో సమస్యల కారణంగా చైనాలో వృద్ధి నెమ్మదించడం వల్లే అక్కడ కొత్త కుబేరుల సంఖ్య తగ్గినట్లు హురున్ నివేదిక అభిప్రాయపడింది. జాబితాలోని భారత కుబేరుల్లో కేవలం 24 మంది సంపద విలువ తగ్గితే, చైనా నుంచి ఈ సంఖ్య 573గా ఉంది. జుకర్‌బర్గ్ పెంచుకున్నారు: గతేడాది అత్యధికంగా సంపద పెంచుకున్న వారిలో మెటా సీఈఓ మార్క్ జుకర్‌బర్గ్ మొదటి స్థానంలో నిలిచారు. ఆయన సంపద 90 బిలియన్ డాలర్లు పెరిగి 158 బిలియన్ డాలర్లకు చేరింది. తద్వారా ప్రపంచంలోని అత్యంత 10 మంది శ్రీమంతుల జాబితాలోకి జుకర్‌బర్గ్ తిరిగి అడుగుపెట్టారు. ఫ్రాన్స్‌కు చెందిన విలాస ఉత్పత్తుల సంస్థ ఎల్‌వీఎంహెచ్ అధిపతి బెర్నార్డ్ ఆర్నాల్ట్ అత్యధికంగా సంపదను కోల్పోయారు. ఈయన సంపద 27 బిలియన్ డాలర్లు తగ్గి 175 బి.డాలర్లకు పరిమితమైంది.

# ఆనంద్ మహీంద్రా వితరణ



దిల్లీ: హైదరాబాద్ కేంద్రంగా కార్యకలాపాలు సాగిస్తున్న మహీంద్రా యూనివర్సిటీకి రూ.500 కోట్లు ఇవ్వనున్నట్లు మహీంద్రా గ్రూప్ ఛైర్మన్ ఆనంద్ మహీంద్రా, ఆయన కుటుంబం ప్రకటించింది. ఈ నిధులతో మహీంద్రా యూనివర్సిటీలో వచ్చే అయిదేళ్లలో కొత్త విభాగాల్లో కోర్సులు ప్రారంభిస్తారు. మహీంద్రా యూనివర్సిటీని 'సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్' గా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ప్రణాళికలు అమలు చేస్తారు. ఇదే కాకుండా ఆనంద్ మహీంద్రా తల్లి పేరు మీద ఏర్పాటు చేసిన 'ఇందిరా మహీంద్రా స్కూల్ ఆఫ్ ఎడ్యుకేషన్'కు వచ్చే ఆర్థిక సంవత్సరంలో ఆనంద్ మహీంద్రా వ్యక్తిగత హోదాలో రూ.50 కోట్లు ఇవ్వనున్నట్లు ప్రకటించారు. ఈ స్కూల్‌ను విద్యా రంగంలో పరిశోధన, ఆవిష్కరణలకు సంబంధించిన అంశాల్లో అగ్రగామిగా తీర్చిదిద్దాలని సంకల్పించారు. 2020లో ఏర్పాటు: మహీంద్రా యూనివర్సిటీ 2020 మే లో హైదరాబాద్ శివార్లలోని బహదూర్‌పల్లిలో ఏర్పాటైంది. టెక్ మహీంద్రా మాజీ వైస్‌ఛైర్మన్ వినీత్ నయ్యర్ దీనికి ఆద్యులు. ఈ యూనివర్సిటీ ప్రస్తుతం అయిదు స్కూళ్లలో 35 రకాల కోర్సులు అందిస్తోంది. ఇందులో అండర్ గ్రాడ్యుయేట్, పోస్ట్ గ్రాడ్యుయేట్, డాక్టరేట్ కోర్సులు ఉన్నాయి. దాదాపు 4,100 మంది విద్యార్థులు ఈ యూనివర్సిటీలో వివిధ ప్రోగ్రాముల్లో ఉన్నారు. వచ్చే ఆర్థిక సంవత్సరంలో స్కూల్ ఆఫ్ హాస్పిటాలిటీ ప్రారంభం కాబోతోంది.

దీంతో పాటు స్కూల్ ఆఫ్ లిబరల్ ఆర్ట్స్‌ను సైతం ఏర్పాటు చేస్తున్నారు. మహీంద్రా యూనివర్సిటీకి పలు అంతర్జాతీయ సంస్థలతో భాగస్వామ్య ఒప్పందాలు ఉన్నాయి. కార్నెల్ ఎస్‌సీ జాన్సన్ స్కూల్ ఆఫ్ బిజినెస్- వర్జీనియా టెక్, బాబ్సన్ కాలేజ్- యూనివర్సిటీ ఆఫ్ ఫ్లోరిడా, లా ట్రోబ్ యూనివర్సిటీ భాగస్వామ్యాలు ఉన్నాయి. ఇంకా మరికొన్ని సంస్థలతో కరిక్యులమ్ బిల్డింగ్, స్టూడెంట్/ ఫ్యాకల్టీ మార్పిడి ప్రోగ్రామ్‌లు, పరిశోధనా భాగస్వామ్యాలు కుదుర్చుకుంది.

# అదానీ చేతికి గోపాల్‌పుర్ పోర్ట్

దిల్లీ: ఒడిశాలోని గోపాల్‌పుర్ పోర్ట్‌ను రూ.3,350 కోట్ల ఎంటర్‌ప్రైజ్ విలువ వద్ద రూ.1349 కోట్లకు అదానీ పోర్ట్స్ అండ్ ఎస్‌ఈజడ్‌కు (ఏపీఎస్‌ఈజడ్) విక్రయించినట్లు షాపూర్జీ పల్లోంజీ (ఎస్‌పీ) గ్రూపు మంగళవారం వెల్లడించింది. నిర్మాణ దశలోనే ఈ పోర్టును 2017లో ఎస్‌పీ గ్రూపు కొనుగోలు చేసింది. ప్రస్తుతం ఈ పోర్టు హ్యాండ్లింగ్ సామర్థ్యం సంవత్సరానికి 20 మిలియన్ టన్నులు. ఎల్ఎన్‌జీ రీగ్యాస్‌ఫికేషన్ టర్మినల్ ఏర్పాటు నిమిత్తం ఇటీవలే పెట్రోనెట్ ఎల్ఎన్‌జీతో గోపాల్‌పుర్ పోర్ట్ ఒప్పందం కుదుర్చుకుంది. దీనివల్ల దీర్ఘకాలంలో పోర్ట్‌కు ఆదాయం పెరగొచ్చన్నది అంచనా. గోపాల్‌పుర్ పోర్టులో ఎస్‌పీ గ్రూపునకు చెందిన 56% వాటాను, ఒడిశా స్టీవ్‌డోర్స్ లిమిటెడ్‌కు చెందిన 39% వాటాను కొనుగోలు చేసేందుకు ఒప్పందాలు కుదుర్చుకున్నట్లు ఏపీఎస్‌ఈజడ్ తెలిపింది. గత కొన్ని నెలల్లో ఎస్‌పీ గ్రూపు వాటా విక్రయించిన రెండో పోర్ట్ ఇది. మహారాష్ట్రలో ఉన్న ధరమ్‌తార్ పోర్ట్‌లో వాటాను జేఎస్‌డబ్ల్యూ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌కు రూ.710 కోట్ల విలువ వద్ద ఎస్‌పీ గ్రూపు విక్రయించింది. ఆ పోర్ట్‌ను ఎస్‌పీ గ్రూపు 2015లో కొనుగోలు చేసినప్పుడు, పోర్ట్ వార్షిక సామర్థ్యం 1 మిలియన్ టన్నుల లోపే ఉండేది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఈ సామర్థ్యం 5 మిలియన్ టన్నులకు చేరుతుందనే అంచనా ఉంది. 'ధరమ్‌తార్, గోపాల్‌పుర్ పోర్ట్‌లలో గణనీయ విలువ వద్ద వాటా విక్రయించడం ద్వారా, స్వల్పకాలంలో వాటాదార్లకు మంచి విలువను సృష్టించడం, ప్రాజెక్టుల అభివృద్ధి, నిర్మాణంలో మాకున్న బలాన్ని తెలియజేస్తోంద'ని షాపూర్జీ పల్లోంజీ గ్రూపు అధికార ప్రతినిధి తెలిపారు. గ్రూపు రుణ భారాన్ని తగ్గించుకోవడానికే కాకుండా, వృద్ధి దిశగా అడుగులు వేసేందుకు ఈ విక్రయ లావాదేవీలు ఉపయోగపడతాయని పేర్కొన్నారు. ప్రస్తుతం ఎస్‌పీ గ్రూపునకు సుమారు రూ.20,000 కోట్ల అప్పు ఉంది. తమ వినియోగదార్లకు సేవలను మరింతగా అనుసంధానం చేసేందుకు గోపాల్‌పుర్ పోర్ట్ కొనుగోలు ఉపయోగపడుతుందని ఏపీఎస్‌ఈజడ్ మేనేజింగ్ డైరెక్టర్ కరణ్ అదానీ తెలిపారు.


# మైక్రోసాఫ్ట్ విండోస్ అధిపతిగా పవన్ దావులూరి



మైక్రోసాఫ్ట్ విండోస్, సర్ఫేస్‌కు కొత్త అధిపతిగా ఐఐటీ మద్రాస్ పూర్వ విద్యార్థి పవన్ దావులూరి నియమితులయ్యారు. ఈ బాధ్యతల్లో ఉన్న పనోస్ పనయ్ గతేడాది అమెజాన్‌కు వెళ్లడంతో తాజా నియామకం చోటు చేసుకుంది. అంతక్రితం విండోస్, సర్ఫేస్ గ్రూప్‌లను విడదీసి, వాటికి వేర్వేరు అధిపతులను మైక్రోసాఫ్ట్ నియమించింది. సర్ఫేస్‌కు దావులూరి, విండోస్ విభాగానికి మైఖేల్ పరాఖిన్ నేతృత్వం వహించేవారు. అయితే పరాఖిన్ 'కొత్త అవకాశాల' వైపు వెళ్లాలని భావిస్తున్న నేపథ్యంలో విండోస్, సర్ఫేస్.. రెండు విభాగాల బాధ్యతలనూ దావులూరికే అప్పగించారు. ఇప్పుడు కార్పొరేట్ ప్రోడక్ట్ చీఫ్‌గా ఆయన వ్యవహరిస్తారు. 23 ఏళ్లుగా మైక్రోసాఫ్ట్‌లోనే ఈయన పనిచేస్తున్నారు.

సత్యనాదెళ్ల, పిచాయ్ సరసన: అమెరికా టెక్ దిగ్గజాలకు నాయకత్వ హోదాలో పనిచేస్తున్న భారతీయ సంతతి వ్యక్తులైన సుందర్ పిచాయ్, సత్య నాదెళ్ల తదితరుల సరసన దావులూరి కూడా చేరినట్లయింది. నేరుగా మైక్రోసాఫ్ట్ సీఈఓ సత్య నాదెళ్లకే దావులూరి రిపోర్ట్ చేయాల్సి ఉంటుంది. యూనివర్సిటీ ఆఫ్ మేరీలాండ్‌లో గ్రాడ్యుయేషన్ అనంతరం మైక్రోసాఫ్ట్‌లో రిలయబిలిటీ కాంపోనెంట్ మేనేజర్‌గా పవన్ చేరారు.


# ఎల్‌ఐసీ బ్రాండ్‌కు తిరుగులేదు




దిల్లీ: ప్రపంచవ్యాప్తంగా బలమైన బీమా సంస్థల బ్రాండ్లలో, భారత బీమా దిగ్గజం లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ (ఎల్‌ఐసీ) అగ్రస్థానంలో నిలిచింది. 2024 ఏడాదికి విడుదల చేసిన 'బ్రాండ్ ఫైనాన్స్ ఇన్సూరెన్స్ 100' నివేదిక ఈ విషయాన్ని వెల్లడించింది. ఎల్ఐసీ బ్రాండ్ విలువ 9.8 బిలియన్ డాలర్లు (సుమారు రూ.81,500 కోట్లు)గా స్థిరంగా కొనసాగుతోందని.. అయితే బ్రాండ్ స్ట్రెంత్ ఇండెక్స్ స్కోరు 88.3తో, బ్రాండ్ స్ట్రెంత్ రేటింగ్ 'ఏఏఏ'తో అన్ని కంపెనీల కంటే ఎల్ఐసీ ముందు నిలిచిందని తెలిపింది.

బలమైన బీమా బ్రాండ్లలో ఎల్ఐసీ తర్వాతి స్థానంలో కాథే లైఫ్ ఇన్సూరెన్స్ నిలిచింది. ఇది 9% వృద్ధితో 4.9 బిలియన్ డాలర్ల (సుమారు రూ.40,700 కోట్ల) బ్రాండ్ విలువను నమోదు చేసింది. చైనా బీమా బ్రాండ్లు అంతర్జాతీయ ర్యాంకింగ్‌లో ఆధిపత్యం కొనసాగిస్తున్నాయి. విలువపరంగా అవే పైస్థాయిలో ఉన్నాయి. ముఖ్యంగా పింగ్ యాన్ బ్రాండ్ విలువ 4% పెరిగి 33.6 బి. డాలర్ల (సుమారు రూ.2.80 లక్షల కోట్ల)కు చేరడంతో ప్రపంచంలోనే అత్యంత విలువైన బీమా బ్రాండ్‌గా నిలిచింది. మూడు, అయిదు స్థానాల్లోనూ చైనాకే చెందిన చైనా లైఫ్ ఇన్సూరెన్స్, సీపీఐసీ ఉన్నాయి. ఈ జాబితాలో 2, 4 స్థానాలను జర్మనీకి చెందిన అలయంజ్, ఫ్రాన్స్‌కు చెందిన యాక్సా సొంతం చేసుకున్నాయి. అత్యంత వేగవంతమైన వృద్ధిని కనబరచిన వాటిల్లో ఆస్ట్రేలియాకు చెందిన ఎన్ఆర్ఎమ్ఏ ఇన్సూరెన్స్ ఉంది. ఈ సంస్థ బ్రాండ్ విలువ ఏకంగా 82% వృద్ధితో 1.3 బి. డాలర్లకు చేరింది. డెన్మార్క్‌కు చెందిన ట్రైజీ బ్రాండ్ విలువ 66% పెరిగి 1.6 బి. డాలర్లకు చేరింది. అత్యధిక తొలి ఏడాది ప్రీమియం: 2022-23లో ఎల్ఐసీ అత్యధిక తొలి ఏడాది ప్రీమియం వసూళ్లు రూ.39,090 కోట్లను నమోదు చేసింది. ఈ విషయంలో ఎస్‌బీఐ లైఫ్ ఇన్సూరెన్స్, హెచ్‌డీఎఫ్‌సీ లైఫ్ ఇన్సూరెన్స్ వరుసగా రూ.15,197 కోట్లు, రూ.10,970 కోట్లు నమోదు చేశాయి. ఇటీవలి కాలంలో ఎల్ఐసీ షేరు జీవనకాల గరిష్ఠమైన రూ.1175కు చేరడంతో, భారత్‌లోనే అత్యంత విలువైన ప్రభుత్వ రంగ కంపెనీగా అవతరించింది. 2022 ఆగస్టు నుంచి అమల్లోకి వచ్చేలా ఎల్ఐసీ ఉద్యోగులకు 17% వేతన సవరణకు ప్రభుత్వం ఇటీవలే ఆమోదం తెలిపిన విషయమూ విదితమే.

# ప్రపంచ 500 మంది కుబేరుల్లో ట్రంప్



న్యూయార్క్: అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌నకు అన్నీ కలిసొస్తున్నట్లున్నాయి. తాజాగా బ్లూమ్‌బర్గ్ బిలియనీర్స్ ఇండెక్స్‌లో ప్రపంచంలోనే తొలి 500 మంది సంపన్నుల జాబితాలో చోటు దక్కించుకున్నారు. సోమవారం అమెరికా మార్కెట్ ముగిసే సమయానికి ట్రంప్ సంపద విలువ 4.18 బి.డాలర్లు (రూ.33,000 కోట్లు) పెరిగి 6.53 బి.డాలర్లకు చేరింది. కొన్నేళ్లుగా పెండింగ్‌లో ఉన్న ఆయన కంపెనీ డీల్ ఒకటి తాజాగా పూర్తయినందునే, ఆయన ఆస్తుల విలువ భారీగా పెరిగింది. గతంలో ఎన్నడూ ఆయన ఆస్తుల విలువ ఈ స్థాయిలో లేదని యూఎస్ఏ టుడే పేర్కొంది. ట్రంప్ మీడియా అండ్ టెక్నాలజీ గ్రూప్ షేరు మంగళవారం నాస్‌డాక్‌లో 50 శాతానికి పైగా ప్రీమియంతో నమోదవ్వడం మరింతగా కలిసొచ్చింది. ఈ కంపెనీ మార్కెట్ విలువ 10 బి. డాలర్ల వరకు చేరింది.

# హెచ్‌డీఎఫ్‌సీ నుంచి ఐదు కొత్త బిజినెస్ క్రెడిట్ కార్డులు




వ్యాపారులు, స్వయం ఉపాధి పొందేవారి కోసం ప్రత్యేకంగా బిజినెస్ క్రెడిట్ కార్డులు (%దీబంఱఅవం జతీవసఱ్ ఝఛతీసం%) అందుబాటులో ఉంటాయి. వ్యక్తిగత అవసరాల కోసం ఉపయోగించే వాటిలాగే వీటిని వ్యాపార ఖర్చుల కోసం వాడుకోవచ్చు. ఇటీవల హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ బిజ్‌ఫస్ట్, బిజ్‌గ్రో, బిజ్‌పవర్, బిజ్‌బ్లాక్ పేరిట నాలుగు బిజినెస్ క్రెడిట్ కార్డులను తీసుకొచ్చింది. వాటి వివరాలేంటో చూద్దాం..బిజ్‌ఫస్ట్..

బిజ్‌ఫస్ట్ కార్డు పొందేందుకు వార్షిక ఐటీఆర్ విలువ రూ.6 లక్షలకు పైన ఉండాలి. 55 రోజుల వరకు వడ్డీరహిత క్రెడిట్ లభిస్తుంది. ఈఎంఐ చెల్లింపులపై మూడు శాతం క్యాష్ పాయింట్లు ఉంటాయి. యుటిలిటీ బిల్లులు, ఎలక్ట్రానిక్స్, పేజావ్ లావాదేవీలపై రెండు శాతం, ఇతర వ్యయాలపై ఒక శాతం క్యాష్ పాయింట్లు పొందొచ్చు. ఈ కార్డు జాయినింగ్, పునరుద్ధరణ ఫీజు రూ.500. పన్నులు అదనం. తొలి ఏడాదిలో రూ.50 వేలు ఖర్చు చేస్తే తర్వాత సంవత్సరం రెన్యువల్ ఫీజును రద్దు చేస్తారు. స్విగ్గీ డైనౌట్ ద్వారా చేసే రెస్టారెంట్ బిల్లు చెల్లింపులపై 20 శాతం వరకు తగ్గింపు లభిస్తుంది. బిజ్‌గ్రో..బిజ్‌గ్రో కార్డుపై కూడా 55 రోజుల వడ్డీరహిత క్రెడిట్ గడువు ఉంటుంది. బిజినెస్ అవసరాల కోసం చేసే ప్రతి రూ.150 ఖర్చుపై రెండు క్యాష్ పాయింట్లు లభిస్తాయి. బిల్లులు, పన్ను చెల్లింపులు, వాణిజ్య సంబంధిత ప్రయాణాల కోసం చేసే ఖర్చులపై 10 పాయింట్లు లభిస్తాయి. వార్షిక ఐటీఆర్ విలువ రూ.6 లక్షలకు పైన ఉండాలి. ఈ కార్డు జాయినింగ్, పునరుద్ధరణ ఫీజు రూ.500. పన్నులు అదనం. తొలి ఏడాదిలో రూ.1 లక్ష ఖర్చు చేస్తే తర్వాత సంవత్సరం రెన్యువల్ ఫీజును రద్దు చేస్తారు. రూ.400 నుంచి రూ.5,000 ఇంధన బిల్లుపై ఒక శాతం ఫ్యుయల్ సర్‌ఛార్జ్ రద్దు ప్రయోజనం ఉంటుంది. అలా గరిష్ఠంగా ఒక బిల్లింగ్ సైకిల్‌లో రూ.250 వరకు రాయితీ పొందొచ్చు. స్విగ్గీ డైనౌట్ ద్వారా చేసే రెస్టారెంట్ బిల్లు చెల్లింపులపై 20 శాతం వరకు తగ్గింపు లభిస్తుంది.

బిజ్‌పవర్..

బిజ్‌పవర్ కార్డు కోసం వార్షిక ఐటీఆర్ విలువ రూ.12 లక్షలకు పైగా ఉండాలి. ఈ కార్డుతో వ్యాపార అవసరాల నిమిత్తం చేసే ప్రతి రూ.150 ఖర్చుపై ఐదు రివార్డు పాయింట్లు లభిస్తాయి. బిల్లులు, పన్ను చెల్లింపులు, వ్యాపార ప్రయాణాలకు ఇది వర్తిస్తుంది. దేశీయ విమానాశ్రయాల్లో లాంజ్ యాక్సెస్ ఉచితం. మిగతా కార్డుల్లోలాగే దీని బిల్లింగ్ సైకిల్ కూడా 55 రోజులు. అంటే ఈ వ్యవధిలో బకాయిలు చెల్లించేస్తే ఎలాంటి వడ్డీ ఉండదు. ఈ కార్డు జాయినింగ్, పునరుద్ధరణ ఫీజు రూ.2,500. పన్నులు అదనం. తొలి ఏడాదిలో కనీసం రూ.4 లక్షలు ఖర్చు చేస్తే తర్వాత సంవత్సరం రెన్యువల్ ఫీజు ఉండదు. దేశీయంగా 16 ఎయిర్‌పోర్టు లాంజ్ యాక్సెస్‌లు ఉచితం. ఒక త్రైమాసికంలో రూ.75,000 ఖర్చు చేస్తే మరో రెండు అదనపు యాక్సెస్‌లు లభిస్తాయి. ప్రియారిటీ పాస్‌ను ఉపయోగించి అంతర్జాతీయ విమానాశ్రయాల్లోనూ లాంజ్ యాక్సెస్ పొందొచ్చు.

బిజ్‌బ్లాక్..

దీంట్లోనూ ప్రతి రూ.150 వ్యాపార ఖర్చులపై ఐదు రివార్డు పాయింట్లు లభిస్తాయి. ఎయిర్‌పోర్టుల్లో అపరిమిత లాంజ్ యాక్సెస్ ఉంటుంది. ట్యాలీ, ఆఫీస్ 365, ఏడబ్ల్యూఎస్, గూగుల్, క్రెడ్‌ఫ్లో, అజూర్ సహా ఇతరత్రా బిజినెస్ ప్రొడక్టివిటీ టూల్స్‌పై చేసే వ్యయాలకూ రివార్డు పాయింట్లు పొందొచ్చు. ఒక స్టేట్‌మెంట్ సైకిల్‌లో కనీసం రూ.50 వేలు ఖర్చు చేస్తే రివార్డు పాయింట్లను క్లెయిం చేసుకోవచ్చు. ఈ కార్డు జాయినింగ్, పునరుద్ధరణ ఫీజు రూ.10 వేలు. పన్నులు అదనం. కార్డు పొందిన 90 రోజుల్లోగా రూ.1.5 లక్షలు ఖర్చు చేస్తే తొలి ఏడాది రెన్యువల్ ఫీజును రద్దు చేస్తారు. వార్షిక ఐటీఆర్ విలువ రూ.21లక్షలకు పైన ఉండాలి. ఐటీఆర్, జీఎస్‌టీ రిటర్నులు, బ్యాంకు స్టేట్‌మెంట్లు, మర్చంట్ పేమెంట్ రిపోర్టులను ఉపయోగించి ఈ కార్డులకు దరఖాస్తు చేసుకోవచ్చు. 21-65 ఏళ్ల వయసున్న వ్యాపారులు, స్వయం ఉపాధి పొందుతున్న భారత పౌరులు వీటికి అర్హులు.

# అమెరికాలో 'కన్నప్ప'.. మంచు విష్ణు మాస్టర్‌ప్లాన్ ఇదే

మంచు విష్ణు కీలక పాత్రలో రూపొందుతున్న చిత్రం 'కన్నప్ప' (. ముకేశ్ కుమార్‌సింగ్ దర్శకత్వం వహించారు. ప్రీతి ముకుందన్ కథానాయిక. ఇప్పటికే చిత్రీకరణ పనులు పూర్తిచేసుకున్న ఈ మూవీ జూన్ 27న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. ఈక్రమంలో మంచు విష్ణు ప్రచార కార్యక్రమాలను ముమ్మరం చేశారు. గత కొన్నేళ్లుగా తెలుగు సినిమాలకు అమెరికాలో మంచి ఆదరణ లభిస్తున్న నేపథ్యంలో అక్కడి మార్కెట్‌పైనా దృష్టి పెట్టారు. ఇందులోభాగంగానే 'కన్నప్ప' మూవీకి సంబంధించి పలు ఈవెంట్‌లను ప్లాన్ చేశారు. మే 8వ తేదీ నుంచి వరుసగా ప్రచార కార్యక్రమాలు జరగనున్నాయి. అలాగే రోడ్‌షోలను కూడా నిర్వహిస్తున్నారు. న్యూజెర్సీ ఇందుకు వేదిక కానుంది. డల్లాస్, లాస్ ఏంజిల్స్ సహా అమెరికాలోని పలు ప్రాంతాల్లో 'కన్నప్ప'ను ప్రచారం చేయనున్నారు.



'కన్నప్ప' ప్రచారం విషయంలో మంచు విష్ణు మంచి ప్లానింగ్‌తో ముందుకువెళ్తున్నారు. మే నెల మొదటి 15 రోజుల్లో అమెరికాలో ప్రచారం పూర్తి చేసి, తిరిగి వచ్చిన తర్వాత భారత్‌లో అందుకు సంబంధించిన ఈవెంట్‌లను నిర్వహించనున్నారు. జూన్ 27న విడుదల నేపథ్యంలో నెల రోజుల పాటు వివిధ నగరాల్లో ప్రచార కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలుస్తోంది. అమెరికా పర్యటన పూర్తయిన తర్వాత దీనికి సంబంధించిన షెడ్యూల్ వచ్చే అవకాశం ఉంది. ఇక్కడ ప్రచారంలో సినిమాలో కీలకపాత్రలు పోషించిన నటీనటులు కూడా పాల్గొననున్నారు.

మోహన్‌బాబు, శరత్‌కుమార్, ముకేశ్ రుషి, రఘుబాబు, బ్రహ్మానందం తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్న ఈ సినిమాలో ప్రభాస్, మోహన్‌లాల్, కాజల్, అక్షయ్‌కుమార్ అతిథి పాత్రల్లో కనిపించనున్నారు. ఏవీఏ ఎంటర్‌టైన్‌మెంట్, 24 ఫ్రేమ్ ఫ్యాక్టరీ పతాకంపై మోహన్‌బాబు నిర్మిస్తున్న ఈ మూవీకి విష్ణునే కథ, స్క్రీన్‌ప్లే అందించారు. దాదాపు రూ.100 కోట్ల భారీ బడ్జెట్‌తో ఈ మూవీని తీర్చిదిద్దారు.

# అవకాశం కోసం ఏడాదిన్నర పాటు ఆఫీస్ బయట వేచి చూసిన నాని

వైవిధ్యమైన కథలు, పాత్రలను ఎంచుకుంటూ కెరీర్‌లో ముందుకు సాగుతున్న యువ కథానాయకుడు నాని ( ఆయన నటుడు కాకముందు సహాయ దర్శకుడిగా పనిచేసిన సంగతి తెలిసిందే. బాపు దర్శకత్వంలో వచ్చిన 'రాధా గోపాళం' చిత్రానికి క్లాప్ అసిస్టెంట్‌గా కెరీర్‌ను మొదలు పెట్టిన నాని ఆ అవకాశం రావడం కోసం ఏకంగా ఏడాదిన్నర పాటు బాపు ఆఫీస్ ముందు రోజూ వేచి చూసేవారట.



"దర్శకులకు మనం ఏదోరకంగా కనిపిస్తూ ఉంటే మర్చిపోకుండా ఉంటారని అనుకునేవాడిని. అందుకు ఏం చేయాలా?అని ఆలోచించా. దీంతో రోజూ ఉదయం 9గంటల కల్లా బాపుగారి ఆఫీస్‌కు వెళ్లేవాడిని. బయట ఉండే కుర్చీల్లో కూర్చొని వాళ్లు ఎప్పుడెప్పుడు బయటకు వస్తారా? అని ఎదురు చూస్తూ ఉండేవాడిని. ఒక్కోసారి రాత్రి 7 గంటల వరకూ వేచి చూసేవాడిని. ఆ సమయంలో నాకు కొంచెం పొట్ట ఉండేది. అలా వేచి చూడటం వల్ల అది మొత్తం పోయింది. ఎలాగంటే, లంచ్ టైమ్‌లో అందరూ ఆఫీస్ నుంచి బయటకు వస్తారు. ఆ సమయంలో నేను బయటకు వెళ్తే ఎవరికీ కనపడను. అందుకని ఏడాదిన్నర పాటు మధ్యాహ్నం భోజనం చేయకుండా బాపుగారు, ఆయన టీమ్ వచ్చినప్పుడు కనపడాలని అలాగే ఉండేవాడిని. చివరిగా ఫైనల్‌గా 'వీడు వదిలేలా లేడు' అని భావించి 'రాధాగోపాళం' చిత్రానికి క్లాప్ అసిస్టెంట్ పోస్ట్ ఇచ్చారు. అది నాకు దక్కిన అదృష్టం. ఎందుకంటే బాపుగారి స్కూలు నుంచి నా కెరీర్ మొదలు పెట్టాలననే ఫీలింగ్ ఎప్పటికీ మర్చిపోను" అని నాని ఓ ఇంటర్వ్యూలో చెప్పుకొచ్చారు.

నాని సినిమాల విషయానికొస్తే, శైలేష్ కొలను దర్శకత్వంలో ఆయన నటించిన తాజా చిత్రం 'హిట్: ది థర్డ్ కేస్'. శ్రీనిధిశెట్టి కథానాయిక. మే1 ఈ మూవీ ప్రేక్షకుల ముందుకు రానుంది. 'హిట్' సిరీస్‌లో భాగంగా వస్తున్న మూడో చిత్రమిది. ఇందులో అర్జున్ సర్కార్ అనే పోలీస్ ఆఫీసర్‌గా నాని కనిపించనున్నారు. దీని తర్వాత శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో 'ప్యారడైజ్'లో నాని నటించనున్నారు.

# మెరుపులు.. మళ్లీ మళ్లీ

అగ్ర హీరోల నుంచి ఇప్పుడు ఏడాదికి ఒక్క సినిమా ఆశించినా అది అత్యాశే! పాన్ ఇండియా స్థాయి నిర్మాణం కారణంగా ఒకొక్క సినిమా రెండు మూడేళ్లు చిత్రీకరణ చేసుకుంటోంది. మధ్యలో ఏవైనా సమస్యలొచ్చాయంటే విడుదల మరింత ఆలస్యం అవుతుంది. ఇలాంటి పరిణామాలకి తెలుగు సినీ ప్రేమికుడు అలవాటు పడిపోయాడు. తన అభిమాన హీరో నుంచి ఇదివరకటిలా సంక్రాంతికో సినిమా, వేసవికొక సినిమా వస్తుందనే అంచనాలేమీ లేకుండా... వచ్చినప్పుడు చూద్దామనే నిర్ణయాకొచ్చేస్తున్నారు. హీరోయిన్‌ల కథ మాత్రం ఇందుకు భిన్నం. వాళ్లకు ఏడాదికి రెండు మూడు సినిమాలు కుదురుతున్నాయి. అందరూ కాదు కానీ... కొందరు భామలు అప్పుడప్పుడూ వరుస సినిమాలతో సందడి చేస్తున్నారు.




హీరోలతో పోలిస్తే హీరోయిన్లపై ఒత్తిడి తక్కువే. ఎక్కువగా కథలు కథానాయకుడి చుట్టూనే తిరగడంతో... హీరోయిన్లు తక్కువ కాల్షీట్లతోనే సినిమాని పూర్తి చేసే వెసులుబాటు ఉంటుంది. దాంతో వాళ్లు ఎక్కువ సినిమాలకి పచ్చజెండా ఊపే అవకాశం దక్కుతోంది. హీరోల్లా ఒకే సినిమాతో ప్రయాణం చేయాల్సిన అవసరం ఉండదు. కథ, పాత్రలు నచ్చాలి కానీ ఏకకాలంలో రెండు మూడు సినిమాలకి సై అంటుంటారు. వాళ్లు క్రమం తప్పకుండా తరచూ తెరపైన మెరుస్తుంటారంటే కారణం అదే. ఈ ఏడాది కూడా చాలా మంది హీరోయిన్లు రెండు మూడు సినిమాలతో మురిపించనున్నారు. ఆ వరసలో రష్మిక అందరికంటే ముందు కనిపిస్తోంది.

నేషనల్ క్రష్‌గా ప్రేక్షకుల హృదయాల్ని కొల్లగొట్టిన రష్మిక అటు బాలీవుడ్‌లోనూ... ఇటు దక్షిణాదిలోనూ దుమ్ము రేపుతోంది. ఈ ఏడాది ఆమె అన్ని భాషలతో కలిపి ఐదు సినిమాలతో సందడి చేయనున్నారు. ఇప్పటికే అందులో రెండు సినిమాలు విడుదలయ్యాయి. ఒకటి 'ఛావా', మరొకటి 'సికందర్'. అవి బాలీవుడ్‌లో రూపొందిన సినిమాలు కాగా, ఇక నుంచి దక్షిణాది చిత్రాలతో ఆమె వరుసగా ప్రేక్షకుల ముందుకు రానుంది. శేఖర్ కమ్ముల దర్శకత్వంలో రూపొందుతున్న 'కుబేర'లో రష్మిక నటిస్తున్న సంగతి తెలిసిందే. ఈ చిత్రం జూన్ 20న ప్రేక్షకుల ముందుకొస్తోంది. రాహుల్ రవీంద్రన్ దర్శకత్వంలో నాయికా ప్రధానమైన చిత్రం 'ది గర్ల్‌ఫ్రెండ్' తెరకెక్కుతోంది. అది కూడా ఈ సంవత్సరంలోనే విడుదల కానుంది. వీటి తర్వాత హిందీ చిత్రం 'థామా'తో సందడి చేయనుంది. ఆయుష్మాన్ ఖురానా ఇందులో కథా నాయకుడిగా నటిస్తున్నారు.

కెరీర్ పరంగా అత్యుత్తమ దశలో ఉన్న రష్మిక అవకాశాల పరంగానే కాదు, ఆమె కథల ఎంపిక కూడా ప్రేక్షకుల్ని మెప్పిస్తోంది. అందుకే రష్మిక నటిస్తోందంటే ఆ సినిమాపై ప్రేక్షకులు ప్రత్యేకమైన అంచనాల్ని పెంచుకొంటున్నారు.

నిధి అగర్వాల్ 'హరి హర వీర మల్లు', 'ది రాజాసాబ్' సినిమాలపై బోలెడన్ని ఆశలతో ఉంది. ఈ సినిమాలు తన కెరీర్‌ని మలుపు తిప్పుతాయనే నమ్మకంతో ఉంది. ఎప్పుడో విడుదల కావల్సిన సినిమాలు ఇవి. ఈ ఏడాదే విడుదలయ్యే అవకాశాలున్నాయి. అగ్ర కథానాయకులైన పవన్‌కల్యాణ్, ప్రభాస్‌లతో కలిసి ఒకే సంవత్సరంలో సందడి చేసి, అందరి దృష్టిని తనవైపు తిప్పుకోవాలనే ఉత్సాహంలో ఉన్న నిధి కోరిక నెరవేరుతుందో లేదో చూడాలి. అనుష్క శెట్టి 'ఘాటి'తోపాటు, ఆమె మలయాళంలో నటించిన తొలి చిత్రం కూడా 2025లోనే విడుదలకి సిద్ధమవుతున్నాయి. కన్నడ భామ శ్రీనిధి శెట్టి మే 1న నానితో కలిసి 'హిట్ 3'తో సందడి చేయనుంది. మరోవైపు సిద్ధు జొన్నలగడ్డతో కలిసి 'తెలుసు కదా' అనే సినిమాలో నటిస్తోంది. ఈ చిత్రం కూడా ఈ ఏడాదే విడుదలైందంటే శ్రీనిధి తెలుగు ప్రేక్షకులకు మరింత చేరువయ్యే అవకాశాలున్నాయి.

కొత్త తార భాగ్య శ్రీ బోర్సే ( తొలి చిత్రం పరాజయం పాలైనా, ఆమె అందం, ప్రతిభ చిత్ర పరిశ్రమని, ప్రేక్షకుల్ని ప్రముఖంగా ఆకర్షించాయి. అందుకే అవకాశాల విషయంలో ముందుంది. విజయ్ దేవరకొండతో కలిసి 'కింగ్‌డమ్' సినిమాలో ఆమె నటించిన విషయం తెలిసిందే. ఈ చిత్రం మే 30న ప్రేక్షకుల ముందుకు రానుంది. ప్రస్తుతం ఆమె దుల్కర్ సల్మాన్‌తో కలిసి 'కాంత', రామ్ పోతినేనితో కలిసి ఓ చిత్రంలోనూ నటిస్తోంది. ఈ రెండు సినిమాలూ ఈ సంవత్సరమే ప్రేక్షకుల ముందుకు రానున్నాయి. అలా మళ్లీ మళ్లీ ఈమె తెరపై మెరుపులు మెరిపించనుంది.

శ్రీలీల మధ్యలో కాస్త విరామం తీసుకున్నా, 2025లో తన జోరుని చూపించేందుకు సిద్ధమైనట్టు కనిపిస్తోంది. ఇప్పటికే ఆమె 'రాబిన్‌హుడ్' సినిమాతో తన జాబితాలో ఓ సినిమాని నమోదు చేసుకుంది. ఫలితం ప్రతికూలంగా రావడంతో ఆమె తదుపరి సినిమాలతో తప్పక ప్రభావం చూపించాల్సిన పరిస్థితి. త్వరలోనే ఆమె 'మాస్ జాతర'తో సందడి చేయనుంది. 'ధమాకా' తర్వాత రవితేజకు జోడీగా చేసిన చిత్రమిది. ఈ వేసవిలోనే ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానున్నట్టు తెలుస్తోంది. మరోవైపు హిందీలో 'ఆషికి 3', తమిళంలో 'పరాశక్తి', తెలుగులో అఖిల్‌తో కలిసి 'లెనిన్' సినిమాలు చేస్తోంది. వీటిలో 'లెనిన్' ఈ ఏడాదే ప్రేక్షకుల ముందుకు వచ్చే అ

# 'రెట్రో'లో రొమాన్స్‌కే ప్రాధాన్యం.. ఎందుకంటే: కార్తిక్ సుబ్బరాజు

సూర్య ( హీరోగా కార్తిక్ సుబ్బరాజు దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం 'రెట్రో' ( మే 1న అది ప్రేక్షకుల ముందుకురానుంది. సూర్య సరసన పూజా హెగ్డే నటించిన ఈ సినిమాలో రొమాన్స్‌కే ఎక్కువ ప్రాధాన్యమిచ్చినట్లు దర్శకుడు వివరించారు. ఈ చిత్రం ప్రచారంలో భాగంగా పాల్గొన్న ఓ ఇంటర్వ్యూలో ఆయన మాట్లాడుతూ ఇందులో వింటేజ్ సూర్యను చూస్తారన్నారు.



"నా గత చిత్రాలు 'పిజ్జా', 'జిగర్తాండ'లతో పోలిస్తే 'రెట్రో' పూర్తి భిన్నంగా ఉంటుంది. నేను క్రైమ్, థ్రిల్లర్, డార్క్ కామెడీ చిత్రాలు చేయాలని ప్రేక్షకులు ఆశిస్తారు. కానీ 'రెట్రో' స్వచ్ఛమైన ప్రేమకథ. ప్రేక్షకుల హృదయాల్లో ఎప్పటికీ నిలిచిపోతుంది. ఇందులో రొమాన్స్‌కు ప్రాధాన్యమిచ్చాం. హీరో, హీరోయిన్‌ల మధ్య అనుబంధాన్ని గొప్పగా చూపించాం. గ్యాంగ్‌స్టర్ అయిన హీరో ప్రేమ కోసం తన హింసాత్మక ధోరణిని ఎలా విడిచిపెడతాడు, హీరోయిన్‌ను కలిశాక అతడి జీవితంలో ఎదురైన సంఘటనలతో హృదయాన్ని హత్తుకునేలా దీన్ని తెరకెక్కించాం. ఈ జానర్‌లో సినిమా చేయడం సవాలుగా అనిపించింది. రొమాంటిక్ సన్నివేశాలు ఈ కథకు మరింత అందాన్నిచ్చాయి. హీరో, హీరోయిన్‌ల మధ్య కెమిస్ట్రీ, వారి మౌనం, ఒకరినొకరు చూసుకునే విధానం, ఇలాంటి చిన్న చిన్న విషయాలు గొప్ప ప్రభావాన్ని చూపుతాయి. రెట్రో.. కలకాలం నిలిచిపోయే ప్రేమకథ" అని దర్శకుడు వివరించారు.

భారీ అంచనాల మధ్య విడుదలైన సూర్య 'కంగువా' ఆయనకు చేదు అనుభవాన్ని మిగిల్చింది. దీంతో ఇప్పుడు అభిమానుల ఆశలన్నీ 'రెట్రో' పైనే ఉన్నాయి. రొమాంటిక్ యాక్షన్ ఫిల్మ్‌గా ఇది సిద్ధమైంది. 2 గంటల 48 నిమిషాల రన్‌టైమ్‌తో రానుంది. ఇప్పటికే విడుదల చేసిన ప్రచార చిత్రాలు సినిమాపై ఆసక్తిని పెంచుతున్నాయి.

# 'కేసరి చాప్టర్ 2' వివాదానికి ఫుల్‌స్టాప్.. పోస్ట్ పెట్టిన యూట్యూబర్

అక్షయ్ కుమాంప్రధాన పాత్రలో నటించిన 'కేసరి చాప్టర్ 2'. ఇటీవల ప్రేక్షకుల ముందుకువచ్చిన ఈ సినిమా విమర్శకుల ప్రశంసలు అందుకుంది. తాజాగా ఈ సినిమాలోని డైలాగులపై యూట్యూబర్ యాహ్యా బూట్‌వాలా ఆరోపణలు చేసిన విషయం తెలిసిందే. తాజాగా ఈ విషయంపై చిత్ర నిర్మాతలు తనతో మాట్లాడినట్లు యూట్యూబర్ పేర్కొన్నారు. "కేసరి చాప్టర్ 2' చిత్ర నిర్మాతలు నాతో చర్చించారు. సమస్యను సామరస్యంగా పరిష్కరించుకున్నాం. ఈ విషయంలో మీ అందరి మద్దతు మర్చిపోలేను. మీ వల్లే ఇది సాధ్యమైంది" అని పోస్ట్ పెట్టారు.



ఈ సినిమాలో అక్షయ్ కుమార్, అనన్య పాండేలకు మధ్య జరిగే సంభాషణల్లో తన కవితను ఉపయోగించారని యాహ్యా బూట్‌వాలా ఆరోపించారు. జలియన్‌వాలాబాగ్ మారణకాండపై తాను గతంలో రాసుకున్న కవితలోని కొన్ని లైన్లను తన అనుమతి లేకుండా కాపీ చేశారని పేర్కొన్నారు. ఈ విషయంపై తనకు న్యాయం చేయాలని కోరుతూ పోస్ట్ పెట్టారు. దానికి చిత్రబృందాన్ని ట్యాగ్ చేశారు. తాను గతంలో రాసిన కవితను, 'కేసరి 2' డైలాగును పోలుస్తూ వీడియో విడుదల చేశారు. ఇది తీవ్ర చర్చనీయాంశంగా మారింది. దీనిపై చిత్రబృందం స్పందించడంతో ఫుల్‌స్టాప్ పడింది.

# గొంతు తడపాల్సిన నీరు.. మురుగు కాలువల్లోకి



పట్టణవాసుల గొంతు తడపాల్సిన తాగునీరు కొన్ని కాలనీల్లో మురుగు కాలువల్లో ప్రవహిస్తోంది. బల్దియాలో ఒకవైపు తాగునీరు అందక ప్రజలు అల్లాడుతుంటే మరోవైపు మిషన్ భగీరథ నీరు వృథాగా పోతోంది. అధికారుల పర్యవేక్షణ లోపంతో పలు కాలనీల్లో మిషన్ భగీరథ పనులు అసంపూర్తిగా నిలిచాయి. ఇంటింటికి పైప్‌లైన్ వేసిన మిషన్ భగీరథ గుత్తేదారు నల్లాలు బిగించలేదు. బల్దియాలో మిషన్ భగీరథ తాగునీటి సరఫరా, వినియోగంపై 'న్యూస్‌టుడే' పలు కాలనీలను పరిశీలించింది. చాలా చోట్ల ఇళ్లకు నల్లాలు ఏర్పాటు చేయక తాగునీరు మురుగు కాలువల్లో కలుస్తున్న విషయం వెలుగు చూసింది.దుర్గానగర్‌లో ఆరేళ్ల కిందటే ఇంటింటికి మిషన్ భగీరథ పైప్‌లైన్ వేశారు. ఇప్పటిదాకా కాలనీలో ఎక్కడా నల్లాలు బిగించలేదు. అసంపూర్తిగా వదిలేసిన పైపుల నుంచి వస్తున్న తాగు నీటిని మహిళలు ఇలా వీధుల్లోకి వచ్చి పట్టుకుంటున్నారు.

ఒకవైపు కొరత.. మరోవైపు వృథా..పట్టణంలో ప్రతి వ్యక్తికి రోజుకు 135 లీటర్ల నీటిని సరఫరా చేయాలనే లక్ష్యంతో మిషన్ భగీరథ పథకాన్ని ప్రారంభించారు. మొత్తం ప్రాజెక్టు వ్యయం రూ.82కోట్లు కాగా ఇందులో అమృత్ పథకం కింద కేంద్రం వాటా 50శాతం, రాష్ట్రప్రభుత్వం 20 శాతం, బల్దియా 30శాతం నిధులు వెచ్చించాయి. 2016లో ప్రజారోగ్య మున్సిపల్ ఇంజినీరింగ్ శాఖ ఆధ్వర్యంలో పనులు ప్రారంభమయ్యాయి. విలీన కాలనీల్లో మాత్రం ఆర్‌డబ్ల్యూఎస్ ఆధ్వర్యంలో ఒక్కొక్కరికి 100 లీటర్ల సరఫరా అంచనాతో పనులు చేపట్టారు. 49 వార్డులకు రోజుకు 32 ఎంఎల్‌డీల తాగునీరు అవసరముండగా మిషన్ భగీరథ నుంచి 18-20 ఎంఎల్‌డీలకు మించి సరఫరా కావడం లేదు. ఇటీవల లాండసాంగ్వి వాగు ఎండిపోవడంతో సరఫరా తగ్గింది. ప్రస్తుతం వాగులోకి నీరు వచ్చినా దాని సామర్థ్యం మేరకు రోజుకు 6ఎంఎల్‌డీల నీరు సరఫరా చేసే పరిస్థితి లేదు. మావల మంచినీటి పథకం నుంచి 1.5ఎంఎల్‌డీల నీరే వస్తోంది. ఈ లెక్కన రోజుకు 8-10 ఎంఎల్‌డీల తాగునీరు లోటు ఏర్పడుతోంది. ఒకవైపు తాగునీటికి కొరత ఏర్పడుతుంటే మరోవైపు వృథాగా పోతోంది.పట్టణంలో జనావాసాలు 45వేలకు పైగా ఉండగా మిషన్ భగీరథ లెక్కల ప్రకారం 35వేలు నల్లా కనెక్షన్లు ఇచ్చినట్లు అధికారులు చెబుతున్నారు. అందులో చాలాచోట్ల ఇంటింటికి పైపులు వేసినా నల్లాలు మాత్రం బిగించలేదు. కొన్నిచోట్ల ప్లాట్ల యజమానుల కోరిక మేరకు ఖాళీ ప్లాట్లకు సైతం పైపులు వదిలేసినట్లు ఆరోపణలున్నాయి. రణదివేనగర్, గాంధీనగర్, హమాలీవాడ, భాగ్యనగర్, తాటిగూడ, చిల్కూరి లక్ష్మీనగర్, రాంనగర్, దస్నాపూర్, పిట్టలవాడ, దుర్గానగర్, కొత్తహౌజింగ్‌బోర్డు కాలనీ, సుభాష్‌నగర్, కేఆర్కే కాలనీ తదితర కాలనీల్లో చాలా ఇళ్లకు నల్లాలు ఏర్పాటు చేయలేదు. ఈ విషయమై పలుమార్లు అధికారులకు ఫిర్యాదులు అందినా పట్టించుకోవడం లేదు.

# అక్రమాల కథ.. అధికారుల పాత్ర



ఆసిఫాబాద్: ,వ్యవసాయ అధికారుల వద్ద నమోదు కాని రైతులకు, కౌలు చేసే వారికి టీఆర్‌లు జారీ చేస్తేనే సీసీఐ పత్తిని తీసుకుంటోంది. వ్యాపారులు, వ్యవసాయ, మార్కెట్ అధికారులు కుమ్మక్కై రైతు విస్తీర్ణం కంటే ఎక్కువగా కొనుగోలు చేయడం, కౌలు తీసుకోకున్నా.. టీఆర్‌లు జారీ చేయడం, రైతులకు తెలియకుండానే పల్లెల్లో వారి పాస్ పుస్తకాల నకలుతో సీసీఐకి విక్రయించడం, తదితర అక్రమాలు జరిగాయి. పత్తి కొనుగోళ్లలో జరిగిన అవకతవకలపై విజిలెన్స్ అధికారుల విచారణ ఇదివరకే ఉమ్మడి జిల్లాలో పూర్తయింది. తాజాగా అన్ని జిల్లాల పరిధిలోని మార్కెట్ అధికారులకు, కార్యదర్శులకు విజిలెన్స్ అధికారులు మెమోలు జారీ చేశారు. టీఆర్ (తాత్కాలిక రిజిస్ట్రేషన్)ల జారీలో ఎక్కడ అవకతవకలు జరిగాయో పూర్తి వివరాలు పక్షం రోజుల్లో ఇవ్వాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ నేపథ్యంలో సంబంధిత అధికారులు వివరాలు ఇవ్వడానికి మల్లగుల్లాలు పడుతున్నట్లు సమాచారం. గత నెలలోనే సీసీఐ కొనుగోళ్లు నిలిపివేయడంతో.. సంబంధిత వెబ్‌సైట్ సైతం మూతపడింది. ఇది మళ్లీ ప్రారంభించాలని మార్కెట్ అధికారులు ఉన్నతాధికారులకు విన్నవించారు.ఉమ్మడి జిల్లాలో 18 మార్కెట్ కార్యాలయాలు ఉండగా.. అన్నింట్లో కార్యదర్శులు, జిల్లా అధికారులకు మెమోలు అందాయి. మార్కెట్ కార్యాలయ పరిధిలో పత్తి కొనుగోళ్లు, రైతుల సంఖ్య, టీఆర్‌ల జారీ, అందుకు సంబంధించిన కొనుగోళ్ల వివరాలు, కావాలని ఒకవేళ అవకతవకలు జరిగితే ఎక్కడో చెప్పాలని స్పష్టం చేశారు. వీరు పంపిన నివేదికతోపాటు, ఇదివరకే విజిలెన్స్ అధికారులు విచారణ అంశాలను బేరీజు వేసి, అక్రమాలని తేలిన చోట, తప్పుల తడకగా వివరాలు ఇచ్చిన వారిపై కఠిన చర్యలు తీసుకోనున్నారని తెలుస్తోంది. చెన్నూరు, ఆదిలాబాద్, మార్కెట్ కమిటీ కార్యదర్శులతోపాటు, ఇచ్చోడకు చెందిన వ్యవసాయ అధికారి ఇప్పటికే సస్పెండ్‌కు గురయ్యారు.వెనక్కిరాని పుస్తకాలు..

టీఆర్ తాత్కాలిక పుస్తకాలు ఏఓల దగ్గరే ఉన్నాయి. మార్కెటింగ్ అధికారులకు వెంటనే తిరిగి వీటిని ఇచ్చేయాల్సిన వ్యవసాయ అధికారులు ఇంకా వారి దగ్గరే ఉంచుకోవడం వల్ల పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఒక్కో జిల్లాలో 200-250 టీఆర్ పుస్తకాలను మార్కెట్ అధికారులు, వ్యవసాయ అధికారులకు ఇచ్చారు. ఒకటి అసలు ధ్రువీకరణ పత్రం రైతుకు జారీ చేయగా, మరొకటి నకలు తీసుకుంటారు. వీటిని మార్కెట్ అధికారులకు ఇవ్వాలి. ఉమ్మడి జిల్లాలో 17 వేల టీఆర్‌లు జారీ అయ్యాయి. అసలు అవినీతి అంతా ఇక్కడే జరిగింది. అత్యధికంగా ఆదిలాబాద్ జిల్లాలో ఏడు వేలు, కుమురం భీం జిల్లాలో అయిదు వేల టీఆర్‌ల ద్వారా రైతుల నుంచి సీసీఐ పత్తిని కొనుగోలు చేసింది.

# త్వరలో 'నా ఆటో భద్రం'




ఇటీవల ఆదిలాబాద్ వన్ టౌన్ పరిధిలో ఒక ఆటో చోదకుడు యువతిని వేధించాడు. ఆమె పోలీసులకు ఫిర్యాదు చేయటంతో పోలీసులు పోక్సో కేసు నమోదు చేశారు.గతేడాది కొందరు దుండగులు ఆదిలాబాద్‌లోని ఒక మద్యం దుకాణం వద్దకు ఆటోలో వచ్చి ఒక వ్యక్తిపై దాడి చేసి అపహరించే యత్నం చేశారు. ఇలాంటప్పుడు మై ఆటో ఈజ్ సేఫ్ ద్వారా నిందితులను గుర్తించడం తేలికవుతుందిఇచ్చోడ, ఉట్నూర్, బోథ్, నేరడిగొండ తదితర ప్రాంతాల్లో ఆటోల్లో అక్రమ కలపను రవాణా చేస్తుంటారు. కొందరు రేషన్ బియ్యం తదితరాలను తరలిస్తుంటారు. ఇలాంటి సందర్భాల్లో అలాంటి ఆటోలను గుర్తించటంలో ఇబ్బందులు దూరం అవుతుంటాయి.

ఆటో ప్రయాణికులకు భద్రత కల్పించటానికి జిల్లా పోలీసు శాఖ 'నా ఆటో భద్రం(మై ఆటో ఈజ్ సేఫ్)' అనే కార్యక్రమాన్ని ప్రారంభించనుంది. ఎస్పీ అఖిల్ మహాజన్ ఈ మేరకు ముమ్మరంగా ఏర్పాట్లు చేస్తున్నారు. ఆటో ప్రయాణికులు నిర్భయంగా ప్రయాణించేలా దీన్ని రూపొందిస్తున్నారు. రాష్ట్రంలో పలు చోట్ల ఆటోల్లో ప్రయాణించే వారు ప్రధానంగా మహిళలు పలు అఘాయిత్యాలకు గురవుతున్నారు. ఈ కార్యక్రమం ఇప్పటికే కొన్ని జిల్లాల్లో అమలవుతోంది. జిల్లాలోనూ దీని అమలుకు కార్యాచరణ రూపొందిస్తున్నారు. జిల్లాలోని పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లోని ఆటోలను 'నా ఆటో భద్రం' పరిధిలోకి తీసుకురానున్నారు. ఆటోలు, అవి తిరిగే రూట్ల వారీగా వివరాలను ముందుగా సేకరిస్తూ తాత్కాలిక నెంబరు స్టిక్కర్లను అతికిస్తున్నారు. సేకరించిన వివరాలతో క్యూఆర్ కోడ్‌లు ముద్రించాక ప్రతి ఆటోకు ముందు, వెనుక, లోపల ఆటో డ్రైవర్ పేరు, ఫొటో, చరవాణి నెంబరు, ఆటో నెంబరు, డీఎస్పీ, సీఐ, ఎస్ఐ, షీటీం చరవాణుల నెంబర్లు ముద్రితమైన ఒక స్టిక్కర్‌ను అతికిస్తారు. అదే స్టిక్కర్‌పై పోలీసులు కేటాయించిన క్యూఆర్ కోడ్‌తో పాటు ఆ ఆటో తిరిగే రూట్ సైతం ముద్రితమై ఉంటుంది. అందులోని క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేస్తే చాలు డ్రైవర్ వివరాలన్నీ తెలుసుకోవచ్చు. ఆటోలో ప్రయాణించే మహిళలు, యువతులు, పిల్లలు సైతం ఆ స్టిక్కర్ చిత్రం తీసి తాము ఆ ఆటోలో ప్రయాణిస్తున్నట్లు కుటుంబ సభ్యులకు వాట్సాప్ చేస్తే సరిపోతుంది. ఏవైనా సంఘటనలు చోటు చేసుకుంటే ఆ చిత్రం ద్వారా ఆటోకు సంబంధించిన పూర్తి సమాచారం తెలుసుకునే అవకాశం లభిస్తుంది. ఆటో చోరీ అయినా, నేర సంఘటనలో ప్రమేయం ఉన్నా నిఘా కెమెరాల్లో నమోదైన సీసీ ఫుటేజీ ఆధారంగా వివరాలను సేకరించడానికి వీలవుతుంది.మై ఆటో సేఫ్ కార్యక్రమాన్ని త్వరలో ప్రారంభిస్తాం. ప్రస్తుతం ఆటోలు, వాటి చోదకుల వివరాలను సేకరిస్తున్నాం. ఆటో వెనుక, ముందు, లోపల సైతం ఆటోకు సంబంధించిన అన్ని వివరాలతో పాటు క్యూఆర్‌కోడ్ నమోదై ఉండటం వల్ల దాన్ని ప్రయాణికులు ఫొటో తీసుకుంటే సరిపోతుంది. సమస్య ఉత్పన్నమైనప్పుడు అందులోని క్యూఆర్‌కోడ్ ద్వారా ఆటోకు సంబంధించిన వివరాలన్నీ లభ్యమవుతాయి.

# గొలుసు దుకాణాలపై ఎందుకీ అలుసు?



చింతలమానెపల్లి, జిల్లాలో నాటుసారాపై ఉక్కుపాదం మోపుతున్న ఆబ్కారీ శాఖ అధికారులు మద్యం గొలుసు దుకాణాల విషయంలో మాత్రం ఎందుకు దృష్టి సారించడం లేదనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. పల్లెల్లోని ఏ కిరాణా దుకాణంలో చూసినా విచ్చలవిడిగా మద్యం సీసాలు లభ్యమవుతున్నాయి. వీటిపై తనిఖీలు నామమాత్రంగానే జరుగుతున్నాయని పలువురు ఆరోపిస్తున్నారు.జిల్లాలోని 335 గ్రామ పంచాయతీలలో ప్రతి గ్రామ పంచాయతీలో కనీసం అయిదు వరకు మద్యం గొలుసు దుకాణాలు కొనసాగుతున్నాయంటే పరిస్థితిని అర్థం చేసుకోవచ్చు. జిల్లా వ్యాప్తంగా ఈ తరహా దుకాణాలు దాదాపు 1500లకు పైగా ఉన్నట్లు అంచనా. గొలుసు దుకాణాలు నిబంధనలకు విరుద్ధంగా సాగుతున్నా.. ఎవరూ పట్టించుకోవడం లేదు. దీంతోపాటు వీటిల్లో ఒక మద్యం సీసాపై అసలు ధర కంటే రూ.20 నుంచి రూ.30 వరకు అదనంగా వసూలు చేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. అంతేకాకుండా లక్ష్యం విధించి మరీ అమ్మకాలను ప్రోత్సహిస్తున్నారని తెలుస్తోంది. మద్యం దుకాణాలు, గొలుసు దుకాణాల నుంచి వేర్వేరుగా సంబంధిత అధికారులకు మామూళు అందుతున్నట్లు బహిరంగంగానే ప్రచారం జరుగుతోంది. ఒకవేళ అందని పక్షంలో మాత్రమే దాడులు నిర్వహిస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి. కొన్నిసార్లు అధికారుల దాడుల సమాచారం ముందుగానే తెలిసిపోతుండటంపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

గొలుసు దందా లేకుంటే మేం నష్టపోతామని మద్యం దుకాణదారులు బాహాటంగా చెబుతున్నారంటే క్షేత్రస్థాయిలో వ్యాపారం ఎలా ఉందో స్పష్టమవుతోంది. ప్రతి కిరాణంలో మద్యం దొరకుతున్న తీరే ఇందుకు నిదర్శనం. మద్యం దుకాణాలకు సమయపాలన ఉంటుండగా.. గొలుసు దుకాణాల్లో మాత్రం నిత్యం మద్యం అందుబాటులో ఉంటోంది. విచ్చలవిడిగా లభ్యమయ్యే మద్యంపై స్థానికంగా మహిళల నుంచి విమర్శలు వస్తున్నాయి. సొమ్మంతా మత్తు కోసం వెచ్చిస్తున్నారని, ఆర్థికంగా నష్టపోతున్నామని ఆవేదన చెందుతున్నారు. ముఖ్యంగా యువత తాగుడికి బానిసలుగా మారుతున్నారని వాపోతున్నారు. దీనిపై కొన్ని గ్రామాల్లో గొలుసు దుకాణాలు వద్దని అధికారులకు ఫిర్యాదు చేస్తున్నారు. జనావాసాల్లో దుకాణాలకు అనుమతులు ఇవ్వొద్దని విన్నవిస్తున్నారు.గొలుసు దుకాణాలపై ఎప్పటికప్పుడు చర్యలు తీసుకుంటున్నాం. ఎక్కడి నుంచైనా ఫిర్యాదులు వస్తే వెంటనే దాడులు చేసి వారిపై కేసులు నమోదు చేస్తున్నాం. గ్రామాల వారీగా ఆకస్మికంగా దాడులు చేస్తున్నాం.

# సర్వేలకే పరిమితం.. పరిష్కారానికి దూరం



నిర్మల్ అర్బన్, ప్రస్తుత రోజుల్లో కృత్రిమ మేధ (ఏఐ సాంకేతికత) అన్ని రంగాల్లోనూ ప్రత్యేక స్థానంతో ముందుకెళ్తోంది. ప్రతి ఒక్కరి చేతిలో చరవాణులు కనిపిస్తున్నాయి. ఇలాంటి రోజుల్లోనూ విద్యుత్తు సదుపాయం లేక అక్కడి ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులు వర్ణనాతీతం. కొద్ది నిమిషాలపాటు అంతరాయం కలిగితేనే అసహనం తలెత్తే ఈ రోజుల్లో దశాబ్దాలుగా విద్యుత్తు వెలుగులకు దూరంగా వారు పడుతున్న బాధలు చెప్పలేనివి. కవ్వాల్ టైగర్ రిజర్వ్ ఫారెస్ట్ ఉండటంతో సమస్య పరిష్కారానికి నోచుకోవడం లేదు. గత ప్రభుత్వ హయాంలో గిరిజన సంక్షేమ, విద్యుత్తు, అటవీశాఖల ఆధ్వర్యంలో సంయుక్తంగా పలు పర్యాయాలు సర్వేలు నిర్వహించారు. ఒక దఫా జీపీఆర్ఎస్ విధానంతోనూ చేపట్టారు. సంబంధిత నివేదికలను రాష్ట్ర ఉన్నతాధికారులకు పంపించినా ఇప్పటి వరకు మోక్షం లభించలేదు. దీంతో బాధిత గ్రామాల వాసులకు ఎదురుచూపులే మిగిలాయి.దస్త్రాలకే..అటవీ ప్రాంతం కావడం.. విపత్కర పరిస్థితులు ఎదురైనా సమస్యలు తలెత్తకుండా అత్యాధునిక తీగలను ఏర్పాటు చేసేలా విద్యుత్తు సంస్థ అధికారులు ఇప్పటికే దస్త్రాలను సమర్పించారు. ముఖ్యంగా ఈదురు గాలులు వీచినా, చెట్ల కొమ్మలు విరిగిపడినా, పశుపక్ష్యాదులకు ఎలాంటి హాని కలగకుండా ఇన్సులేటెడ్ కవర్డ్ కేబుల్ ఏర్పాటుకు కార్యాచరణ రూపొందించారు. సుమారు 40 ఏళ్ల పాటు మన్నికగా ఉండేలా ఈ తీగలు అమర్చేలా ప్రణాళికలు సిద్ధం చేసి అవసరమైన దూరం, వ్యయం వివరాలను ఉన్నతాధికారులకు నివేదించారు.

ప్రధానంగా కడెం, పెంబి మండలాల్లోని ప్రజలే సమస్యలెదుర్కొంటున్నారు. మూడు గ్రామాలకు అసలే సరఫరా లేదు. 13 గ్రామాల ప్రజలకు సంబంధించి సాగుకు యోగ్యమైన భూములున్నా.. త్రీఫేజ్ సౌకర్యం లేక వర్షాధార పంటలే పండిస్తున్నారు. యాసంగిలో సదరు భూములన్నీ బీడుగా వదిలేయాల్సిన పరిస్థితి. కవ్వాల్ పులుల అభయారణ్యం ఉండడంతో కేంద్రం నుంచి అనుమతులు రావాల్సి ఉంది. సుమారు నాలుగేళ్లవుతున్నా.. ఇప్పటి వరకు ఎలాంటి ముందడుగు లేదు. రాష్ట్ర ప్రభుత్వం, ఉన్నతాధికారులు ఈ విషయంలో ప్రత్యేకత కనబరిస్తేనే జిల్లాలోని గ్రామాలకు విద్యుత్తు వెలుగులు అందనున్నాయి. ముఖ్యంగా ప్రస్తుత వేసవి కాలంలోనే పనులు చేపట్టేందుకు అనుకూలం. ఈ విషయంలో తగిన చర్యలు తీసుకుంటేనే గ్రామాలకు కరెంటు సరఫరా జరిగి ప్రజల ఇక్కట్లు తీరనున్నాయి.

# కిరాణా దుకాణాలు.. టెంట్‌హౌజ్‌లు



ఒకే ఊరిలో అయిదుగురు కిరాణా దుకాణానికి దరఖాస్తు చేసుకున్నారు. మరో గ్రామంలో టెంట్‌హౌజ్‌ల ఏర్పాటు కోసం నలుగురు దరఖాస్తు చేసుకున్నారు. రాజీవ్ యువ వికాసం కింద ఇలా ఒకే రకమైన యూనిట్లకు దరఖాస్తు చేసుకుంటే అనుకున్న లక్ష్యం నెరవేరదని ప్రభుత్వం మార్పులకు ఆదేశించింది. క్షేత్రస్థాయిలో విచారణ చేపడుతున్న పంచాయతీ కార్యదర్శులు, వార్డు అధికారులకు ఈ విషయాన్ని వివరిస్తే మండల, మున్సిపాలిటీ స్థాయిల్లోనే యూనిట్లు మార్చేలా(ఎడిట్ చేసేలా) అవకాశం కల్పించారు.

నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాసం పథకం కింద రూ.50 వేల నుంచి రూ.4 లక్షల వరకు రుణసాయం అందించనున్నారు. యూనిట్ ఆధారంగా రాయితీని నిర్ణయించారు. సొంతంగా వ్యాపారం చేసుకునేలా ఎయిర్‌కూలర్లు, స్టీల్ సామగ్రి, బేకరీలు, గాజుల దుకాణం, బుట్టలు, ఇటుకల తయారీ, డిష్ టీవీలు, సీసీ కెమెరాల మరమ్మతుల దుకాణం, ఎలక్ట్రిక్ దుకాణం, మగ్గం టైలరింగ్, చెప్పుల షాపు, పండ్ల రసాలు, జనరేటర్లు, కిరాణా, టెంట్‌హౌజ్, హోటల్, పేపర్ ప్లేట్ల తయారీ, మెడికల్ అండ్ జనరల్ స్టోర్, పేపర్ బ్యాగుల తయారీ, చీరలు, మిఠాయిలు, సెల్‌ఫోన్, టీవీల రిపేరింగ్, చికెన్ సెంటర్, కర్రీ పాయింట్, కూరగాయల విక్రయం ఇలా దాదాపు 75 రకాల యూనిట్లకు అవకాశం కల్పించారు. వీటితో పాటు వ్యవసాయ రంగంలో ఎడ్లబండ్లు, వేరుసెనగ యంత్రం, ఆయిల్ ఇంజిన్, పంప్‌సెట్, ఎయిర్ కంప్రెషర్ ఇలా ఎనిమిది రకాలు, పశుపోషణలో గేదెలు, ఆవులు, కోడిగుడ్ల వ్యాపారం, మేకలు, ఫౌల్ట్రీ వంటి 9 రకాల యూనిట్లు కేటాయించారు. వీటిలో ఏదైనా ఒక రకమైన వ్యాపారాన్ని ఎంచుకోవాల్సి ఉంది. జిల్లా వ్యాప్తంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, ఈబీసీల రుణాలు వర్తింపజేయనుండటంతో జిల్లావ్యాప్తంగా అన్ని వర్గాలు కలిపి 34 వేలకుపైగా మంది ఈ ఆర్థిక సహాయానికి దరఖాస్తు చేసుకున్నారు. ఇప్పటికే 20 వేలకుపైగా దరఖాస్తుల వివరాలు ఆన్‌లైన్‌లో పరిశీలించగా అధిక మంది కిరాణా, టెంట్‌హౌజ్ వ్యాపారానికే మొగ్గుచూపినట్లు గుర్తించడంతో యూనిట్ల మార్పులు చేర్పులకు పైఅధికారులు సూచనలు చేస్తున్నారు.మార్చుకోవాలని సూచన..ఉపాధి కోసం అమలుచేస్తున్న ఈ పథకం ద్వారా గ్రామాల్లో ఒకే రకమైన వ్యాపారాలు ముగ్గురు నలుగురు చేస్తే ఎవరికి గిట్టుబాటు కాదు. ఎవరూ ఆర్థికంగా అంతగా లాభం పొందరు. అందుకే వేర్వేరు వ్యాపారాలకు దరఖాస్తు చేసుకుంటే అందరికి ప్రయోజనకరంగా ఉంటుందనేది ప్రభుత్వ ఉద్దేశంగా కనిపిస్తోంది. ఇటు మున్సిపల్ వార్డుల్లో ఒకేచోట ఒకే రకమైన వ్యాపారాలు నడపకుండా జాగ్రత్త పడనున్నారు.

## పాసుపుస్తకాలు అందవు.. రుణాలు దొరకవు

కల్వకుర్తి, రైతుకు భూమి యాజమాన్యాన్ని ధ్రువీకరించే చట్టపరమైన గుర్తింపు పత్రమే పట్టాదార్ పాస్ పుస్తకం. రైతు ఎంత భూమి కలిగి ఉన్నాడో అధికారికంగా రుజువు చేస్తుంది. రైతులు రుణాలు పొందడానికి, ప్రభుత్వ వ్యవసాయ పథకాలు పొందేందుకు పట్టా పాసు పుస్తకాలు జారీ నిలిచి పోవడంతో నానా ఇక్కట్లు పడుతున్నామని అన్నదాతలు వాపోతున్నారు. గతంలో రిజిస్ట్రేషన్ పూర్తయ్యాక నెల రోజుల్లో పాసు పుస్తకం తపాలా ద్వారా భూమి యజమానులు ఇంటికే చేరేది. జిల్లాలో అనేక మంది రైతులు పాసు పుస్తకాలు లేక బ్యాంకుల్లో పంట రుణాలతో ప్రభుత్వ పథకాల లబ్ధి కోసం దరఖాస్తు చేసుకోలేక పోతున్నామని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. జిల్లాలోని 20 మండలాల్లో తహసీల్దార్ కార్యాలయాల్లో ప్రతి రోజు వ్యవసాయ భూముల రిజిస్ట్రేషన్లు జరుగుతున్నాయి. జిల్లాలోని ఒక్కో మండలంలో సగటున 3 నుంచి 15 వరకు రిజిస్ట్రేషన్లు అవుతున్నాయి. వెల్దండ మండలంలో 1 జనవరి నుంచి మార్చి 29 వరకు మొత్తం 516 వరకు రిజిస్ట్రేషన్లు జరిగాయి.పంపిణీ తపాలా శాఖ ద్వారా.. : తహసీల్దార్ కార్యాలయాల్లో భూముల రిజిస్ట్రేషన్ల ప్రక్రియ పూర్తయ్యాక భూ పరిపాలన ముఖ్య అధికారి కార్యాలయానికి దస్త్రావేజులు అంతర్జాలం ద్వారా పంపిస్తారు.

# హద్దుల్లేని చీకటి దందా!



భూత్పూర్ : భూత్పూర్ పురపాలిక అమిస్తాపూర్‌లో కృత్రిమ ఇసుక తయారీ జోరుగా సాగుతోంది. రాత్రి, పగలు తేడా లేకుండా దళారులు ఇసుక తయారు చేస్తూ వాల్టా చట్టానికి తూట్లు పొడుస్తున్నారు. వాగులు, ఇసుక పొలాల నుంచి మట్టిని తరలించి రాత్రి నీటితో ఫిల్టర్ ఇసుక తయారు చేసి కావాల్సిన చోటుకు తరలిస్తున్నారు. ఒక్కో ట్రాక్టర్ ఇసుక రూ.3,500, టిప్పర్ ఇసుక రూ.30వేలకు విక్రయించి సొమ్ము చేసుకుంటున్నారు. ఫిల్టర్ ఇసుక కేంద్రాలు పుట్టగొడుగుల్లా వెలుస్తున్నా అధికారుల నుంచి చర్యలు ఉండటం లేదు.

వాగును చెరబట్టి.. : అమిస్తాపూర్‌లోని సర్వే నంబరు 121లో సుమారు 140 ఎకరాలకు పైగా ప్రభుత్వ భూమి ఉంది. ఇందులో కొందరు రైతులు పంటలు సాగు చేసుకునేందుకు ప్రభుత్వం పట్టాలు ఇవ్వగా మిగతా భూమిలో ఏనుగొండ శివారు నుంచి పోతులమడుగు శివారు వరకు వాగు విస్తరించి ఉంది. ఈ వాగులో ఇసుక, ఇసుక తయారీకి పనికొచ్చే మట్టి ఎక్కువగా ఉంది. దళారులు నిత్యం ఈ వాగులో మట్టి తవ్వుతూ ఇసుక తయారీ కేంద్రాల వద్దకు తరలిస్తున్నారు. వాగును ధ్వంసం చేయటంతో అవతలి వైపు పొలాలకు వెళ్లేందుకు ఇబ్బందులు పడాల్సి వస్తోందని రైతులు వాపోతున్నారు. చీకటి పడగానే వాగులో పొక్లెయిన్లు, టిప్పర్లతో మట్టి తవ్వకాలు, తరలింపు ప్రారంభమవుతుంది. పాలమూరుకు సమీపంలో ఉండటంతో కృత్రిమ ఇసుక దందా మూడు పువ్వులు, ఆరు కాయలుగా సాగుతోంది. రెవెన్యూ, పోలీసు అధికారులకు సమాచారం ఇచ్చినా పట్టించుకోవడం లేదని స్థానికులు

# నోరూరించే పింక్ పనీర్ టిక్కా

పనీర్ టిక్కా అంటే పిల్లల నుంచి పెద్దల వరకూ అందరూ ఇష్టంగా తింటారు. ఈ టేస్టీ వెజిటేరియన్ డిష్ దేశ క్యూజిన్‌లో ప్రత్యేక స్థానం సంపాదించుకుంది. పనీర్ టిక్కా టేస్టీగా ఉండటమే కాకుండా తయారుచేయడం కూడా చాలా సులభం కావడంతో మహిళలు ఏ సందర్భమైనా దీన్ని ఇట్టే చేసేస్తుంటారు.






ఇక ఇటీవల చెఫ్ నటాషా గాంధీ పింక్ పనీర్ టిక్కాను ఇంట్లో ఎలా తయారుచేసుకోవచ్చో వివరిస్తూ సోషల్ మీడియాలో ఓ వీడియోను పోస్ట్ చేయగా ఇప్పుడా క్లిప్ నెట్టింట తెగ వైరలవుతోంది. ఈ పనీర్ టిక్కా రెసిపీ అందంగా కనిపించడమే కాదు ఎంతో రుచికరంగా, అద్భుతమైన స్టార్టర్ డిష్‌గా ఆకట్టుకుంటుందని ఈ వీడియోకు క్యాప్షన్ ఇచ్చారు.

# మధుమేహులకు మేలైన స్నాక్స్ ఇవే..!

దేశీ స్నాక్స్ మంచి ఫ్లేవర్‌తో పాటు పలు వెరైటీల్లో కోరుకున్న రుచుల్లో లభిస్తాయి. రకరకాల ఫుడ్ ఆప్షన్లు ఉన్నా ఆరోగ్యానికి మేలు చేసే స్నాక్స్‌ను ఎంపికచేసుకోవడం అంత సులభం కాదు. ముఖ్యంగా మధుమేహులకు సరైన స్నాక్స్ ఎంచుకోవడం కష్టం. అయితే ఆరోగ్యాన్ని కాపాడటంతో పాటు బ్లడ్ షుగర్ లెవెల్స్ పెరగకుండా ఉండే ఆహార పదార్ధాలను మధుమేహులు తీసుకోవాలని పోషకాహార నిపుణులు చెబుతున్నారు.




బ్లడ్ షుగర్ లెవెల్స్‌ను నియంత్రిస్తూనే శరీరానికి అవసరమైన పోషకాలను అందించే ఆహార పదార్ధాలను ఎంపిక చేసుకోవాలి. బ్లడ్ షుగర్ లెవెల్స్‌ను నియంత్రిస్తూ, సరైన పోషకాలతో కూడిన ఐదు సులభమైన స్నాక్స్‌ను పోషకాహార నిపుణులు సూచిస్తున్నారు. వీటిలో ముఖ్యంగా చిక్‌పీ ఛాట్ ఎంతో టేస్టీగా ఉండటంతో పాటు ఆరోగ్యానికీ మేలు చేస్తుంది.

శనగలతో చాట్ మసాలా తీసుకోవడం ద్వారా రక్తంలో షుగర్ లెవెల్స్ నిలకడగా ఉండటంతో పాటు ఎక్కువ సేపు ఆకలి వేయకుండా ఉంటుంది. ఇందులో ఆనియన్స్, టమాట, కీరా దోస, స్వీట్ కార్న్ వంటివి అవసరమైన పోషకాలను, యాంటీఆక్సిడెంట్స్‌ను అందించడమే కాకుండా చాట్‌ను లో గ్లైసెమిక్ ఇండెక్స్ ఉండేలా చేస్తాయి. ఇక వెజిటబుల్ ఉప్మా, స్ప్రౌటెడ్ మూంగ్ సలాడ్, స్టఫ్డ్ బెల్‌పెప్పర్స్, ఫ్లాక్స్ సీడ్స్‌తో కుకుంబర్ రైతా వంటి స్నాక్స్‌ను తీసుకోవచ్చు.

# వ్యాయామంతో నిద్రలేమికి చెక్ :

## వారానికి ఎన్ని గంటలు వ్యాయామం చేయాలంటే..!

శారీరకంగా చురుకుగా ఉండే వారు మెరుగ్గా నిద్రిస్తారని నూతన అధ్యయనం వెల్లడించింది. వారానికి రెండు, మూడు సార్లు కనీసం గంట పాటు వ్యాయామం చేస్తే చాలు కంటి నిండా కునుకుతీసేందుకు సరిపోతుందని పరిశోధకులు తెలిపారు. శారీరకంగా చురుకుగా లేకపోవడంతో ప్రపంచవ్యాప్తంగా అత్యధిక జనాభాను ఇన్‌సోమ్నియా పట్టిపీడిస్తోందని, ఇదే నిద్ర లేమికి ప్రధాన కారణమని పరిశోధకులు చెబుతున్నారు.



ఇన్‌సోమ్నియాతో ఇతర ఆరోగ్య సమస్యలు చుట్టుముడతాయని పేర్కొన్నారు. ఇక నిద్రలేమితో గుండె పోటు, స్ట్రోక్, ఊబకాయం, మధుమేహం వంటి అనారోగ్య సమస్యలు వెంటాడతాయి. శారీరకంగా చురుకుగా ఉండేవారిలో నిద్రలేమి సమస్య ఉండదని పలు సర్వేలు వెల్లడించినా అయితే ఎంతవేర వ్యాయామం సరైన నిద్రకు అవసరమనే దానిపై తాజా అధ్యయనం దృష్టి సారించింది.

ఈ సర్వేలో భాగంగా ఐస్‌ల్యాండ్‌లోని రెజవిక్ యూనివర్సిటీ నేతృత్వంలో యూరప్‌కు చెందిన పరిశోధకులు 4,399 మందికి సంబంధించిన డేటాను విశ్లేషించారు. శారీరకంగా చురుకుగా ఉండే వారిలో ఇన్‌సోమ్నియా లక్షణాలతో పాటు నిద్రలేమి సమస్యలు తక్కువగా ఉండే అవకాశం ఉందని ఈ అధ్యయనం గుర్తించింది. పలు ఐరోపా దేశాలకు చెందిన వీరిని పదేండ్ల పాటు పరిశీలించిన అనంతరం ఈ నిర్ధారణకు వచ్చారు.

# నిద్రలేమితో హైబీపీ ముప్పు

రోజుకు ఏడు గంటల కన్నా తక్కువ నిద్రిస్తే క్రమంగా అధిక రక్తపోటుకు దారితీసే ముప్పు పొంచిఉందని తాజా అధ్యయనం వెల్లడించింది. అమెరికన్ కాలేజ్ ఆఫ్ కార్డియాలజీ వార్షిక శాస్త్రీయ సెషన్‌లో పరిశోధకులు తమ నివేదికను సమర్పించారు. 2000 జనవరి నుంచి 2023 మే మధ్య చేపట్టిన 16 అధ్యయనాల గణాంకాలను విశ్లేషించి ఈ వివరాలను నిగ్గుతేల్చారు.



గతంలో హైబీపీ నేపధ్యంలేని ఆరు దేశాలకు చెందిన 10,44,035 మందిలో హైపర్‌టెన్షన్‌ను గుర్తించారు. వయసు, లింగబేధం, విద్యార్హతలు, బీఎంఐ, స్మోకింగ్ వంటి అంశాలతో సంబంధం లేకుండా నిద్రలేమి బీపీకి కారణమవుతుందని ఈ అధ్యయనంలో కనుగొన్నారు. రోజుకు ఐదు గంటల కన్నా తక్కువ నిద్రించే వారిలో బీపీ ముప్పు 11 శాతం అధికంగా ఉండగా, రోజుకు ఏడు గంటల కన్నా తక్కువ నిద్రపోయేవారిలో బీపీ ముప్పు 7 శాతం పెరిగినట్టు పరిశోధకులు గుర్తించారు.

రోజుకు ఏడు నుంచి ఎనిమిది గంటల నిద్ర అవసరమని నిపుణులు సూచిస్తున్నారని, ఇలా చేయడం మీ గుండెకు కూడా మేలు చేస్తుందని అధ్యయన పరిశోధకులు, ఇరాన్‌లోని టెహ్రాన్ హార్ట్ సెంటర్ కార్డియాలజీ అసిస్టెంట్ ప్రొఫెసర్ కవే హొసెని చెప్పారు. మధుమేహం, స్మోకింగ్ అలవాటున్న వారిలో మధుమేహ ముప్పు 20 శాఈతం అధికమని వివరించారు.

# వేసవిలో దాహార్తి తీరేందుకు

# ఈ సూపర్ ఫ్రూట్స్ బెస్ట్

మండే ఎండల్లో ఎంత నీరు తాగినా దాహార్తి తీరదు. వేసవిలో శరీరం హైడ్రేషన్ కోల్పోకుండా చూసుకోవడం కీలకం. నీరు అధికంగా ఉండే పండ్లు తీసుకోవడం ద్వారా శరీరానికి అవసరమైన పోషకాలు లభించడంతో పాటు డీహైడ్రేషన్ బారినపడకుండా ఉండవచ్చని పోషకాహార నిపుణులు చెబుతున్నారు.



అధికంగా నీరు ఉండే పండ్ల రసాలు, స్మూతీలు, స్నాక్స్ ను ఎంచుకోవడం మేలని సూచిస్తున్నారు. వేసవిలో సూపర్‌ఫ్రూట్‌గా వాటర్‌మెలన్ తీసుకోవచ్చు. ఇందులో దాదాపు 90 శాతం నీరు ఉండటంతో వేసవిలో ఈ పండును తీసుకోవడం పోషకాల పరంగా, వివిధ వ్యాధుల ముప్పును నివారించేందుకూ ఉపకరిస్తుంది. వాటర్‌మెలన్‌లో ఉండే అమినో యాసిడ్ రోగనిరోధక వ్యవస్థను బలోపేతం చేస్తుంది. ఇక ఫ్లేవనాయిడ్స్, ఫైటోన్యూట్రియంట్స్, ఫైబర్, విటమిన్ సీ, మాంగనీస్, ఫోలేట్, పొటాషియం వంటి ఎన్నో పోషకాలు, యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉండే స్ట్రాబెర్రీస్‌ను కూడా సమ్మర్ ఫ్రూట్స్‌లో భాగంగా తీసుకోవచ్చు. ఇవి చర్మ ఆరోగ్యాన్ని సంరక్షించడంతో పాటు జీర్ణక్రియ సాఫీగా సాగేందుకు ఉపకరిస్తాయి. ఇక సమ్మర్‌లో తీసుకోవాల్సిన ఐదు ఫ్రూట్స్‌ను పరిశీలిస్తే..

# సెంచరీ కొట్టాలంటే.

వయసు సెంచరీ కొట్టాలంటే.. ఏజ్ యాభైదాటాక కొన్ని ఆరోగ్య సూత్రాలు తప్పనిసరిగా పాటించాలి. యంగ్ ఏజ్‌లో ఉన్నప్పుడు అలవాటైన ఆహార నియమాలే కొనసాగిస్తానంటే.. అరవైలోనే ఆస్పత్రిపాలు కావాల్సి వస్తుంది. డెబ్బయ్ దాటకుండానే రనౌట్ అయ్యే ప్రమాదమూ ఉంది. యాభై ఏండ్లు దాటాక జీర్ణశక్తి కాస్త మందగిస్తుంది. శరీర పోషక అవసరాలూ మారుతుంటాయి. మలివయసులో ఆరోగ్యంగా ఉండాలంటే.. కొన్ని రకాల ఆహార పదార్థాలను దూరంగా ఉంచడం ఎంతైనా మంచిది. అవేంటంటే..



%వేపుళ్లు వద్దు: వయసులో హాఫ్ సెంచరీ కొట్టాక.. రోజువారీ ఆహారంలో వేపుళ్ల కోసం వేయించుకు తినడం మానేయాల్సిందే! పండుగకో పబ్బానికో రుచి చూడొచ్చు కానీ, ప్రతిరోజూ కరకరలాడే వేపుళ్లు తింటే ప్రమాదమే! వాటిలో ఉండే నూనె శరీరానికి మంచిది కాదు. పైగా పొట్టలో కొలెస్ట్రాల్ కూడా పేరుకుపోతుంది. అంతగా తినాలి అనుకుంటే.. ఎయిర్ ఫ్రయిర్‌లో గానీ, ఓవెన్‌లో గానీ తయారుచేసుకుంటే కాస్త మంచిది!

చక్కెరకు చెక్: జ్యూస్, గ్రీన్ టీ, బలవర్ధకం.. లాంటి లేబుల్స్ చూసి అవి ఆరోగ్యవంతమైనవి అనుకొని మోసపోతుంటాం. నిజానికి చూడాల్సింది అందులోని చక్కెర శాతం. అవి నడివయసుకు మంచివి కావు. చక్కెరకు చెక్ పెడితే గానీ, కొలెస్ట్రాల్‌కు కామా పడదు!

చాపల్యం చాలు: యాభై ఏండ్లు వచ్చే వరకు ఆస్వాదించిన రుచులు చాలు. జిహ్వా చాపల్యాన్ని ఎంత వదులుకుంటే అంత ఆరోగ్యం. రుచుల కోసం ప్యాకేజ్డ్ ఫుడ్‌కు అలవాటుపడితే చేటు తప్పదు. వీటిలో కనిపించకుండా చక్కెర శాతం ఎక్కువగా ఉంటుంది. దీనిని హిడెన్ షుగర్ అంటారు. వీటి బదులు తాజా పండ్లు తినడం మంచిది.

మందుకు నో: వయసు పెరుగుతున్న కొద్దీ.. మద్యం వల్ల కలిగే దుష్ఫలితాలూ పెరుగుతాయి. మద్యంతో కాలేయం మీద ఒత్తిడి పెరుగుతుంది. యాభయ్యో పుట్టినరోజు నాడు డ్రింకింగ్ హ్యాబిట్‌కు స్వస్తి పలకండి.

ఉప్పు ముప్పు: రోజువారీ ఆహారంలో 2300 మిల్లీగ్రాములకు మించి ఉప్పు ఉండకూడదన్నది నిపుణుల మాట. కానీ, మనం అంతకు ఎన్నో రెట్లు లాగించేస్తుంటాం. నడివయసులో వచ్చే అధిక రక్తపోటు లాంటి సమస్యలను ఉప్పు తీవ్రతరం చేస్తుంది. వీలైనంత వరకు ఉప్పు తగ్గించడం అత్యవసరం అని గుర్తించండి.

# ఈ ఆహారంతో కిడ్నీలు పదిలం

కిడ్నీలను దీర్ఘకాలం ఆరోగ్యంగా ఉంచుకునేందుకు పోషకాలతో నిండిన సమతులాహారం కీలకం. ఆహార నియమాల్లో చిన్నపాటి మార్పులతో కిడ్నీలను ఆరోగ్యంగా ఉంచుకోవచ్చు. సోడియం, పాస్ఫరస్, పొటాషియంతో కూడిన ఆహారం అధికంగా తీసుకోవడం కిడ్నీలపై అదనపు భారం మోపుతుంది. ఇతర కాంప్లికేషన్స్ తలెత్తకుండా ఈ తరహా ఆహారాన్ని తగిన మోతాదు మించకుండా చూసుకోవాలి.



అధిక ప్రొటీన్ ఆహారం కూడా కిడ్నీ వ్యాధిగ్రస్తుల్లో మూత్రపిండాలపై పనిభారం పెంచుతుంది. ఆహారంలో తాజా పండ్లు, కూరగాయలు తీసుకుంటే వాటిలో ఉండే పోషకాలు, యాంటీఆక్సిడెంట్ల కిడ్నీ పనితీరుకు ఊతమిస్తాయి. పండ్లు, కూరగాయలతో పాటు తృణధాన్యాలను తీసుకోవడం, బీపీ, శరీర బరువును అదుపులో ఉంచుకోవడంతో కిడ్నీ పనితీరు మెరుగవుతుంది.

విటమిన్స్, మినరల్స్‌తో కూడిన ఆహారం కిడ్నీలకు మేలు చేయడంతో పాటు రోజంతా ఉత్సాహంగా, ఉత్తేజంగా ఉండేందుకు ఉపకరిస్తాయి. ఇవి వాపు ప్రక్రియ నివారించి, రోగ నిరోధక వ్యవస్థను ఉత్తేజితం చేస్తాయి. కిడ్నీ వ్యాధితో బాధపడేవారు పోషకాహారంతో పాటు సమతులాహారం తీసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. కిడ్నీల ఆరోగ్యానికి పండ్లలో ముఖ్యంగా జామ, యాపిల్, పియర్, పపాయ, పైనాపిల్ తీసుకోవాలని చెబుతున్నారు. వీటిలో ఉండే యాంటీఆక్సిడెంట్స్ కిడ్నీలు దెబ్బతినకుండా కాపాడతాయి. ఇక ఐరన్, విటమిన్ కే వంటి కిడ్నీ ఆరోగ్యాన్ని మెరుగుపరిచే పాలకూర, కేల్ వంటి ఆకుకూరలు తీసుకోవాలి. ఫైబర్ అధికంగా ఉండే బ్రౌన్ రైస్, క్వినోవా కిడ్నీ ఆరోగ్యానికి మేలు చేస్తాయి. ఫిష్, తోఫు వంటి లీన్ ప్రొటీన్ కిడ్నీ ఆరోగ్యానికి మంచిదని నిపుణులు చెబుతున్నారు.

## ఈ ఆహారంతో అల్జీమర్స్ రిస్క్‌కు చెక్..!

వయసు పెరిగే కొద్దీ జ్ఞాపక శక్తి తగ్గడం, అల్జీమర్స్ సహా పలు వ్యాధుల ముప్పు పెరగడం ఆందోళన రేకెత్తిస్తుంటుంది. అయితే ఆరోగ్యకర జీవనశైలి, సమతులాహారంతో అల్జీమర్స్ సహా పలు వ్యాధుల ముప్పును నివారించవచ్చు. ఆరోగ్యకర ఆహారం మెదడు ఆరోగ్యాన్నీ పదిలంగా ఉంచుతుంది. కచ్చితంగా ఈ ఆహారంతో వ్యాధులను నియంత్రించవచ్చనే హామీ లేకునా నిర్ధిష్ట ఆహార పదార్ధాలతో అల్జీమర్స్ ముప్పును తగ్గించవచ్చని నిపుణులు పేర్కొంటున్నారు. ఇక అల్జీమర్స్‌తో పాటు శారీరక ఆరోగ్యానికి ఈ ఆహార పదార్ధాలను దైనందిన జీవితంలో భాగంగా చేసుకుంటే వయసు మీద పడే సమస్యను జాప్యం చేయడంతో పాటు దీర్ఘాయువు సొంతమవుతుందని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. ఇ

Printed,Published and Owned by Kesaram Penta Reddy on behalf of Sri Muktheswara Publications, Printed at Sri Muktheswara Publications, D.No. 10-1-70/A, Lingojiguda, Opp. H.P Gas Agency, Karmanghat, Saroornagar ,RangaReddy( Dist.), Hyderabad - 500035, Telangana .Published at Plot No.43,Flat No.210,Raja Rjeswari APTS,HUDA Complex,Saroornagar,Ranga Reddy(Dist),Hyderabad.500035, Telangana
Tel: 040-24044446, Fax: 040-24054446, Cell: 9440265569 Email: bharathasakti@gmail.com, RNI No. APTEL/2006/17880, Editor: Kesaram Penta Reddy